ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 54, పేజీలు : 12 వెల : 8.00

నన్ను అరెస్టు చేస్తే అమెరికాలో విధ్వంసమే: ట్రంప్ 5లో

వాత్య కేసులో చిలుక సాక్ష్యం.. దోషులకు జీవిత ఖైదు



## మొదటి సారి..
# మోడీ కళ్లలో భయాన్ని చూశా

### రూ. 20వేల కోట్ల పెట్టుబడులు ఎవరివి?
### అదానీకి డొల్లకంపెనీలు లేవా?: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 25:** సూరత్‌కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ చెప్పిన తీర్పు వెలువడిన మరుసటిరోజే రాహుల్ గాంధీని వాయనాడు ఎంపిగా అనర్హతవేటు పడిన తర్వాత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మొదటిసారిగా మీడియా ముందుకువచ్చారు. అదానితో ప్రధాని మోడీకి, బిజెపికి ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలన్న తన పోరాటం ఇంతటితో ఆగదని, ప్రజలకోసం పోరాడుతూనే ఉంటానన్నారు. అందువల్లనే మోడీ ప్రభుత్వం ఇలాంటి పద్ధతులను అవలంభిస్తోందన్నారు. మొదటిసారిగా మోడీ కళ్లల్లో భయం కనిపిస్తున్నదని రాహుల్ పేర్కొన్నారు. అంతేకాకుండా తనను ఒబిసి కులాల వ్యతిరేకిని అని చిత్రించడం కూడా ఆదాని వ్యవహారంనుంచి ప్రజలను పక్కదారిపట్టించడానికేనని అన్నారు. తనపేరేమీ వీర్‌సావర్కర్ కాదని రాహుల్ గాంధీ అని క్షమాపణ చెప్పేప్రసక్తేలేదని ఆయన స్పష్టంచేస్తూ అదానికి డొల్లకంపెనీలున్నాయని తాను ఒక్కటే ప్రశ్న వేసానని, 20వేల కోట్లు పెట్టుబడులుపెట్టారని, ఈ సొమ్ము అదానిది కాదాని, ఈ సొమ్ము ఎవరిదన్నదే తానుప్రశ్నించినట్లు రాహుల్ తెలిపారు.

అంతేకాకుండా పార్లమెంటులో తాను ఆధారాలను ప్రస్తావించానని అదానికి ప్రధాని నరేంద్రమోడీకి ఉన్న సాన్నిహిత్యంపై రుజువులు చూపానని ఆయన అన్నారు. అయితే తన వ్యాఖ్యలు, ప్రసంగాలను రికార్డులనుంచి తొలగించారని స్పీకర్‌కు తాను సమగ్ర లేఖను కూడా రాసినట్లు తెలిపారు. ≫2



## నేడు షార్ నుంచి
# 'ఎల్‌విఎం3' రాకెట్ ప్రయోగం

### వన్‌వెబ్ ఉపగ్రహాలు కక్ష్యలోకి
### తర్వాత మరిన్ని కమర్షియల్ రాకెట్లు: చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), మార్చి 25 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో వాణిజ్య ప్రయోగానికి సిద్ధమైంది. ఆదివారం ఉదయం 9 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3-ఎం3 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా యుకెకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారి 36 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడం భారత్ లక్ష్యం. జిఎస్‌ఎల్‌వి మార్క్3 సిరీస్‌లో ఇది 6వ ప్రయోగం. ఉపగ్రహాలను ఈ తరహా రాకెట్ల ద్వారా ప్రయోగించడం ఇది మూడోసారి. జిఎస్‌ఎల్‌వి మార్క్3 అంటే భారత్ ప్రయోగించిన అతిపెద్ద రాకెట్లలో ప్రథమ స్థానంలో ఉంటుంది. అందుచేతనే దీనికి ఇటీవల బాహుబలిగా ప్రచారం ఉంది. ఈ సారి ఎల్‌విఎం3-ఎం3 పేరుతో ఈ రాకెట్‌ను శాస్త్రవేత్తలు రూపొందించారు. లాంచ్ వెహికల్ మిషన్-3, మోడల్-3గా ఈ పేరు పెట్టారు. శ్రీహరికోట నుంచి గత అక్టోబర్ 23న ఎల్‌విఎం3, ఎం2 పేరుతో నిర్మించిన రాకెట్ ద్వారా వన్‌వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను కక్ష్యకు చేర్చి ఉన్నారు. ప్రస్తుతం అదే తరహాలో ఈ రాకెట్‌ను రూపొందించి అదే సంస్థకు చెందిన ఇంకో 36 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. అప్పటి, ఇప్పటి రాకెట్ నిర్మాణానికి, ఉపగ్రహాల అమరికకు పెద్ద తేడాలేదు. అయితే ఇప్పటిదాకా న్యూ స్పేస్ ఇండియా ≫2



సభా వేదిక మీద సిఎం జగన్‌తో సెల్ఫీలు దిగుతున్న రాష్ట్ర మంత్రులు

# మహిళా సాధికారతే లక్ష్యం

### 2.25లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందించాం
### బ్యాంకుల ద్వారా మహిళల ఆర్థిక పరిపుష్టికి పూర్తి సహకారం
### దెందులూరులో వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ప్రారంభించిన సిఎం జగన్

**ప్రభాతవార్త-ఏలూరు:** రాష్ట్రంలో మహిళల పొదుపు సంఘాలకు వివిధ రూపాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భారతదేశంలో మరే రాష్ట్రంలో కుడా అమలు కావడంలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 45నెలల్లో మహిళలకు వివిధ సంక్షేమ, అభివృద్ధి రూపంలో ఇప్పటి వరకు 2లక్షల 25వేల కోట్లరూపాయలు అందించామని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పొదుపు సంఘాల అభివృద్ధి చూసి యావత్తు భారతదేశం ఆంధ్రప్రదేశ్ వైపు తొంగి చూస్తుందని అన్నారు.

ఏలూరు జిల్లాలో దెందులూరులో జరుగుతున్న సభకు భారీ స్థాయిలో మహిళలు హాజరుకావడం, మహిళ సాధికారతకు అద్దం పడుతుందని అన్నారు. శనివారం ఏలూరుజిల్లా దెందులూరు గ్రామంలో జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన భారి బహిరంగ సభలో సిఎం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని మూడోవ విడతగా దెందులూరు సభ వేదిక నుండి అధికారికంగా బటన్ నొక్కి నిధులను విడుదల చేసారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లడుతూ గత ప్రభుత్వ హాయంలో డ్వాక్రా మహిళలకు అప్పటి సిఎం చంద్రబాబు రూణమాఫి చేస్తామని గాలికి వదిలేసారు.

అదే విధంగా 2016సం. అక్టోబరు నెల నుండి పొదుపు సంఘాలకు అందించే సున్నా వడ్డీ పథకాన్ని సైతం నిలిపివేసరాన్నారు. అయితే నా పాదయాత్ర సమయంలో ఎంతో మంది మహిళలు తమ గోడు ఆవేదన చూసి ≫7

# రైతులకు మేలుచేసే 'ఇ-క్రాపింగ్'

### చిన్న, మధ్యతరహా రైతులకు 1.5 లక్షలు పైగా పంప్‌సెట్లు
### ఆధునిక సాంకేతికతతో రైతు భరోసా కేంద్రాలు
### వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు అందుబాటులోకి: సిఎం జగన్



**విజయవాడ.మార్చి25 ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఇ-క్రాపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,500లకు పైగా రైతు భరోసా కేంద్రాలతో పాటుగా హైరింగ్ సెంటర్లోను ఇంటర్నెట్,ఇతర టెక్నాలాజీని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రైతులతో ఏర్పడ వ్యవసాయ సలహామండళ్ల సమావేశాలు రెగ్యూలర్‌గా జరగాలన్నారు. ఎప్పటికప్పుడు సమావేశ అంశాలను జిల్లా కలెక్టర్లు దృష్టికి తీసుకుని వెళ్ళాలన్నారు. రైతుల వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా తొమ్మిది గంటల పాటు ఉచితం అందజేయాలన్నారు. పోలం బడి షేడ్యూల్‌ను ఆర్బీకెల్లో ఉంచాలన్నారు, వైఎస్సార్ లగ్రి టెస్టింగ్ ల్యాబులను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణను ఇవ్వాలన్నారు. సిఎం యాప్ వినియోగంపై గ్రామ సచివాలయాల్లో సిబ్బందికి పరిజ్ఞానం ఉండాలన్నారు. ఉద్యానశాఖకు సంబంధించి గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 2038 పోస్టులను భర్తీ చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల కోరిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు నిర్దేశిత సమయంలోగా అందాలని స్పష్టం చేసారు. నేచరల్ ఫార్మింగ్‌పైన రైతులకు అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు, బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సిఎం జగన్ ఆయా విభాగాల అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.

తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకుని పోతామన్నారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విజ్ఞానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తునే సేంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో వర్షపాతం, పంటల సాగు, ఇ- క్రాపింగ్, వ్యవసాయ మండళ్ల సమావేశాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలపై సిఎం జగన్ వివరిస్తూ ఈ ≫2

## 'స్కిల్' స్కాంలో జివిఎస్ భాస్కర్
# అరెస్టు

**విజయవాడ, మార్చి25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో సీమెన్స్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్‌ను అరెస్ట్ చేసినట్లు సిఐడి అధికారికంగా వెల్లడించింది. భాస్కర్‌ను సిఐడి తన అదుపులోకి తీసుకుంది. ఆయ నను ట్రాన్సిట్ వారంట్‌పై విజయవాడలోని కోర్టులో సిఐడి ప్రవేశపెట్టనుంది. స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రాజెక్టు ధరను కృతిమంగా పెంచడంలో భాస్కర్ కీలక పాత్ర వహించారని సిఐడి అభియోగించింది. సిమెన్ సంస్థ రూపొందించిన ప్రోగ్రామ్ అసలు ధర రూ.58 కోట్లు ఉంటే దానిని రూ.3300 కోట్లుగా ప్రభుత్వానికి చూపించినట్లు భాస్కర్, ఆయన అనుచరబృందంపై ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వంలోని పెద్దల సహాయంతో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్టులో మోసాలకు పాల్పడినట్లు సిఐడి కథనం, రూ.3300 కోట్ల ప్రాజెక్టు ధరగా నిర్ణయించి ప్రభుత్వానికి వాటా కింద రూ.371 కోట్లు కొట్టేసి ≫2


## పోలీసు వలలో అంతర్రాష్ట్ర
# దొంగల ముఠా

### రూ.2 కోట్ల విలువైన బంగారు, వెండి నగలు స్వాధీనం



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, మార్చి 25 ప్రభాతవార్త:** కరుడుగట్టిన ఏడు మంది అంతర్రాష్ట్ర దొంగలను వి.కోట పోలీసులు పట్టుకొన్నారు. వారి నుండి 2 కోట్ల రూపాయల విలువైన బంగారు, వెండి నగలతో పాటు 3 కార్లు, 6 ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి శనివారం చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ముఠా పుట్టు పుర్వోత్తరాలు, వీరు సాగించిన దోపిడిలను వివరించారు. ఈ ముఠా సభ్యులు డబ్బులను సులభంగా సంపాదించాలని భావించి దొంగతనాలను ప్రారంభించి ఇప్పటికే అధిక మొత్తంలో ప్రజల నుండి దోచుకొన్నారన్నారు. ముఠా సభ్యులు ప్రజల నుండి దోచుకొన్న సొమ్ముతో సుమారు 60 లక్షల రూపాయల విలువైన భూమిని సైతం కొనుగోలు చేశారన్నారు. ఈ ముఠాలో తమిళనాడు రాష్టం కృష్ణగిరి జిల్లాకు చెందిన ఎం.తిరుపతి అలియాస్ సంతోష్(35) ముఠాకు నాయకుడన్నారు. ఇతని ముఠాలో తిరపత్తూరు జిల్లా సహదేవన్‌కోటకు చెందిన సుధాకర్(33), కుప్పం మండలం నిమ్మకారుపల్లి గ్రామంకు చెందిన కె.చిన్నస్వామి(57), తమిళనాడు తిరపత్తూరు జిల్లాకు చెందిన ఎస్.అరవింద్(24), పలమనేరు గంటావూరు గ్రామంకు చెందిన శివ(45), కృష్ణగిరి జిల్లా నాటంకొటైకు చెందిన ఎస్.చంద్రప్రకాష్ (23), తిరున్నామళై జిల్లాకు చెందిన సెల్వన్(37)లు ముఠాగా ఏర్పడి 2021 ≫2



# మళ్లీ కోరలు చాస్తున్న కరోనా

### ఒక్క రోజులోనే 1590 కేసులు

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారత్‌లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 146 రోజుల్లో ఎన్నడూలేనంతగా ఒక్కసారిగా కొత్తకేసులు నమోదవుతుండటంతో కేసుల ఉధృతి ఉన్న రాష్ట్రాలను కేంద్రం మరింత అప్రమత్తంచేసింది. గడచిన 24 గంటల్లో 1590 కొత్తకేసులు నమోదయ్యాయి. దీనికితోడు దేశరాజధానిలో కేసులు మరింతగా పెరుగుతున్నాయి. ఎక్స్ బిబి.1.16 వేరియంట్ కేసులే ఎక్కువ నమోదవుతున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ప్రజలు విధిగా కొవిడ్‌ప్రమాణాలను పాటించాలని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అంతేకాకుండా కొవిడ్ బూస్టర్ డోసులను వేసుకోవాలనికూడా మార్గదర్శకాలు జారీచేసింది. ఇందుకోసం వచ్చేనెల 10,11 తేదీల్లో దేశంలోని ఆసుపత్రులన్నింటినీ వైరస్‌పై సన్నద్ధతకోసం మాక్‌డ్రిల్‌చేయించాలని కేంద్రం భావిస్తోంది. ఇదిలా ఉంటే ఈ వైరస్ కారణంగా ఆరుగురుచనిపోయారు. మహారాష్ట్రలోమూడు, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లలో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు. ఇక రోజువారి పాజిటివిటీరేటు 1.33శాతం కాగా వారం ప్రాతిపదికన పరిశీలిస్తే 1.23శాతంగా ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మొత్తం దేశంలో వైరస్‌రోగులు 5,30,824మంది చనిపోయారు. కొత్తకేసులతో భారత్‌లో కొవిడ్‌రోగుల సంఖ్య 4,47,02,257కి చేరినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. అలాగే క్రియాశీల కేసులు 0.02శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.79శాతంగా ఉంది. ఇక రికవరీ అయిన వారి సంఖ్య 4,41,62,832 మందివరకూ ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# గ్రూప్-4 మెయిన్ పరీక్ష ఏప్రిల్ 4న

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖలో 670 జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ -గ్రూప్ 4 పోస్టులకు సంబంధించి మెయిన్స్ పరీక్ష తేదిని ఎపిపిఎస్సీ ప్రకటించింది. జిల్లా కలక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ 670 జూనియర్ పోస్టులకు సంబంధించి మెయిన్స్ పరీక్షతేదిన ఎపిపిఎస్సీ ప్రకటించింది. జిల్లా కేంద్రాల్లో ఏప్రిల్ 4న రెండు షిఫ్టుల్లో మెయిన్స్ పరీక్షను ఆన్‌లైన్ విదానంలో నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఎపిపిఎస్సీ ఇందుకు సంబంధించి అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ పరీక్షకు సంబంధించిన అన్ని వివరాలను మార్చి 27 నుంచి కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుకోవచ్చునన్నారు. ఎపిపిఎస్సీ గ్రూప్-4 ప్రిలిమినరీ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,11,341 మంది హాజరయ్యారు. వీరిలో మెయిన్స్ పరీక్షకు 11,574 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. అర్హత సాధించిన అభ్యర్థులందరికి ఏప్రిల్4వ తేదిన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. హాల్ టిక్కట్లు, పరీక్షకు సంబంధించిన పలు వివరాలను ఎపిపిఎస్సీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ పరీక్షలకు సైతం అభ్యర్థులు నిర్దేశిత వ్యవధికి కచ్చితంగా ఎటువంటి ఆలస్యం కాకుండా పరీక్షలకు హాజరు కావాల్సివుంటుంది. పరీక్షల నిబంధనలను అనుసరించి నిర్దేశిత వ్యవధికి పరీక్షకు హాజరు కాకుంటే వారిని అనుమతించరు.

# కలకలం రేపుతున్న 'గంజాయి'!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలకొండపై తాజాగా 130గ్రాముల గంజాయి పట్టుబడటం కలకలం రేపుతోంది. టిటిడిలో సులభకాంట్రాక్టు ఏజెన్సీలో వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ లగేజీకేంద్రంలో కార్మికుడుగా పనిచేస్తున్న గంగాధరం కాలికి గంజాయితో ఉన్న ప్యాకెట్లును కట్టుకుని ఉండటం విజిలెన్స్‌అధికారులు గుర్తించి పట్టుకోవడం విదితమే. నిత్యం గోవింద నామస్మరణలతో వేలాదిమంది భక్తుల తాకిడితో కిటకిటలాడే వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోకే గంజాయిని తీసుకుని రావడం వెనుక అసలు సూత్రధారులు ఉంటారనే అనుమానాలను అటు టిటిడి విజిలెన్స్ ఇటు ప్రజాసంఘాలు బలంగా వ్యక్తంచేస్తున్నాయి. లక్షలాదిమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన పవిత్రమైన తిరుమలకొండపై ఏకంగా గంజాయి వ్యాపారం జరగడం ఆందోళన కలిగించే విషయం. ఈ అక్రమరవాణా వెనుక రాకెట్‌ను చేధించాలని కార్మికసంఘాల నాయకులు, ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నాయి. కొండపైకి దర్జాగా గంజాయి తీసుకువస్తుండటంపట్ల ఆందోళన చెందుతున్నారు.

### అలిపిరి తనిఖీకేంద్రం ఎలా దాటారనే విస్మయం

తిరుమలకు చేరుకునే ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి సప్తగిరితనిఖీకేంద్రం దాటుకుని ఎలా దీన్ని తీసుకువచ్చారనేది విజిలెన్స్,పోలీసు వర్గాలను కుదిపేస్తోంది. అందులో లగేజీ కేంద్రంలో పనిచేసే కార్మికుడు గంజాయిప్యాకెట్‌లతో వచ్చినా అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎందుకు తనిఖీ చేసి పట్టుకోలేకపోయారనే విస్మయం కూడా ఉన్నతాధికారులు వ్యక్తం చేస్తున్నారు. దేశవిదేశాల నుంచి వాహనాల్లో, కాలినడకన తిరుమలకు చేరుకుంటున్న భక్తులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత అనుమతిస్తున్న భద్రత సిబ్బంది తిరుమలలో సులభ ఏజెన్సీతో బాటు పలురకాల ఔట్‌సోర్సింగ్, సొసైటీల క్రింద కార్మికులుగా పనిచేస్తున్న వారిని తనిఖీ చేయడం లేదా?!అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తిరుమలలో అనేక విభాగాలలో, పలు కార్యాలయాల్లో, చివరకు విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగంలోనూ, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు 1, 2లలోనూ కాంట్రాక్టు కార్మికుల అవసరం ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు కార్మికులు అక్రమ మార్గంలో సులభంగా సంపాదనకు అలవాటుపడ్డారు. ఇలా చేతివాటం చూపెట్టి యధేచ్చగా గంజాయి, మాంసం, మద్యం కూడా కొండపైకి చేర్చుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రెండునెలల క్రిందట తిరుమలలో షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని టెలిఫోన్ ఎక్స్చేంజి మార్గంలో ఓ షికారి కుటుంబం ఏకంగా కోడిమాంసం వండుకుని భోజనం చేయడం విజిలెన్స్ కంట పడింది. దీంతో వారిని పట్టుకుని విచారణ చేయగా తప్పు జరిగిందనే క్షమాపణతో శ్రీవారికానుక కట్టించుకుని వదలిపెట్టేశారు. అయితే వీరికి ఈ మాంసం ఎలావచ్చిందనేది ఆరా తీయకపోవడం ఇప్పుడు ఏకంగా గంజాయి తిరుమలకు ≫2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# రాకెట్ ప్రయోగం

≫ లిమిటెడ్ వారితో వన్‌వెబ్ కంపెనీ వారు 72 ఉపగ్రహాలను వారి అంతరిక్ష కక్ష్యకు చేర్చడానికి ఒప్పందం కుదుర్చుకొని ఉన్నారు. శనివారం దీనిపై ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ ఈ పరంపర ఇంకా కొనసాగే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. ఆదివారం నాటి ప్రయోగంలో వన్‌వెబ్‌కు చెందిన ఉపగ్రహాలను మనం విజయవంతంగా ప్రవేశపెట్టగలిగితే మరిన్ని వారి ఉపగ్రహాల శ్రేణిని మన రాకెట్ల ద్వారా ప్రయోగించి వాణిజ్య లాభాలను ఆర్జించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఒకేసారి 36 కెవి మరియు కెయు బాండ్ ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యకు చేర్చడం ఇది కొత్త కాకపోయినప్పటికీ ఇవి విదేశీ ఉపగ్రహాలైనా మనకూ ఇందులో వాటా ఉంది. భారత్‌లో ప్రైవేటు సంస్థలకు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగ పడనుంది. ముఖ్యంగా యుకెకి చెందిన వన్‌వెబ్ కంపెనీతో భారత ప్రైవేటుసంస్థ భారతి ఇండియాకి భాగస్వామ్యం ఉంది. మన భారతీయ ప్రైవేటు సంస్థ భారతి ఇండియా ఈ కమ్యూనికేషన్ ఉప గ్రహాలను స్వయంగా వినియోగించుకోవడంతో పాటు అవసరమైతే ఇతర సంస్థలకు కూడా వాణిజ్యం కోసం అందుబాటులోకి తీసుకురావచ్చు. ఈ కారణంగా 5జి వంటి అత్యున్నత టెలికాం సాంకేతిక వ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఈ ఉపగ్రహాల డేటా భూమికి అతి దగ్గర నుంచి అందుతున్న కారణంగా డిజిటల్ రంగంలో స్పష్టమైన సాంకేతిక వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని పలువురు నమ్ముతున్నారు.

**9 గంటలకు రాకెట్ ప్రయోగం**

శ్రీహరికోట నుంచి ఆదివారం ఉదయం ముందుగా ప్రకటించినట్లుగానే 9 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. శనివారం ఉదయం 8.30 గంటలకు మొదలైన కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, వన్‌వెబ్ నిర్వాహకులు ఈసా శాస్త్రవేత్తలు షార్‌ని చేరుకుని ప్రయోగ ఏర్పాట్లలో పాలుపంచు కుంటున్నారు.
షార్‌లో పటిష్టమైన నిఘాఉంచారు. ఈ ప్రయోగా నికి వీక్షకులకు సైతం అవకాశం లభించడంతో లాంచ్ ప్యాడ్‌కు సమీపంలోని విజిటర్స్ గ్యాలరీ వద్ద చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతులకు మేలుచేసే 'ఇ-క్రాపింగ్'

≫ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్ల బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సిఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పనులు వేగవంత కావాలన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655 కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగాచెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ(ఇఇఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కెసాసిటర్లు కుడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. మీటర్లు ఏర్పాటుకు సంబంధించి లైనుమెన్లు అందరికి శిక్షణను ఇచ్చివున్నామన్నారు. ఉచిత విద్యుత్తు, మీటర్లు ఏర్పాటుకు సంబంధించి అన్ని స్థాయిల విద్యుత్తు శాఖాధికారుల్లో స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితర అంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. 10వేల మెగా వాట్ల సౌర్యవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక, ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాల న్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు రైతు భరోసా ఛానల్‌ద్వారా వ్యవసాయ రంగంలో నూతన సాగుపద్ధతులు, సస్యరక్షణ అంశాలతో పాటు ఎక్కడ ఏ పంటకు మార్కెటింగ్ డిమాండ్ ఉంది తెలియజేస్తున్నామన్నారు. సమాచార శాఖద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి వ్యవసాయాన్ని కీలకా దాయ వనరుగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ఇదే సందర్భంలో అనుబంధ సేద్యపు పద్ధతులను అందు బాటులోకి తీసుకుని వస్తున్నారు. అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్న సందర్భంలో సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు. వ్యవసాయ బావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సిఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఆయా సీజన్లో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తు సరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడదన్నారు. చిన్న, మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు. 5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా, ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు. అందుకోసం ఎస్ఓపీ ఖరారు చేయాలన్నారు. ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు. బోరు వేయడంతోనే సరిపోదన్నారు. నీరు పడిన తరువాత ఖచ్చితంగా నెల రోజులలోపు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి, పంపుసెట్ బిగించాలన్నారు. సొంతంగా బోర్లు వేసుకున్న రైతులు ఎవ్వరైనా పంప్‌సెట్‌లు కోరితే వారికి ఇవ్వాలన్నారు. ఆ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంధన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. బోర్లు లోతుపై ఉన్న నిబంధనలు సడలించి, జియాలజిస్టులు పరీక్ష చేయాలన్నారు. ఎంత లోతు వరకు బోరు వేయవచ్చు అంటే, అంత వరకు వెళ్లండన్నారు. ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం 20 బోర్లు వేయాలన్నారు. అదే అధికారులు లక్ష్యంగా తీసుకోవాలన్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థలో జల్‌జీవన్ మిషన్(జెజెఎం) ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో కుడా మంచినీటి వసతి ముఖ్యం కావాలన్నారు. వ్యవసాయాన్ని రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తోందన్నారు. నానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి సంసద్ రత్న అవార్డును స్వీకరిస్తున్న విజయసాయి

# విజయసాయిరెడ్డికి సంసద్ రత్న అవార్డు

**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యుడు టూరిజం, ట్రాన్స్‌పోర్ట్ కల్చర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ విజయసాయిరెడ్డి ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. స్థాయి సంఘం ఛైర్మన్ హోదాలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి ప్రతిష్టాత్మకమైన సంసద్ రత్న అవార్డును విజయసాయిరెడ్డికి అందజేశారు. తాను చైర్మన్‌గా ఉన్న స్థాయి సంఘానికి అవార్డురావడం సంతోషంగా ఉందని, అవార్డు గౌరవం సభ్యులందరికీ అలాగే పూర్వపు చైర్మన్‌కు దక్కుతుందని అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ప్రజలతో సంతోషాన్ని పంచుకున్నారు.

# కలకలం రేపుతున్న 'గంజాయి'!

≫ రావడం పెద్ద విస్మయం కాదనేది భద్రత వర్గాల్లోనే విమర్శలు.
ప్రపంచంలోనే పవిత్ర పుణ్యక్షేత్రంగా, పవిత్రమైన, శక్తివంతమైన దేవుడుగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కోట్లాదిమంది భక్తులు ఏటా దర్శించుకుంటున్నారు. తిరుమల పేరు చెప్పగానే ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది. అలాంటిది తిరుమలకొండకు మద్యం, మాంసం, ధూమపానం, గంజాయి వంటి నిషేధిత వస్తువులు తీసుకు రావడం నియంత్రిస్తూ రెండుదశాబ్దాల క్రిందటే దేవాదాయశాఖ చట్టం తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం తిరుపతి అలిపిరి వద్ద తనిఖీ చేస్తుంటారు. అలాంటిది కొందరు అక్రమార్కులు ఏకంగా మద్యం, మాంసం, బీడీలు, సిగరెట్లు ఏకంగా గంజాయి కూడా తీసుకువచ్చేస్తున్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ఉద్యోగులు, స్థానికులు, యాత్రికులపై ఎంతైనా బాధ్యత ఉంది. అలాంటిది కొందరు కాంట్రాక్టు కార్మికులే ఇలాంటి అక్రమమార్గాల్లో సంపాదనకు పాల్పడుతున్నారనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. అంతేగాక తిరుమలలోని జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ప్రతిరోజూ చేపడుతున్న తనిఖీల్లో మద్యం సేవించి వస్తున్న టిటిడి సిబ్బంది, ట్యాక్సీ డ్రైవర్లు, కార్మికులు పట్టుబడుతుండటం మరో విశేషం. ఇలా పట్టుబడిన వారిని ఐదుసంవత్సరాలవరకు తిరుమలకు రానీయకుండా చూడాలని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు గంజాయి 130గ్రాములు పట్టుబడటం వెనుక లోతుగా విచారణ చేయాలనే డిమాండ్ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు వ్యక్తంచేస్తున్నారు.

# భాస్కర్ అరెస్టు

≫నట్లు గుర్తించినట్లు సిఐడి తెలిపింది. ప్రైవేటు సంస్థలు మిగిలిన వ్యయం భరించాల్సి వుంది. ప్రైవేటు వాటా డబ్బుకు సంబంధించి ఎంఒయులో ఎలాంటి ప్రస్తావన లేకుండా కేవలం ప్రభుత్వం వాటా రూ.371కట్లు వర్క్ ఆర్డర్ రిలీజ్ చేసే విధంగా ఎవోయూను భాస్కర్ మార్చేసారు. యూపి క్యాడర్ ఐఎఎస్ అయిన తన భార్య అపర్ణను స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డిప్యూటీ సిఇఒగా నియమించుకునేందు అప్పటి సిఇఒ ఘంటా సుబ్బారావుతో లాలూచి పడినట్లు ఆరోపణ లున్నాయి. ప్రభుత్వ నిధులు విడుదలయ్యేందుకు ప్రాజెక్టు విలువను థర్డ్‌పార్టీ ద్వారా నిర్ధారించు కునేందుకు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ ద్వారా ప్రాజెక్టు స్టడీ చేయించారు. సెంట్ల్ ఇనిస్టిటూ ఆఫ్ టూల్స్ డిజైన్ అధికారులను ప్రభావితం చేయడం ద్వారా ప్రాజెక్ట్ విలువను పెంచుకున్న భాస్కర్. నిధులను దారి మళ్లించేందుకు ఆప్షన్ హెల్త్‌కేర్ అనే డొల్ల కంపెనీని ఏర్పాటు చేసినట్లు సిఐడి అధికారులు తెలిపారు.

# దొంగల ముఠా

≫సంవత్సరం నుండి ఇప్పటి వరకు 50కు పైగా దోపిడిలు, దొంగతనాలకు పాల్పడి పోలీసులకు పట్టుబడకుండా భారీగా ఆర్జించారన్నారు. గత నెలలో వి.కోటలోని ఓ ఇంట్లో దొంగలు పడి 10 లక్షల విలువైన నగలు, వస్తువులు దోచుకొని వెళ్లడంతో వి.కోట సిఐ ప్రసాద్‌బాబుకు వచ్చిన సమాచారంతో వి.కోటలోని జవునుపల్లి బస్టాప్ వద్ద పోలీసులు వాహన తనికీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి రెండు ద్విచక్రవాహనాల్లో పారిపోవడానికి ప్రయత్నించిన తిరుపతి, సుధాకర్, ఆరవింద్, కళైసెల్వన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. వీరిని విచారించగా తమ ముఠా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని తాళాలు పగులగొట్టి ఇళ్లలోకి ప్రవేశించి నగదు, డబ్బులు, కార్లు, ద్విచక్రవాహనాలు దొంగతనం చేసుకొని వెళ్లేవారమన్నారు. 2022 డిసెంబర్ నెలలో ఎస్ఆర్ పురంలో మామిడి తోపులో జరిగిన హౌస్ బ్రేకింగ్, 2023 ఫిబ్రవరిలో వి.కోటలో జరిగిన మరో హౌస్ బ్రేకింగ్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా జరిగిన హౌస్ బ్రేకింగ్ కేసుల్లో ఈ ముఠా పాత్ర కీలకంగా వుందని ఎస్పీ వివరించారు. ఈ మేరకు జిల్లాలో పలు చోట్ల జరిగిన హౌస్ బ్రేకింగ్‌కు సంబంధించిన వివరాలను ముఠా సభ్యులను విచారిస్తే ఆ మేరకు ఆ హౌస్ బ్రేకింగ్‌లకు పాల్పడింది తామేనని ముఠా సభ్యులు అంగీకరించినట్లు ఎస్పీ వెల్లడించారు. పట్టుబడిన నలుగురిని విచారించడంతో వెల్లడైన వివరాలతో పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వి.కోట ఇన్స్‌పెక్టర్, గంగవరం ఎస్ఐ, బంగారుపాళ్యం ఎస్ఐ, గుడుపల్లి ఎస్ఐలతో నాలుగు టీమ్‌లు ఏర్పాటుచేసి తమిళనాడులోని పలు ప్రాంతాల్లో గాలింపులు జరిపితే ఈ ముఠా సభ్యులు దొంగలించిన సొమ్ముతో పాటు ఈ ముఠాలోని ఇతర సభ్యులను పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఈ ముఠా సభ్యుల్లో ఒకరిపై ఆరు హత్యా కేసులు వున్నాయని, అలాగే ఒకొక్కరిపై 10 నుండి 50 వరకు దోపిడి, దొంగతనాల కేసులు నమోదై వున్నాయని ఎస్పీ వివరించారు. ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# పేపర్ లీక్ స్కాంలో మరొకరి అరెస్టు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో వికెట్ పడింది. ఈ కేసులో శనివారం నాడు ఇంకో నిందితుడిని అరెస్టు చేశారు. దీంతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 13కు చేరింది. ఈ కేసుకు సంబంధించి మొదట టిఎస్‌పిఎస్‌సి కా ర్యదర్శి అనితా రామచంద్రన్ పిఏగా వున్న జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సిస్టం అడ్మిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, మహబూబ్‌నగర్‌లో గురుకుల పాఠశాలలో హిందీ టీచర్‌గా వున్న రేణుక, ఆమె సోదరుడైన రాజేందర్ నాయక్, వికారాబాద్ జిల్లాలో డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్, వీరి బంధువులైన కేతావత్ నీలేష్ నాయక్, కేతావత్ రాజేశ్వర్, పతివత్ గోపాల్ నాయక్, కేతావత్ శ్రీనివాస్‌లను అరెస్టు చేయగా గురువారం గ్రూప్ 2 అధికారిణి షమీం (43), అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రమేష్ (30), సురేష్ (34)లను అరెస్టు చేశారు.

# భయాన్ని చూశా

≫అదానికి ఎయిర్‌పోర్టులు ఇవ్వడానికి నిబంధనలను ఎలా సవరించారని కోరానని అయితే స్పీకర్‌నుంచి స్పందన లేదని ఆయన చెపుతూ తన మొత్తం ప్రసంగాన్నే రికార్డులనుంచి తొలగించారన్నారు. అందుకు బదులుగా మంత్రులు తనపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను ఈ కల్లబొల్లి ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు అనుమతించాలని స్పీకర్‌నుసైతం కోరానని, అయితే తనకు అనుమతివ్వలేదన్నారు. తర్వాత తాను ఆయన్ను కలిసానని, తనను మాట్లాడేందుకు అనుమతించాలని కోరానని, చిరునవ్వే సమాధానంగా స్పీకర్ చెప్పారన్నారు. అంతేకాకుండా తనను మాట్లాడేందుకు అనుమతించలేమని కూడా చెప్పారన్నారు. లండన్‌లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై తాను చేసిన వ్యాఖ్యలపట్ల రాహుల్ స్పందించారు. విదేశీ శక్తుల ప్రమేయం జోక్యంచేసుకోవాలని తానెప్పుడూ ప్రస్తావించలేదని వాస్తవానికి ఇది భారత్‌లో సమస్య అని మేం పరిష్కరించుకోగల సత్తా ఉందని చెప్పానన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ తాను ప్రశ్నలుసంధిస్తూనే ఉంటానని, 20 వేల కోట్లు పెట్టుబడులు అదానికి ఎవరిచ్చారని, ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. తనను అనర్హుడిగా ప్రకటించడమే వారి లక్ష్యమని, అయినా కూడా వెనకడుగు వేసే ప్రశ్నేలేదని, తానేమీ పిరికిపందను కానని అన్నారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులపరిరక్షణకు తానెప్పుడూ సిద్ధంగానే ఉంటానని, జైలుశిక్షలకు భయపడేదిలేదన్నారు. ఒబిసి కులాలను కించపరిచారన్న గుజరాత్‌నేతల వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ అన్ని కులాలు తనకు సమానమేనని భారత్‌ఝోడో యాత్రలో తన ప్రసంగాలు పరిశీలించుకోవచ్చున్నారు. ప్రతి చోటా కూడా అన్ని కులాలు తనకు ఒక్కటేనని అన్నారు. ఇది ఒబిసి సమస్యకాదని, అసలు ప్రశ్న 20 వేల కోట్లు ఎక్కడివన్నదేనన్నారు. ఆదాని అంశానికి సంబంధించి ప్రధానిమోడీ కలవరపాటుకు గురయ్యారని, ఆయన కళ్లల్లోభయంచూసానని రాహుల్‌పేర్కొన్నారు. ముందు విధ్వంసం సృష్టించారని, ఆ తర్వాత అనర్హత వేటు వారి వ్యూహంలో భాగమేనన్నారు. అనర్హతవేటు నోటిఫికేషన్ తర్వాత స్పందించిన అన్ని విపక్ష పార్టీలకు రాహుల్ ధన్యవాదాలు చెపుతూ సమిష్టిగా కలిసి ముందుకుపోదామని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

**26-3-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
పంచమి సా.06-52; కృత్తిక సా.04-21
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యలు పరి ష్కారం. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మిథునం:** రుణాలు తీరుస్తారు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**కర్కాటకం:** ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. ఓర్పు చాలా అవసరం.

**సింహం:** రుణాలు లభిస్తాయి. శుభ కార్య చర్యలు ఫలించే సూచనలు.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ధన లాభ సూచన.

**తుల:** సమస్యలు పరిష్కారమవుతాయి. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుపుతారు. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఆకస్మిక ధన ప్రాప్తి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండడం మంచిది. ఆచి తూచి వ్యవహరించండి.

**కుంభం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుం టుంది. ఉద్యోగులకు శుభ యోగం.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:25/03/23

| DAY - SINGAM SERIES Dr No:179 | DAY - KUIL SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 172136 | 1st Prize Rs.100000/- 589872 |
| 2nd Prize Rs.7000/- 74172 | 2nd Prize Rs.7000/- 46988 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22362 36094 48966 65434 66551 | 09719 13130 14791 16515 29871 |
| 68808 69832 72988 90743 99536 | 38237 38253 66657 91381 99581 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1159 1395 1625 3670 4236 5292 5465 | 0264 1590 3120 3248 4587 5065 6196 |
| 6590 7186 7503 | 7603 8000 9653 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2226 2397 2559 2919 4369 4683 5727 | 0159 1005 3202 3554 5154 5427 7082 |
| 7026 7965 9002 | 7303 8916 9434 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1489 2714 4487 6201 7876 9016 | 0293 2249 3531 4631 5822 7771 9228 |
| 0111 1606 2850 4760 6577 7885 9059 | 0432 2294 3623 4775 5854 8014 9231 |
| 0116 1665 3013 4769 6715 7905 9098 | 0446 2460 3816 4855 5858 8227 9282 |
| 0195 1678 3128 4846 7044 7943 9323 | 0503 2469 3822 5019 5930 8274 9334 |
| 0207 1813 3225 4917 7121 8031 9350 | 0552 2544 3844 5079 6112 8293 9341 |
| 0290 1909 3601 5239 7189 8090 9475 | 0737 2585 3852 5168 6187 8330 9572 |
| 0345 1953 3612 5240 7222 8117 9767 | 1028 2690 3876 5226 6481 8340 9583 |
| 0424 2338 3641 5277 7325 8291 9913 | 1121 2780 4186 5233 6666 8400 9680 |
| 0597 2419 3658 5318 7419 8460 9938 | 1137 2784 4205 5238 6867 8528 9817 |
| 0773 2421 3703 5483 7437 8466 9972 | 1483 2785 4234 5281 6904 8669 9834 |
| 0884 2491 3725 5509 7540 8573 | 1748 2852 4293 5364 7092 8898 |
| 1204 2504 4179 5657 7631 8706 | 1992 2863 4447 5436 7116 8983 |
| 1273 2678 4255 5957 7704 8758 | 2090 3152 4460 5458 7142 9040 |
| 1294 2688 4296 6041 7834 8918 | 2092 3218 4552 5577 7612 9145 |
| 1357 2708 4354 6177 7840 8927 | 2102 3300 4563 5651 7759 9167 |

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:25/03/23

| DAY - ROSA SERIES Dr No:179 | DAY - DEAR SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 185638 | 1st Prize Rs.100000/- 433693 |
| 2nd Prize Rs.7000/- 24577 | 2nd Prize Rs.7000/- 55758 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03053 08402 11176 24778 33775 | 00551 04623 11656 23185 47608 |
| 35847 40505 51095 77911 82424 | 55095 79396 80927 85596 95596 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0057 0198 1673 2240 3226 4282 4710 | 0498 1501 1897 2890 3070 4074 5246 |
| 4844 6666 7178 | 8380 9255 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1135 1168 3035 4456 6158 6528 7080 | 0170 0202 0565 0761 2195 2255 3535 |
| 7227 9013 9396 | 4173 5972 9616 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0153 1472 3688 4693 6199 7831 9204 | 0039 1293 2840 5072 6669 8447 9257 |
| 0399 1580 3767 4702 6414 7841 9233 | 0143 1340 2931 5147 6698 8502 9373 |
| 0498 1691 3903 4928 6488 7870 9235 | 0189 1383 3492 5216 6836 8520 9446 |
| 0599 1775 3943 5044 6839 7893 9263 | 0342 1389 3563 5534 7276 8548 9497 |
| 0641 1844 4049 5109 6903 8015 9348 | 0586 1390 3566 5603 7316 8603 9683 |
| 0672 2206 4060 5112 6948 8018 9366 | 0624 1484 3796 5729 7329 8663 9732 |
| 0772 2612 4068 5121 6992 8081 9407 | 0632 1585 3802 5892 7345 8670 9740 |
| 0824 2759 4171 5463 7002 8249 9489 | 0722 1662 3979 5904 7495 8762 9741 |
| 0856 2858 4317 5509 7135 8340 9491 | 0789 2053 4097 6275 7535 8874 9894 |
| 1151 3104 4354 5522 7147 8411 9827 | 0824 2103 4107 6278 7632 8890 9986 |
| 1154 3117 4355 5542 7162 8474 | 0860 2254 4517 6475 7824 8903 |
| 1195 3139 4470 5608 7296 8655 | 0956 2466 4545 6498 7827 8946 |
| 1264 3223 4515 5652 7317 8708 | 1025 2525 4685 6524 7874 9007 |
| 1285 3531 4671 5816 7368 8822 | 1034 2622 4864 6543 8082 9021 |
| 1373 3653 4685 5837 7819 9172 | 1172 2793 4939 6564 8409 9073 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:25/03/23

| DAY - THANGAM SERIES Dr No:179 | DAY - VAIRAM SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.100000/- 321359 | 1st Prize Rs.50000/- 526318 |
| 2nd Prize Rs.7000/- 00517 | 2nd Prize Rs.7000/- 70756 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 26817 30029 39874 45137 46141 | 01671 14433 29924 35553 37907 |
| 70291 70852 73461 81975 84052 | 53911 55565 59834 64799 66568 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0900 1771 2000 2942 2958 3240 3296 | 1178 1349 3791 5832 6171 6263 6605 |
| 3671 7499 9401 | 7014 7920 9316 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0413 1537 3655 4144 4542 4622 5375 | 0133 1126 2290 3373 5459 6688 7575 |
| 5795 6546 9049 | 9089 9426 9492 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0166 1319 2475 3896 5179 7032 8803 | 0023 1976 3307 4770 6120 8166 9306 |
| 0346 1449 2629 4084 5198 7133 8805 | 0027 2379 3386 4998 6224 8333 9416 |
| 0384 1514 2782 4094 5213 7197 9062 | 0062 2633 3517 5195 6366 8351 9436 |
| 0432 1524 2851 4198 5253 7263 9236 | 0088 2707 3832 5291 6384 8391 9670 |
| 0482 1596 2979 4211 5444 7464 9354 | 0148 2713 3907 5322 6690 8515 9731 |
| 0500 1732 3019 4256 5931 7582 9391 | 0153 2722 4072 5402 6730 8638 9790 |
| 0560 1892 3053 4260 6250 7602 9396 | 0495 2770 4104 5424 6918 8675 9806 |
| 0782 1949 3140 4482 6308 7941 9622 | 0678 2772 4326 5659 6964 8769 9959 |
| 0792 2126 3431 4536 6400 7989 9747 | 0843 2854 4523 5865 7299 8828 9961 |
| 0798 2138 3608 4597 6465 8171 9979 | 0941 2949 4596 5897 7301 8858 9967 |
| 0822 2232 3630 4689 6521 8345 | 1266 2985 4610 5901 7530 8997 |
| 0833 2267 3719 4840 6613 8437 | 1417 3117 4643 5935 7604 9156 |
| 0997 2278 3733 4898 6666 8525 | 1623 3125 4726 5958 7763 9166 |
| 1006 2395 3769 4959 6688 8602 | 1624 3201 4756 6069 7812 9176 |
| 1115 2425 3830 5153 6951 8785 | 1937 3202 4763 6073 8009 9249 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:25/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:179 | DAY - MANI SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 673548 | 1st Prize Rs.50000/- 249361 |
| 2nd Prize Rs.7000/- 29540 | 2nd Prize Rs.7000/- 14410 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05487 13279 14058 16350 17971 | 13912 26327 30018 42668 46016 |
| 21956 55749 68012 84007 92407 | 51708 62033 72701 82358 84009 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0260 0368 1383 3462 3497 3942 6121 | 2102 2385 2652 4147 5651 5918 6912 |
| 7064 7598 9158 | 6965 7262 9966 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0169 1874 3967 4411 5179 6315 6571 | 0240 1724 4114 5902 6863 6999 8185 |
| 8385 9051 9661 | 8898 9102 9933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0085 1278 2656 4206 5868 7958 9011 | 0162 1234 2563 4037 5869 7290 9055 |
| 0141 1567 2732 4279 6001 7970 9281 | 0190 1272 2584 4171 5872 7383 9138 |
| 0143 1576 2852 4324 6113 7994 9344 | 0212 1438 2696 4302 6048 7510 9227 |
| 0146 1593 2893 4415 6187 8025 9372 | 0228 1465 2706 4746 6083 7723 9273 |
| 0224 1653 3074 4866 6549 8047 9408 | 0250 1583 2772 4783 6264 7774 9376 |
| 0252 1721 3140 4931 6691 8049 9524 | 0304 1631 2859 4869 6386 7995 9446 |
| 0297 1728 3210 5096 6890 8160 9651 | 0339 1702 2865 5057 6395 8026 9873 |
| 0359 1878 3328 5267 6942 8250 9687 | 0582 1759 2949 5120 6621 8283 9900 |
| 0493 1879 3413 5275 7067 8260 9931 | 0598 1822 2954 5197 6790 8317 9926 |
| 0633 1914 3487 5278 7115 8292 9947 | 0644 1994 3069 5345 6802 8437 9942 |
| 0647 2176 3709 5285 7123 8321 | 0870 2119 3083 5399 6831 8467 |
| 0687 2414 3853 5308 7138 8583 | 0891 2174 3291 5581 6936 8517 |
| 0696 2490 3924 5473 7233 8593 | 0991 2235 3580 5721 6997 8887 |
| 1036 2557 4065 5680 7526 8653 | 1014 2467 3595 5768 7086 8905 |
| 1237 2588 4168 5732 7636 8878 | 1227 2527 3655 5776 7104 9020 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:25/03/23

| DAY - KUMARAN SERIES Dr No:179 | DAY - VISHNU SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.50000/- 469394 | 1st Prize Rs.50000/- 134467 |
| 2nd Prize Rs.7000/- 29716 | 2nd Prize Rs.7000/- 73648 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14526 16001 21267 60530 67814 | 19787 35579 56981 57737 58132 |
| 68038 79449 80210 82305 99027 | 69300 77253 86106 87523 88445 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1066 3690 3932 4909 5673 5744 5813 | 0515 0536 1044 2212 2621 3569 6604 |
| 7216 7626 9317 | 7371 7476 7754 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1107 2594 4182 4313 4820 6472 6662 | 1197 1618 1960 3651 4375 4873 6321 |
| 7485 8540 9794 | 7527 8129 9816 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1139 2707 4274 5768 7472 9041 | 0046 1277 3309 5140 6299 7685 8685 |
| 0057 1161 2747 4458 5943 7584 9441 | 0069 1282 3374 5202 6319 7703 8790 |
| 0121 1266 2885 4477 5952 7721 9687 | 0093 1472 3464 5280 6391 7718 8854 |
| 0127 1271 3171 4709 6138 7980 9718 | 0104 1727 3580 5305 6428 7751 9115 |
| 0141 1443 3229 4948 6177 8021 9753 | 0145 1933 3586 5331 6558 7830 9287 |
| 0543 1467 3271 4966 6305 8046 9766 | 0368 2218 3771 5397 6608 7834 9425 |
| 0616 1559 3382 5048 6516 8180 9809 | 0464 2246 3839 5677 6793 8010 9525 |
| 0731 1609 3491 5050 6664 8332 9824 | 0646 2615 3841 5731 6825 8012 9661 |
| 0810 1672 3536 5070 6964 8396 9930 | 0740 2712 4033 5936 6858 8059 9796 |
| 0869 1735 3809 5271 6966 8572 9996 | 0850 2770 4053 5941 6953 8396 9828 |
| 0871 1932 3813 5277 7011 8611 | 0860 2822 4626 6022 7016 8420 |
| 0934 2017 4010 5343 7029 8669 | 0957 2963 4868 6045 7113 8446 |
| 0936 2075 4091 5668 7242 8795 | 1121 3233 4908 6076 7407 8474 |
| 1028 2081 4101 5719 7287 8827 | 1224 3238 5037 6145 7545 8502 |
| 1125 2344 4237 5766 7392 8847 | 1232 3245 5114 6168 7604 8621 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:25/03/23

| SWARNALAXMI SERIES Dr No:179 | DAY - LION SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 685852 | 1st Prize Rs.50000/- 449793 |
| 2nd Prize Rs.7000/- 46439 | 2nd Prize Rs.7000/- 57942 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15796 16429 18598 26890 36857 | 13685 15789 24854 36278 42705 |
| 68904 69681 75279 89534 98368 | 51352 67955 71259 85679 90632 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0211 1673 1942 1955 2276 3520 6320 | 0959 1940 2380 2530 4331 5089 6094 |
| 9331 9538 9691 | 6525 8519 9102 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1742 2261 2505 2650 3029 3497 3664 | 0225 0293 0349 0956 1541 4326 4914 |
| 6185 7742 8807 | 7332 7427 9278 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 1281 2981 4507 5614 7525 9147 | 0192 2132 4055 5248 6762 8098 9236 |
| 0112 1308 3043 4528 5624 7573 9151 | 0255 2181 4193 5361 6861 8153 9269 |
| 0158 1804 3140 4529 5656 7622 9183 | 0417 2185 4294 5410 6864 8297 9475 |
| 0253 1990 3203 4600 5671 7629 9199 | 0500 2231 4299 5613 6899 8339 9526 |
| 0493 2022 3332 4677 5755 7694 9440 | 0742 2464 4315 5812 6957 8390 9530 |
| 0513 2095 3396 4836 5877 7790 9502 | 0784 2552 4325 5942 6973 8457 9563 |
| 0613 2147 3469 4863 6139 7799 9657 | 0925 2805 4381 5985 7282 8545 9653 |
| 0615 2207 3492 4890 6297 7929 9810 | 0961 2879 4399 6095 7352 8686 9698 |
| 0655 2371 3527 4981 6328 8008 9813 | 1647 3751 4541 6135 7497 8866 9893 |
| 0728 2375 3625 5004 6580 8254 9994 | 1662 3764 4783 6180 7498 8930 9905 |
| 0768 2380 3635 5128 6681 8271 | 1665 3792 4797 6218 7562 8950 |
| 0802 2491 3688 5141 6722 8322 | 1856 3807 4833 6302 7600 9009 |
| 0963 2592 3722 5181 6791 8546 | 1906 3828 4906 6501 7652 9041 |
| 0988 2754 4115 5225 7020 8652 | 1926 3899 5058 6529 7834 9042 |
| 1114 2855 4379 5334 7192 8758 | 2022 3927 5063 6567 8067 9120 |

# ఆసరా లబ్ధిదారులకు రూ.7.2కోట్లు సహాయం

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో శనివారం మెప్మా సభ్యులకు మూడవ విడత ఆసరా పథకంలో రూ.7.2కోట్లు సహాయాన్ని అందజేసారు. శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరులో ఈ పథకాన్ని ప్రారంభించారు. వర్చువల్ కార్యక్రమం ద్వారా మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలు హాజరయ్యారు.శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సాధించటంలో స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో చొరవ చూపు తుందన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో అక్క చెల్లెల కష్టాలను ప్రత్యక్షంగా చూసారు. వారు నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చారు. మహిళల ఆర్థికాభివృద్ధియే లక్ష్యంగా ధ్వాక్రాసంఘాల రుణభారాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని ఇచ్చిన హామీని అమలు పరుస్తున్నారు. నాడు అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీనే వైయస్ఆర్ భరోసా కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు సార్లు ఆసరా సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. శనివారం శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం మహిళా సభ్యులతో నిండిపోయింది. కళ కళ లాడింది.మూడవ విడత వైయస్ఆర్ ఆసరా సొమ్ములను వారి ఖాతాల్లో జమ చేయటానికి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినిపించుటకు కార్యక్రమాలు రూపొందించారు.ఈ నేపధ్యంలో 836 మెప్మా సంఘాల్లోని7570 మంది లబ్ధిదారులకు రూ.7.2కోట్ల మొత్తన్ని జమ చేయటం జరిగింది.ఈ సందర్భంగో ధ్యాంక్యూ ముఖ్యమంత్రి గారూ'అంటూ నినాదాలు చేసారు.అలాగే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి ధ్యాంక్యూ అంటూ తమ అభివాదాన్ని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సిటి మిషన్ మేనేజర్ ఎన్ ప్రసాద్, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్ ఎం.కావమ్మ, అమ్మాజి, అజీజిన్నిసా,అన్ని వార్డు మెప్మా రిసోర్స్ పర్సన్స్ఆర్‌పియస్, సమాఖ్య పదాధికారులు, టిఎల్‌ఎఫ్ ఆర్‌పి ముంతాజ్‌బేగంలు పాల్గొన్నారు.


ఆసరా మూడవ విడత పథకంలో సొమ్ములు జమ చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

# మానవ వనరుల వినియోగంలో సమన్యాయం అవసరం

## - జాతీయ సదస్సులో ఎఎన్‌యు విసి రాజశేఖర్ వెల్లడి



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి25, ప్రభాతవార్త:** ఏసంస్థ అయినా వృద్ధి సాధించాలంటే మానవ వనరుల వినియోగంలో సమన్యాయం అంతర్భాగమవ్వాలని ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని మానవ వనరుల నిర్వహణా విభాగం ఆధ్వర్యంలో మానవ వనరుల నిర్వహణలో వైవిద్యం- సమన్యాయం- అంతర్భాగం' అనే అంశంపై రెండు రోజుల జాతీయసదస్సు శనివారం ప్రారంభమైంది. ప్రారంభసభకు సదస్సు డైరెక్టర్ డా॥బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ దేశంలో ఉన్న అనేక సంస్థలలో మానవ వనరుల నిర్వహణ ఎలా ఉందో వివరించారు. అన్నిరంగాలలోనూ సమన్యాయం అవసరంగా పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలని, వాటి ఆధారంగా స్థిరపడాలని సూచించారు. దీనికి కృషి, పట్టుదల, కష్టించేతత్వం అవసరమన్నారు. మానవ వనరుల సద్వినియోగంపై ప్రతీ హెచ్.ఆర్ దృష్టిసారించి ఆయా సంస్థల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న రాజమండ్రిలోని ఓఎన్‌జిసి మానవవనరుల విభాగాధిపతి రాఫ్ నవేద్ మాట్లాడుతూ మానవ వనరులు ఉద్యోగి ఉత్పాదకతను గరిష్టస్థాయికి పెంపొందించే వ్యాపార రంగమన్నారు. ఆయా సంస్థలలోని ఉద్యోగులను నిర్వమించడంతో పాటు విధివిధానాలను, పద్దతులను మానవ వనరుల నిర్వాహకులు రూపొందిస్తారన్నారు. ఉద్యోగుల శిక్షణ, సంబంధాలు, జీతబత్యాలలో నిపుణులై ఉంటారని తెలిపారు. సంస్థకు కావలసిన ప్రతిభాపాటవాలను గుర్తించి వాటిని కలిగిఉన్న నిపుణులను గుర్తించడం హెచ్‌ఆర్‌ల బాధ్యతగా పేర్కొన్నారు. గౌరవ అతిధులుగా పాల్గొన్న శ్రీలక్ష్మి ఆగ్రో పేపర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువులేకపోయినా ఉన్నత లక్ష్యాలతో, పట్టుదలతో వ్యాపారం చేసి ఉన్నతస్థాయిలో ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలు ముఖ్యమని, వాటిని సరైన పద్దతిలో నిర్వహిస్తే విజయాలు సాధిస్తారని సూచించారు. సదసు ్స డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు మాట్లాడుతూ సదస్సు లక్ష్యాలను వివరించారు. మానవ వనరులను సక్రమంగా వినియోగించేందుకు, ఆయా సంస్థల్లో ఉన్న లోటుపాట్లును అవగాహన చేసుకునేందుకు, వాటికి పరిష్కారమార్గాలు కనుగొనేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, హైద్రాబాద్‌కు చెందిన వై ఫౌండేషన్ సిఇఒ టి.విశ్వేశ్వర, గుంటూరు జయ కాటన్ ఇండస్ట్రీస్ ఎండి ఎస్.సందీప్, ఇందిరాఫుడ్స్ ఎండి మండవ విశాల్, గణపవరంకు చెందిన సీనియర్ హెచ్ డా॥బి.బాబూరావు, జె.ఎస్.డబ్ల్యూ సిమెంట్స్ నుంచి టి.వి.సాంబశివరావు, రాజమండ్రి గైట్ విద్యాసంస్థల నుంచి ఆచార్య పి.ఆర్.కె.రాజు, విట్‌ఏపి నుంచి ఆచార్య శామ్యూల్ జాన్సన్, హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎస్.వి.రమణ, డా॥అనిత, ఆచార్య సరస్వతీరాజు అయ్యర్‌లు పాల్గొన్నారు. సదస్సుకు కోశాధికారిగా డా॥వి.తులసీదాస్ వ్యవహరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రలోభాలు పెట్టుంటే 50మంది ఎమ్మెల్యేలు మాతోనే!

## ఎమ్మెల్సీ రామ్మోహన్



**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలను టిడిపి ప్రలోభపెట్టి ఉంటే 50 మందివరకు మావైపే వచ్చేవారని, అలా చేయకుండా అధినేత చంద్రబాబు నిజాయితీగా మా అభ్యర్థిని గెలి పించు కోగలిగారని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తెలిపారు. తెలుగుదేశంపార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుం దని, అప్పుడే రాష్ట్ర సర్వతోముఖాభ్రివృద్ధి, పూర్వ వైభవం వస్తుందన్నారు. యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబునాయుడు పనితీరును,ఆయన పై విశ్వాసం ప్రజలకు ఉందన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని జోస్యం చెప్పారు. శనివారం ఉదయం ఆయన తిరుమలేశుని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# వినియోగదారులకు అదనపు కరెంటు చార్జీలు ఉండవు

## ఇఆర్సీచైర్మన్, జస్టిస్ సివి నాగార్జునరెడ్డి



**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు వినియోగదారులకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి అదనపు చార్జీలు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఏపీ ఈఆర్సీచైర్మన్, జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి 2023-24కి సంబంధించిన విద్యుత్తు టారిఫ్‌ను విడుదల చేసారు,ఆర్థిక అవసరాలపై డిస్కంలు ఇచ్చిన టారిఫ్ ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయసేకరణ చేపటిక్ట టారిఫ్‌పై నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.రైతులకు ఫ్రీ కరెంటు, ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఇస్తున్న రాయితీ, ఆక్వారంగం,నాయీ బ్రాహ్మణులకు ఇస్తున్న విద్యుత్తు రాయితీలతో కలిపి మూడు డిస్కంలకు ప్రభుత్వం ఇచ్చే రాయితీ విద్యుత్తు వల్ల రూ.10,1135 ఆదాయ లోటు వచ్చిందన్నారు.సాధారణ, పారిశ్రామిక వినియోగాదారుల కేటగిరిలో ఎవరిపై అదనపు చార్జీలు ఉండబోవన్నారు.ఈ ఏడాది విద్యుత్తు వినియోగదారులు ఎటువంటి భారం మోపడం లేదన్నారు.ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ కంపెనీలకు ఇచ్చే హెచ్‌టీ వినియోగదారులకు మాత్రం కిలో వాట్‌కు రూ.475 అదనపు డిమాండ్ చార్జీల ప్రతిపాదనను అంగీకరించామన్నారు. వీటి టారిఫ్ దేశంలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో తక్కువేనన్నారు. మిగతా పెంపు ప్రతిపాదనలను తిరస్కరించామన్నారు.

# బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలన్న అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త:** బోయి వాల్మీకిలను ఎస్టీల జాబితాల్లో చేర్చుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలంటూ అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శనివారం గిరిజన సంఘ రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో అల్లూరి జంక్షన్ వద్ద ఆదివాసీలు, ప్రజాప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని చేసారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి (ఏ)కు చెందిన 40 లక్షలు జనాబా గల బోయివాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేస్తుంటే ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడలేదన్నారు. అన్ని గిరిజన తెగలు కలిపి రాష్ట్రంలో 20 లక్షలు ఉంటే 6 శాతం రిజర్వేషను ఉండగా మరో 40 లక్షలు చేరితే భవిష్యత్‌లో గిరిజనులకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోతాయని అన్నారు. ఏడుగురు ఎమ్మెల్యేలు, ఒక యంపి స్థానాలలో వైసిపి పార్టీని గెలిపించిన గిరిజనులు పట్ల ముఖ్యమంత్రి జగనోహ్మన్‌రెడ్డికి ఎందుకంత అక్రోశమన్నారు. నాన్ షెడ్యూల్ ఏరియాలో గిరిజన గ్రామాలను 5వషెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని, జివో నెంబరు 3కి చట్టభద్రత కల్పించడంపై కనీసంనముఖ్యమంత్రి దృష్టి సారించలేదన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చిన బోయి వాల్మీకిల తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు, గిరిజన సంఘ నేతలు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, పాండవుల సత్యనారాయణ,పొత్తూరి రాంబాబు, బుడమ బాబూరావు, పెయ్యల పాపారావు, జనుమూరి శ్రీను, వెంకటరమణ పాల్గొన్నారు.





# అందరికీ శుభాలు కలగాలి

## - హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ మానవేంద్రనాథ్‌రాయ్ తెలిపారు. శనివారం ఉదయం న్యాయమూర్తి ఆలయంలోకి ధ్వజస్తంభం మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను, చిత్ర పటాన్ని అందించారు.

# అడ్డ దారులపై కఠినంగా వ్యవహరించాలి

## క్యూలైన్లను పరిశీలించిన ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం రోజుకు రోజుకు భక్తుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపధ్యంలో వచ్చిన భక్తులకు సుదర్శనం సత్వర దర్శనం కోసం పాలకులు పరుగులు తీస్తున్నారు. సంస్కరణలను అమలు చేయటానికి ఆదేశిస్తున్నారు.కానీ ఎందుకో సంస్కరణలు అమలు జరగటం లేదు.దాంతో నిత్యం అధికారులు, సిబ్బంది,పాలకులు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది.ముఖ్యంగా శుక్రవారం నుంచి మంగళవారం వరకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఈ సమయంలో దళారుల పండగ సాగుతుంది. వ్యాపారులు అడ్డదారుల్లో అమ్మకాలు నిర్వహిస్తున్నారు. శని,ఆది,సోమవారాల్లో కనీసం పాతికవేల మంది భక్తులకు తక్కువ కాకుండా వస్తున్నారు.రాహుకేతుదోష నివారణ పూజలు కనీసం 5 నుంచి 6వేలు దాటుతున్నాయి.ఈ సమయంలో దళారులు పక్కా ప్రణాళికతో భక్తుల్ని దోచుకుంటున్నారు. సన్నిధివీధిలోని కార్‌పార్కింగ్ వద్ద తిష్టవేసి వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పిస్తామని కాంటాక్టు చేసుకుంటున్నారు. శివయ్యకు శఠగోపం పెడుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం కూడా సుమారు పాతిక వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఫుట్ ఫాల్ చెబుతుంది. వచ్చిన భక్తులకు దర్శనాలు, పూజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. శనివారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలోని క్యూలైన్లను పరిశీలించారు. ఇక్కడ అడ్డదారుల్లో వెళ్లెదళారుల మీద సెక్యూరిటి,హోంగార్డులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు.సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యంకల్గకుండా ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.క్యూలైన్లను క్రమబద్దీకరించాలని సూచించారు.భక్తులకు అడ్డంగా వచ్చే దళారుల ఆట కట్టించాలని సిబ్బందికి సూచించారు. దళారుల పట్ల కఠినంగావ్యవహారించాలని సూచించారు. ముఖ్యంగా స్వామి అమ్మవార్ల గర్భగుడి వద్ద ప్రతి సామాన్య భక్తుడు దర్శనం చేసుకునేటట్లు సిబ్బంది చూడాలని చైర్మెన్ సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ కుటుంబసభ్యులతో విచ్చేసారు. వారికి దక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించుటకు ఆదేశించారు. వారితో పాటుతిరుపతి 2వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వై.వీర్రాజు,సీనియర్ సివిల్‌జడ్జి కోటేశ్వరరావుజడ్జిలు బి.బేబీరాణి,కృష్ణప్రియ తదితరులు ఉన్నారు. వారికి ఎఇఒ సతీష్‌మాలిక్ టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం,టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్,పర్యవేక్షించగా శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ అంజూ యాదవ్ పర్యవేక్షించారు.



# గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారించిన జమ్మలమడుగు కోర్టు

## - ముగ్గురు వాంగ్మూలాలను నమోదు చేసిన న్యాయమూర్తి

**కడప క్రైం, మార్చి 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో 3వ నిందితుడిగా ఉన్న గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతి, ఆయన తల్లి సూరమ్మ, సోదరుడు జగదీష్‌రెడ్డిలు శనివారం జమ్మలదుగు కోర్టులో హాజరయ్యారు. ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతిరెడ్డిని ఇటీవల కాలంలో పులివెందులకు చెందిన కొమ్మ పరమేశ్వర్‌రెడ్డి, కొమ్మ సునీల్‌కుమార్‌రెడ్డిలు ఆమె వద్దకు వచ్చి ఆమెను బెదిరించడంతో పాటు నీ భర్తను వివేకాను చంపినట్లే చంపుతామని భయభ్రాంతులకు గురి చేయడంతో వారిరువురిని పులివెందుల పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం పరమేశ్వర్‌రెడ్డి, సునీల్‌రెడ్డిలు జైలులో రిమాండ్ ఖైధీలుగా ఉన్నారు. అయితే శనివారం ఉమా మహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతి, ఆయన తల్లి కాంతమ్మ, సోదరుడు జగదీష్‌రెడ్డిలు జమ్మలమడుగు కోర్టులో విచారణకు హాజరయ్యారు. జడ్జి ముగ్గురిని విచారించి 164 సీఆర్‌పీసీ కింద వారి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే జడ్జి ఎదుట హాజరైన వీరిని విచారణ ముగిసిన తరువాత పోలీసులు ప్రత్యేక బందోబస్తుతో పులివెందులకు తతీసుకెళ్లారు. వివేకా హత్య కేసులో గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి 3వ నిందితునిగా సీబీఐ తన దర్యాప్తులో రుజువైందని ఏడాది క్రితం సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం ఉమామహేశ్వర్‌రెడ్డి జైలులో రిమాండ్‌లో ఉన్నారు. తనకు బెయిల్ ఇవ్వాలని ఉమామహేశ్వర్‌రెడ్డి కడప జిల్లా కోర్టుతో పాటు ఏపీ తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటీషన్ దాఖలు చేసినప్పటికీ బెయిల్ ఇవ్వడానికి కోర్టు తిరస్కరించింది. ఉమామహేశ్వర్‌రెడ్డి బెయిల్ పిటీషన్ దాఖలు చేసిన సమయంలో వివేకా భార్య సౌభాగ్యమ్మ అతనికి బెయిల్ ఇవ్వరాదని ఇస్తే కేసులో సాక్షులను బెదిరించి తారుమారు చేసే అవకాశం ఉందని ఆమె తన తరుపు న్యాయవాది ద్వారా పిటీషన్ దాఖలు చేసింది.

అప్పట్లో గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి వేసిన బెయిల్ పిటీషన్‌ను కోర్టు వేసింది. తాజాగా ఉమా మహేశ్వర్‌రెడ్డి భార్యను బెదిరించిన పరమేశ్వర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డిలు ముదా ్దయిలుగా ఉన్న నేపథ్యంలో అతని కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని జడ్జీ నమోదు చేయడం గమనార్హం.

# రేపు రూ.300 దర్శనటిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

## - ఏప్రిల్ నెలకోటాకు డిమాండ్

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా ప్రతినెలా దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు, టోకెన్‌లను విడుదల చేస్తోంది. అయితే రానున్న ఏప్రిల్,మే,జూన్‌నెలలకు సంబంధించి కొంత ప్రత్యేకత ఉంది. దేశవ్యాప్తంగా వేసవిసెలవులు మొదలుకానుండటం, పది,ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ముగిసి ఫలితాలు వెలువడటం వంటివాటితో సెలవుల్లో ఏడుకొండల వెంకన్న దర్శనాలకు భారీగా భక్తులు తిరుమలకు చేరుకోవడం పరిపాటి. అనాదిగా వస్తున్న ఈ రద్దీని తట్టుకునేలా టిటిడి అధికారులు కూడా ముందుగానే ఊహించి తగిన ఏర్పాట్లు చేస్తుంటారు. ఇప్పుడు రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటాను 27వతేదీ (రేపు)సోమవారం ఉదయం 11గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు 25వేల టిక్కెట్లు లెక్కన 30రోజులకు ఈ టిక్కెట్లు కోటాను జారీచేయనున్నారు. ఈ దర్శన టిక్కెట్లు అందుకోవడానికి దేశవిదేశాల్లోని భక్తులు ఎదురుచూస్తున్నారు. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు విడుదల చేస్తోంది. రానున్న ఏప్రిల్ నెలకు సంబంధించి భక్తులకు ఈ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతుంది. భక్తులు "ఁతిరుపతి బాలాజీ.ఎపి.జివోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. టిక్కెట్లు అందుకున్న భక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుంటే సాఫీగా, సంతృప్తిగా నాలుగుగంటల్లో ఇష్టదైవాన్ని దర్శించుకునే వీలు కలుగుతుంది.



# ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## -కేంద్రసహాయమంత్రి డాక్టర్ మురుగన్

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయమంత్రి డాక్టర్ మురుగన్ తెలిపారు. కుటుంబసమేతంగా శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఆలయం వద్దకు రాగానే టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.

# వెంకన్న సేవలో అల్లుఅర్జున్ సతీమణి స్నేహారెడ్డి



**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం సినీనటుడు అల్లుఅర్జున్ సతీమణి స్నేహారెడ్డి శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.స్వామివారి తీర్ధ ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు. ఆలయం వెలుపల ఆమెను చూసేందుకు అభిమానులు ఆసక్తిచూపారు.

# ఇంటర్ పరీక్షల్లో ముగ్గురు డిబార్

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త:** శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో స్లిప్పులుతో ఉన్న ముగ్గురు విద్యార్థులను స్పెషల్ స్కాడ్, ఫ్లయింగ్ స్కాడ్ యంఇఒ కె,.తాతబ్బాయిదొర పట్టుకుని డిబార్ చేసినట్లు చీఫ్ సూపరిండెంట్ ఆర్ విజయ్ మోహన్‌రావు తెలిపారు. జనరల్, ఒకేషనల్ కలిపి 350 మంది విద్యార్థులకు 13 మంది గైర్హాజరయ్యారని అన్నారు.

# దేవస్థానంకు 80 శాతం టోల్‌గేట్ నిధులు

## - 8 వేల మందికి నిత్యాన్నదానం పెంపు
## - వేసవిలో భక్తులకు మజ్జిగ పంపిణీ
## - పాలకమండలి తీర్మానం

**కాణిపాకం, మార్చి 25 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు కాణిపాకం గ్రామ పంచాయతీకి సంభందించి టోల్‌గేట్ నిధుల్లో 80 శాతం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని పాలకమండలి తీర్మానించినట్లు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. శనివారం పాలకమండలి ఛైర్మన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆలయ అభివృద్దికి సంభందించి పలు అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. గతంలో గ్రామ పంచాయతీ టోల్‌గేట్‌కు సంభందించి దేవస్థానంకు 40 శాతం గ్రామ పంచాయతీకి 60 శాతం నిధులు అందుతుండేవని ెలిపారు. అయితే గ్రామ పంచాయతీకి సంభందించి పార్కింగ్ స్థలం, వాహనాలు రాకపోకలు సాగించే 100 అడుగుల రోడ్డు దేవస్థానం పరిధిలో వుండడంతో పాటు పార్కింగ్ స్థలంలో పారిశుద ్య నిర్వహణకు పెద్దఎత్తున దేవస్థానం నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కావున గ్రామ పంచాయతీ నిర్వహించే టోల్ గేట్ నిధులలో దేవస్థానంకు 80 శాతం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని పాలకమండలి తీర్మానించినట్లు తెలిపారు. ఈమేరకు ఉన్నతాధికారులతో చర్చించి వచ్చేనెల నుండి ఈపద్దతి అమలయ్యేలా చూడాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. అలాగే మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన పలు అభివృద్ది పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కూడా పాలకమండలిలో తీరా ్మనించినట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు.అలాగే ప్రస్తుతం దేవస్థానం అన్నదాన భవన్‌లో ప్రతి రోజూ సుమారు రెండున్నర వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. అయితే దేవస్థానం సామూహిక కళ్యాణ మండపంలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి మేనెల 1 నుండి 8 వేల మంది భక ్తలకు అన్న ప్రసాద వితరణ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత వేసవి దృష్ట్యా భక్తులకు ఏప్రిల్ 1 నుండి భక్తులకు మజ్జిగ, త్రాగునీరును పంపిణీ చేయాలని తీర్మానించినట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. అలాగే భక్తులకు అందించే ఉచిత ప్రసాదాలను పంపిణీని పెంచుతున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు,సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఉచిత ప్రసాదాలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దేవస్థానంలో వివిధ విభాగాల్లో మంజూరైన పోస్టులను ఇప్పటి వరకు భర్తీ చేయకపోవడంతో ఆలయంలో అభివృద్ది పనులు కుంటుపడుతున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో మంజూరైన పోస్టుల్లో సిబ్బందిని వెంటనే భర్తీ చేసేందుకు కమీషనర్‌ను కోరనున్నట్లు తెలిపారు. దీనితో పాటు ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరిగిన వివిధ టెండర్లను పాలకమండలి అమోదం తెలిపినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు నరసింహులు శెట్టి, మారుతీశ్వరరావు, ప్రతిమ, రామసుబ్బమ్మ, సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి,హేమమాలిని, ఎస్వీ.కృష్ణారెడ్డి,,సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఎక్స్ అఫిసియో సభ్యుడు సోమశేఖర్ గురుకుల్ ,అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.


ఆలయ పాలకమండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలయ ఛైర్మన్, ఈఓలు

# ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## - రాష్ట్ర సహాయక కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు


జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్న వెంకటేశ్వరరావు,తదితరులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 25 ప్రభాతవార్త:** భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) జాతీయ మహాసభలు ఏప్రిల్ 16,17,18 తేదీలలో తిరుపతిలో జరగనున్నాయని, కార్మికులు,విద్యార్థులు,మహిళలు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయక కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ-షాల ప్రభుత్వంలో కార్మిక వర్గంలో తీవ్రమైన దాడులు జరుగుతున్నాయని,ముఖ్యంగా మహిళా కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని మండిపడ్డారు.దీనిని అరికట్టడానికి బదులు కార్మిక వ్యతిరేక,పారిశ్రామిక వేత్తల,కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలను చేస్తూ,నిరంకుశ విధానాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు.అలాగే ఆంధ్రప్రదేశ్ లోనూ ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్రమైన ఆటుపోట్లకు గురవుతోందని వాపోయారు.పెరుగుతున్న నిత్యవసర ధరలతో పెరగని వేతనాలు,సకాలంలో అందని జీతాలతో ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు అవస్థల పాలవుతున్నారని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర ప్రజల కలల సాకారం.. పోలవరం ప్రాజెక్టు... కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేస్తూ ఏలూరుజిల్లా, పోలవరం సమీపంలో నిర్మాణంలో ఉన్న బహుళార్ధ సాధక నీటిపారుదల పథకం. విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈపథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన విషయం విదితమే. అయితే నేటికీ



కూడ ఈ ప్రాజెక్టు కలసాకారం కాలేదంటే.. పోలవరం విషయంలో ఎక్కడ దోషం ఉంది. ఎక్కడ పాపం ఉంది అన్నది ఎవరికీ అర్ధంకావటం లేదు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నారని చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. ఎత్తు తగ్గిస్తే పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్టు కానేకాదు. అదే సమయంలో దీనిపై ఆంధ్రప్రదేశ్ పెట్టుకున్న ఆశలు నెరవేరవు. అస్సలు పోలవరం జీవనాడి కూడ కాదు.

# పోలవరం..'ఎత్తులు..పైఎత్తులు'

**కంచి సురేష్ బాబు**

పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ జీవనాధారంగా ప్రజలు కలలు కంటున్నారు.. సర్ అర్ధర్ కాటన్ భారతదేశపు నదుల అనుసంధానం గురించి ప్రాథమిక సూచనలు చేసినప్పటికీ, 1930-40 కాలం వరకు పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు.. 1941లో మద్రాసు రాష్ట్ర ప్రధానఇంజనీరు, దివాన్ బహుద్దూర్ ఎల్.వెంకటకృష్ణ అయ్యర్, గోదావరి నదిపై పోలవరం వద్ద జలాశయాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు.. 1946-47లో ప్రఖ్యాత ఇంజనీర్ కెఎల్‌రావు ఇచ్చిన నివేదిక భద్రాద్రి రాముని పేరునో రామపాద సాగరం'గా పిలవబడ్డ ప్రాజెక్టు ఇది..

**ప్రాజెక్టు వివరాలు:** 130.0 మీటర్ల గరిష్ట ఎత్తు ఉన్న ఆనకట్ట, ఎడమవైపు విశాఖపట్నం ఒడరేవు వరకు 209 కిమీ. పొడవైన కాలువ, కుడివైపు కృష్ణానది వరకు 200 కి.మీ పొడవైన కాలువ... అటుపైన గుండ్లకమ్మ నది వరకు మరో 143 కి.మ పొడవైన కాలువ. 150 మెగావాట్ల సామర్ధ్యం కలిగిన విద్యుదుత్పత్తి కేంద్రం..

అప్పట్లో రామపాద సాగర్‌గా పిలవబడ్డ ఈ పథకాన్ని ప్రస్తుతం పోలవరం సాగునీటి ప్రాజెక్టు అనే పేరుతో వ్యవహారిస్తున్నారు. పోలవరం జలాశయం,, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు చత్తీస్‌గఢ్, ఒరిస్సాలోకి కూడ విస్తరించి ఉంది.. ఈ పథకం పూర్తయిన తర్వాత విశాఖపట్నం, ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల సాగునీటి అవసరాలే కాక , విశాఖ మహానగరం మంచినీటి అవసరాలు , విశాఖపట్నం చుట్టు పక్కలనున్న తీరప్రాంత పరిశ్రమల పారిశ్రామిక అవసరాలు తీరుస్తుందని అంచనా.. అంతేకాకుండా విద్యుత్ ఉత్పాదన, జలరవాణాలోని ఇబ్బందులను అధిగమించటానికి, చేపల పెంపకానికి దోహదపడనుంది.. ఈ పథకంలో భాగంగా 80 టిఎంసిల గోదావరి నీటిని కృష్ణానదిలోకి మళ్లిస్తారు.. మిగులు జలాలు అధికరంగా ఉన్న నదుల నుంచి నీటికొరత ఉండే నదులకు నీటిని మళ్లించే బృహత్ పథకరో గంగా-కావేరి నదుల అనుసంధానం'లో పోలవరం ఒక భాగమైంది.. ఇక్కడ గోదావరి మిగులు జలాల ఉన్న నది.. కృష్ణానది నీటి కొరత ఉన్న నది.. పశ్చిమ గోదావరి జిల్లాలోని రామాలపేట గ్రామం వద్ద (రాజమండ్రి-కొవ్వూరు రోడ్డు నుంచి 34కి.మీ,దూరం. ధవళేశ్వరంలోని కాటన్ ఆనకట్టకి 42 కి.మీ ఎగువన) నిర్మిస్తున్న ఈ పథకం అంచనాలు విలువ గడచిన లెక్కల ప్రకారం 16,716కోట్లుగా ఉంది.

**నేపథ్యం ఇలా:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయాధారితమైంది.. భారతదేశంలోని సగటు సాగుభూమి 22 శాతంగా ఉంది.. ఉత్తరప్రదేశ్ సాగుభూమి 22శాతంగా ఉంది.. కాగా పంజాబ్ సాగుభూమి 35శాతంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్



సాగుభూమి 14శాతం మాత్రమే.. చాలా తక్కువ కాలువల ద్వారా నీటి లభ్యత ఉన్న కృష్ణా-గోదావరి డెల్టాల్లోని 22 లక్షల ఎకరాల్లోనూ ,నాగార్జునసాగర్ ద్వారా నీటిలభ్యత ఉన్న నల్లగొండ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 20 లక్షల ఎకరాల్లోనే సాగుజరుగుతోంది.గోదావరికి ఎడమవైపు ఉన్న తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలోని మెట్ల ప్రాంతాలు, కుడివైపున్న పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు గోదావరి తప్ప మరో నమ్మకమైన నీటివనరు లేదు.. కాగా వర్షాలు సరిగా కురవని సమయాల్లో కరువుకి గురవుతూ ఉండటం మనం గమనించిందే.. ఈ ప్రాంతాల్లో ప్రవహించే ఏరులు, నదులు పూర్తిగా వర్షాధారాలు అయినందున ఆధారపడిదగినవి కావు. అందువల్ల ఈ ప్రాంతాల్లో సాగుని ఆధారపడదగిన నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించటం ద్వారా పరిరక్షించాల్సి ఉంది.. అది పోలవరం వలన మాత్రమే ఈ అనిశ్చిత పరిస్థితులు, ఈ ప్రాంతాల వెనుకబాటుతనాన్ని పోగొట్టగలదు..

**ఎత్తిపోతల పథకాలు:** పోలవరం పూర్తికావటానికి చాలా కాలం పట్టనుంది.. అందుకే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో పట్టిసీమ, పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాలను చేపట్టింది..పట్టిసీమ ఎత్తిపోతల పథకం,పోలవరం మండలంలోని పట్టిసీమ వద్ద పోలవరం కుడికాలువకు నీరు తరలించటానికి నిర్మించారు. 2015లో దీని నిర్మాణం రూ.1299 కోట్ల ఖర్చుతో పూర్తయింది.. రూ.1,638 కోట్ల అంచనా వ్యయంతో పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం 2017 ఆగస్టులో తొలివిడత పూర్త యింది.. దీన్ని ద్వారా ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఏలేరు జలాశయానికి తరలించనున్నారు.

**జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు :** పోలవరం ప్రాజెక్టును 2014లోనే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. 2017 జనవరినాటికి పోల వరంపై రూ.8,898 కోట్లు ఖర్చుపెట్టారు. జాతీయప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత 2014 నుంచి 2017 వరకు ఖర్చుపెట్టిన నిధులు రూ.3,349.70కోట్లుగా లెక్కలు చెబుతున్నాయి.. కాగా 2014 మార్చి నుంచి 2017 జనవరి నాటికి పోలవరం అథారిటీ ద్వారా కేంద్రం ఇచ్చిన నిధులు పరిశీలిస్తే రూ, 2,918.54 కోట్లుగా ఉంది.. పోలవరం నిర్మాణానికి అయ్యే నిధులను నాబార్డు కేంద్రానికి రుణంగా ఇవ్వనుంది.. కాగా వీటిని పోలవరం ప్రాజెక్టు అథారిటీ ద్వారానే ఖర్చుచేస్తున్నారు. 2014 జనవరి 1 నాటి అంచనాల ప్రకారమే ప్రాజెక్టు వ్యయాన్ని పూర్తిగా భరిస్తామని కేంద్రం ప్రకటించింది.. అయితే ఈ అంచనాల కంటే అదనంగా ఖర్చు అయితే దాన్ని రాష్ట్రమే భరించాల్సి ఉందనే సంగతి తెలిసిందే.

**ఇపుడేం జరుగుతుందంటే..?:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.. పోలవరం ప్రాజెక్టు నీటినిల్వపై లోక్‌సభలో జలశక్తి శాఖ ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చింది.. పోలవరం ఎత్తు ప్రస్తుతానికి 41.14 మీటర్లకే పరిమితం అని తేల్చింది.. తొలి దశలో 41.15 మీటర్ల మేరకు పోలవరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయనున్నట్టు పేర్కొంది.. కాగా తొలిదశ సహాయ, పునరావాసం అంతవరకే అని జలశక్తి శాఖ తేల్చిచెప్పేసింది.. ఇదిలా ఉండగా తాజా పార్లమెంట్ సమావేశాల్లో వైకాపా ఎంపి సత్యవతి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయమంత్రి ప్రహ్లద్ సింగ్ పటేల్ లిఃతపూర్వక సమాచారంతో వివరాలు వెల్లడిం చారు..తొలిదశ సహాయ, పునరావాసం 2023 మార్చినాటికే పూర్తికావాల్సి ఉందని పేర్కొన్నారు..

**ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యంపై కేంద్రం కీలక ప్రకటన**

తొలిదశలో 20,946 నిర్వాసిత కుటుంబాలకే సహాయ, పున రావాసం ఖారారైనట్టు వెల్లడించింది.. ఇప్పటి వరకు కేవలం 11,677 నిర్వాసిత కుటుంబాలకే సహాయ, పునరావాసం కల్పించినట్టు పేర్కొంది. సహాయ, పునరా వాసం మార్చి నాటికే పూర్తికావాల్సి ఉన్నా అందులో కూడ జాప్యం జరినట్టు తెల్చిచెప్పింది.

**ప్రస్తుతానికి 41.15మీటర్ల ఎత్తుకే పరిమితి: ఏపి సిఎం జగన్ :** పోలవరం విషయానికొస్తే ప్రస్తుతం దాని ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం చేసినట్టు ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో పేర్కొ న్నారు.. ఇది తొలిదశ మాత్రమే అని స్పష్టం చేశారు. ఇక పోలవ రం పూర్తిగా 45.7 మీటర్ల వెడల్పు వరకూ కడతామని సిఎం జగన్ పేర్కొన్నారు.. ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని అన్నారు. పోలవరంలో ప్రవహించే ప్రతినీటిబొట్టు వైఎస్సార్ పేరుతోనే ఉంటుందని ఆయన కష్టం ఆయన కలల ఫలితమే పోలవరం ప్రాజెక్టు అంటూ సిఎంజగన్ పేర్కొన్నారు. పోలవరం విషయంలో చంద్రబాబు అబద్ధాలు తప్పా చేసిందేమీ లేదని ఏపి సిఎం జగన్ దుయ్యబట్టారు..



**తెలుగుదేశం సహా విపక్షాల ధ్వజం:** ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టు విషయంలో ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు అంటే కేంద్రం నిధులు ఇస్తే తప్ప కుదిరేది కాదు.. ఏపి సర్కార్ అది పెట్టుకోవటం అసాధ్యం,,, పోలవరం పునరావాసం ఖర్చుని తగ్గించుకోవాలంటే ఎత్తుని తగ్గించటమే మార్గం అని భావిస్తే,, మాత్రం 41.14 మీటర్ల వద్దనే ఈ ప్రాజెక్టు ఆగిపోతుంది.. దీని మీదనే తెలుగుదేశం సహా విపక్షాలు అంతా ధ్వజమెత్తుతున్నాయి. చూడబోతే ఏపి అసెంబ్లీలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిందీ,, కేంద్రం చెప్పింది ఒక్కటిలాగే అన్పిస్తోంది. నిత్యం ఇది తొలి దశ మాత్రమే అంటున్నారు.. కానీ మలిదశ ఉంటే అది 45.7 మీటర్ల ఎత్తు రియల్ డిజైన్ ప్రకారం పూర్తిచేస్తేనే పోలవరంకు సార్ధకత ఉంటుందని అంటున్నారు. ఏదెలా ఉన్నా పోలవరంచుట్టూ ఎత్తులు పైఎత్తులు అల్లుకుపోతున్నాయి. అంతిమంగా ఇం దులో నిజమెంతో జరిగేది అనే ప్రశ్న తల్లెత్తుతోంది..అసలు పోలవరం ఎత్తు విషయంలో ఎత్తులు, పల్లాలు, వ్యూహాలు ఎవరిని అన్నది తెలియాలంటే కొన్నాళ్లు వేచిచూడాల్సిందే మరి. ●

# చిక్కడు.. దొరకడు!

పంజాబ్

**ఎ.వి.వి ప్రసాద్**

దేశంలోని పోలీసులను, నిఘా విభాగం అధికారులను నిద్రపోనివ్వకుండా ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్న వ్యక్తి ఇప్పుడు ఒకడున్నాడు. మూడు పదుల వయసు దాటకుండానే అనేక రాష్ట్రాల అధికార యంత్రాంగాన్ని ముప్పుతిప్పలు పెడుతున్నాడు. వారం రోజులుగా అతడొక సంచలన వార్త. సిక్కులను సార్వభౌమాధికార దేశం కావాలన్న ఖలిస్థానీ జెండాను చేతపట్టుకొని, ఆ ముసుగులో ప్రజలను భయభ్రాంతులను చేస్తూ 'ఉగ్రముద్ర' వేయించుకున్నాడు. నెల రోజుల క్రితం అమృత్‌సర్‌లో ఓ పోలీసు స్టేషన్‌పై అతడి బృందం దాడి చేసినప్పటి నుంచి వార్తల్లోకి ఎక్కువగా వస్తున్నాడు. అతడి కోసం గాలింపు కూడా ఉధృతమైంది. చిక్కినట్లే చిక్కి తప్పించుకొంటున్నాడు. అతడు చేసిన హెచ్చరికలు అందరిలో గుబులు పుట్టిస్తున్నాయి.ఏక్షణాన ఎక్కడ, ఎవరిపై దాడులు జరుపుతాడో అనేభయం అందరిలో పెరిగిపోతోంది. ముఖ్యంగా రాకీయ నాయకులు గుండెలు భద్రంగా పట్టుకొని తిరుగుతున్నారు. ఒకవర్గం రాజకీయ నాయకులు, అధికారులు అతడి పేరు చెప్తేనే హడలిపోతున్నారు. అతడే అమృత్‌పాల్ సింగ్. ఇప్పుడు పంజాబ్‌లో మళ్లీ పెరుగుతున్న వేర్పాటువాదానికి అతడే కేంద్రబిందువు. 'వారిస్ దే పంజాబ్' (పంజాబ్ వారసులం) అనే వేర్పాటువాద సంస్థను స్థాపించి, ఆ సంస్థ మాటున ప్రత్యేక వాదంతో అమృత్‌పాల్ గత కొంతకాలంగా చెలరేగుతున్నాడు.అతడి పేరు,అతడి కదలికలు,అతడి వ్యవహారాన్ని బట్టి పంజాబీగానే అనుకోవాలి. కానీ అతడి మూలాలు పాకిస్థాన్‌లో ఉన్నాయని కూడా వినిపిస్తోంది. నటుడు, ఖలిస్థాన్ ఉద్యమానికి బహిరంగ మద్దతు ప్రకటించిన సందీప్‌సింగ్ సిద్ధూ స్థాపించిన 'వారిస్ పంజాబ్ దే'కు ప్రస్తుతం అమృత్‌పాల్ నాయకత్వం వహిస్తున్నాడు. అచ్చం భింద్రన్‌వాలే తరహాలో వేషం వేసుకొని 40యేళ్ల క్రితం నాటి వేర్పాటు వాదాన్ని మళ్లీ రగిలిస్తూ ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తున్నాడు. పాకిస్థాన్ ఐఎస్ఐ నుంచి, కొన్ని పాశ్చాత్య దేశాల్లోని ఉగ్రసంస్థల నుంచికూడా అతడికి మద్దతు లభిస్తున్నట్లుగా తెలుస్తోంది. దుబాయ్‌లోని తమ బంధువుల ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో చాలా కాలం ట్రక్కు డ్రైవర్‌గా పనిచేసిన అమృత్‌పాల్ హఠాత్తుగా ఉగ్రరూపం దాల్చడమే అందరిని ఆశ్చర్యపరుస్తోంది. అక్కడి నుండి భారత్‌కు తిరిగిరాగానే ఖలిస్థాన్ ఉగ్రవాదిగా మారిపోయాడు. పోలీసు స్టేషన్లపై దాడులు జరుపుతూ తుపాకులు, తూటాలు పోగుచేసి ఓ పెద్ద మిత్రబృందాన్ని తయారు చేసుకొని వారి సాయంతో చెలరేగిపోతున్నట్లుగా చెబుతున్నారు.1984లోఅమృత్‌సర్ స్వర్ణాలయంలో జరిగిన ఆపరేషన్ బ్లూస్టార్ అందరికి గుర్తుండే ఉంటుంది. ఖలిస్థానీఉగ్రనేత భింద్రన్‌వాలేను అక్కడే హతమార్చారు.ఆతర్వాత నాటి ప్రధాని ఇందిర, పంజాబ్ సిఎంబియాంత్ సింగ్‌లకు ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడిందో,ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు కూడా అదే గతిపడుతుందంటూ అమృత్‌పాల్ ఇటీవల ఒకహెచ్చరిక చేయడంతో అధికారయంత్రాంగ మంతా అప్రమత్తమైంది. నిజంగానే అతడినుంచి ఏదో ప్రమాదం ముంచుకురావచ్చని మొత్తం నిఘా విభాగాన్నంతటిని గాలింపులోకి దించారు. గతవారం పంజాబ్‌లో అతడు దొరికినట్లేదొరికి తప్పించుకొనడంతో ఇప్పుడు మరింతగా అందరూ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పంజాబ్‌లో 80వేలమంది పోలీసులున్నా అమృత్ పాల్‌ను పట్టుకోలేకపోవడం నిఘావర్గాల వైఫల్యమేనని పంజాబ్,హర్యానా హైకోర్టు రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలు కూడా ఆలోచింపతగినవే. ఎంతో పకడ్బందీగా ప్రణాళిక రూపొందించినా నిందితుడు తప్పించుకోవడంపై కోర్టుఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టువ్యాఖ్యల నేపథ్యంలో చూస్తే అతడు తప్పించుకొనడం వెనుక రాజకీయం ఉన్నదా? అనే అనుమానం కూడా కలుగుతుంది. ఎందుకంటే పోలీసులు లేదా నిఘా అధికారులు నిజంగా తలచుకొంటే భింద్రన్‌వాలే వంటి వారినే మట్టుపెట్టగలరు.అఫ్జల్‌గురు వంటివారినిసైతం పట్టుకోగలరు. కానీ వారి ప్రయత్నాలపై రాజకీయ నీడపడితే ఓ చిన్న దొంగకూడా వారికి దొరకకుండా తిరుగుతాడు. అంటే వారే చూసీచూడనట్టు వదిలేస్తారని అర్థం. అమృత్‌పాల్ ఏకోవ లోకి వస్తాడో తేలవలసిఉంది.ఆయుధాలతో ఉన్న పోలీసులు ఓ కత్తితప్ప ఇతర మారణాయుధాలు లేని అమృత్‌పాల్‌ను ఎలా పట్టుకోలేకపోయారనే ప్రశ్నకు సమాధానం లభించవలసిఉంది. నిందితుడు తప్పించుకోడానికి సహకరించిన ఓ నలుగురిని అరెస్టు చేయగలిగారట. ఇది మరింత చోద్యం.ఆ నలుగురు అమృత్‌పాల్‌కు సహకరించిన వారే అనడానికి ఏ ఆధారాల్లేవు.ఏవో కొన్ని అరెస్టులు జరపాలి గనుక జరిపినట్లు ఉందిగానీ పోలీసులు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లుగా మాత్రం కనిపించదు.అతడు గత ఆదివారం కురుక్షేత్ర ప్రాంతంలో ఒక మహిళతో పాటు ఉన్నట్లుగా కనుగొన్నామని పోలీసులు అంటున్నారుగానీ ఎందుకు పట్టుకోలేకపోయారన్నది మాత్రం చెప్పడంలేదు. అతడికి చాలామంది మహిళలతో సంబంధాలున్నట్లుగా కూడా చెబుతున్నారు. వారందరు కూడా ఖలిస్థాన్ సానుభూతి పరులేకావచ్చు.ఆతర్వాత అతడు ఉత్తరాఖండ్‌లో కనిపించినట్లుగా వార్తలు వచ్చాయి. అక్కడ కనిపించాడు, ఇక్కడ కనిపించాడు అనేవారేగాని, అతడిని పట్టుకొన్నామని మాత్రం ఒక్కరూ చెప్పలేకపోతున్నారు. అమృత్‌పాల్ వార్తలు వెలువడుతున్నప్పటి నుంచి లండన్, మరికొన్ని చోట్ల కూడా ఖలిస్థాన్ మద్దతుదారుల ఆందోళనలు పెరిగిపోయాయి. ఇది పంజాబ్ విషయమనుకొని వదిలేయకుండా అన్ని రాష్ట్రాల నిఘా విభాగాలు, పోలీసులు పకడ్బందీగా వలపన్నితేనే అతడు దొరుకుతాడు. అతడిని పట్టుకొనడంలో ఆలస్యం చేస్తే అది చాలా ప్రమాదకరమనే చెప్పాలి. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అతడికి మద్దతుదారులు ఏర్పడుతున్నారు. ప్రభుత్వాలు మెలకువతో వ్యవహరించాల్సి ఉంది. ●



అమృత్‌పాల్ సింగ్

# ఆమె అక్రమాస్తులు వేలకోట్లు!

ఉజ్బెకిస్థాన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ఈమె పేరు ఇపుడు ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారుతోంది. ఒక నియంత కూతురు అయిన ఆమె రెండువేల కోట్ల ఆస్తులను కూడబెట్టారంటే రాజకీయ అధిపతులతోపాటు ప్రపంచ దిగ్గజాలు సైతం నోరెళ్లబెడుతున్నారు. రష్యా కూటమి విచ్ఛిన్నం తర్వాత స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన ఉజ్బెకిస్థాన్‌ను మూడుదశాబ్దాలపాటు పాలించిన ఇస్లామ్ కరిమోవ్ కుమార్తె గురించే ఈ ఆసక్తికరమైన చర్చ అంతా. ఇస్లామ్‌కరిమోవ్ తన అధికార పరిరక్షణ కోసం అత్యంత నియంతృత్వ పోకడలను అనుసరించారని ఉజ్బెక్ ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటారు. 1989 నుంచి 2016 వరకూ ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడుగా ఉన్న ఇస్లామ్‌కరిమోవ్ తన పాలనలో పాత రష్యా విధా నాలంటే పడిచచ్చేవారని వినికిడి. అంతేకాకుండా కెజిబి తరహాలోనే ఆయన ఇంటెలిజెన్స్ వ్యవస్థను కూడా నడిపారు. వేలాదిగా రాజకీయ ప్రత్యర్థులను జైళ్లపాలు చేసారు. తనపై విమర్శ అనేది కనపడకుండా మీడియాను సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్న కరిమోవ్ ఆధునిక నియంతగానే పేరుపడ్డారు. ఇపుడు ఆయన కుమార్తె గుల్నారా కరిమోవా పేరు ఎక్కడచూసినా ధ్వనిస్తోంది. పైగా లండన్‌నుంచి హాంకాంగ్ వరకూ రెండువేల కోట్లకు పైగా ఆస్తులను అక్రమ మార్గాల్లో కూడబెట్టిందని లంచం అవినీతితో కూడబెట్టిన సొమ్ముతో ఇల్లు, ఒక ప్రైవేటు జెట్ కూడా కొనుగోలు చేసిందని ఫ్రీడమ్‌ఫర్ యూరేసియా అధ్యయన నివేదిక వెలువరించింది. వాస్తవానికి ఇస్లామ్ కరిమోవా అధ్యక్షుడుగా ఉన్నపుడు గుల్నారా ఒక జ్యూయెలరీ కంపెనీని నడిపింది. స్పెయిన్ అంబాసిడర్‌గా కూడా పనిచేసి గూగూషా అనే పాప్ విడియోల్లో సింగర్‌గా కూడా పనిచేసింది. 2014నుంచి ఆమె బాహ్యప్రపంచంలో కనిపించలేదు. ఆమె తండ్రి అధికారంలో ఉన్నపుడే అవినీతి ఆరోపణలపై నిర్బంధం కూడా చవి చూసింది. గృహనిర్బంధం నిబంధనలు ఉల్లంఘించం దని గుల్నారాను జైలుకు పంపించారు. తదనంతరం ఆమెపై జరిపిన దర్యాప్తుల్లో భారీ సంపద విలువలు వెలుగులోకి వచ్చాయి. రష్యా, బ్రిటన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో పాటు 12 దేశాల్లో బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 8241 కోట్లకుపైగా ఆస్తులు కొల్లగొట్టినవారిలో గుల్నారా కూడా పాలు పంచుకున్నట్లు యూరేసియా నివేదికలు చెపుతున్నాయి. అవినీతి ఆస్తుల్లో కొంతమేర అమ్మేసిన కరిమోవా ఇప్పటికీ యుకె, స్విట్జర్లాండ్, దుబాయ్, హాంకాంగ్ వంటి దేశాల్లో ఈ నిధులతోనే 14కిపైగా ఆస్తులు కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్క లండన్‌లోనే 501 కోట్ల విలువైన ఆస్తులు ఆమె కూడబెట్టింది. బల్గ్రేవియా, మైఫెయిర్ వంటి ప్రాంతాల్లోని ఆస్తులకు సమస్యలు వస్తాయని తెలిసి ముందే అమ్మేసుకుంది. ఆతర్వాతనే సీరియస్‌ఫ్రాడ్ అధికారులు కొన్ని ఆస్తులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా కరిమోవా ప్రియుడు రుస్తుమ్ మదుమరోవ్ పేరిట ఒక జెట్‌ను కూడా కొనుగోలు చేసిందని సమాచారం. అక్రమాస్తులు కొనుగోలు కోసం కరిమోవా ప్రమాదకరమైన వ్యూహాలను కూడా అనుసరించినట్లు ఫ్రీడమ్‌ఫర్ యూరేసియా సంస్థ ఉటంకించింది. 2017 వరకూ ఆమెపై ఎలాంటి దర్యాప్తులు లేక పోయినా కొన్ని దేశాలు మాత్రం కరిమోవా బ్యాంకు ఖాతాలు, ఆస్తులను స్తంభింపచేసాయి. నియంతపాలనలో ఒక కుమార్తె ఈస్థాయిలో సంపాదించిందంటే ఇపుడు ఇంకెంత మేరకు ఆస్తులను కూడబెట్టిందన్నది ఇపుడు ఉజ్బెక్‌తోపాటు ఇతర దేశాల్లోను ఆసక్తిగా మారింది. గుల్నారా తన తండ్రి హయాంలో స్పెయిన్ రాయబారిగా పనిచేయడంతోపాటు ఐక్యరాజ్యసమితిలో ఉజ్బెకిస్థాన్ తరపున శాశ్వతరాయబారిగా కూడా పని చేసారు. తండ్రి హయాంలోనే ఆమె అత్యంత శక్తివంతమైన నేతగా ఎదిగింది. తన వాణిజ్యసామ్రాజ్యం విస్తరించడంతోపాటు కుటుంబ లావాదేవీల్లోను ఆమెదే పైచేయిగా సాగింది. అయితే 2013 నుంచి ఆమె తండ్రితో విభేదాలు తీవ్రస్థాయికి రావడంతో ఆమె క్రమేపీ పట్టుకోల్పోతూ వచ్చింది. 2014నుంచి ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌లో గృహనిర్బంధంలో గడిపింది. మనీలాండరింగ్ పరంగా స్విస్ ప్రాసిక్యూషన్ కూడా ఆమెపై నడిచింది. కరిమోవాతో ఎలాంటి లావాదేవీలు జరపకూడదని అమెరికా ట్రెజరీ బ్యాన్ విధించింది. తర్వాత పదేళ్లపాటు జైలుశిక్ష పడితే ఆ తర్వాత ఐదేళ్ల గృహనిర్బంధంగా మారింది. అయితే నిబంధనలు ఉల్లంఘించిందని మరోసారి ఆమెను జైలుకు తరలించారు. అఫ్ఘానీ ఉజ్బెక్ సంతతికి చెందిన అమెరికా వానయపారి మన్సూర్ మఖ్సూదిని వివాహం చేసుకుంది. 2001తర్వాత మక్సూదితో వేరుపడిన గుల్నారా తాను సొంతంగానే తన సామ్రాజ్యాన్ని చూసుకోసాగింది. రానురానను దర్యాప్తులు ముమ్మరం అయి గృహనిర్బంధం నుంచి జైలుకు తరలినపుడే స్లోపాయిజన్ ఇచ్చి అంతం చేసారన్న ఆరోపణలు కూడా వెల్లువ్డాయి. 2016 నవంబరు ఐదో తేదీ కరిమోవా విషప్రభావంతో చనిపోయినట్లు మధ్య ఆసియా న్యూస్‌పోర్టల్ సెంటర్‌వన్ ప్రకటించింది. అంతేకాకుండా ఆమెను తాష్కెంట్‌లోని ఒక మైనర్ సిమెటరీలో సమాధి చేసినట్లు కూడా ఉటంకించింది. ఆశ్చర్యం ఏమిటంటే ఆమె మరణవార్తను కుటుంబ సభ్యులు నిర్ధారించలేదు. అలాగని ఆమె ఎక్కడ ఉంటున్నదన్న ఆధారాలు వారు చెప్పలేకపోతున్నారు. ఏది ఏమైనా ఒక నియంత కుమార్తె తన సామ్రాజ్య విస్తరణను వందలకోట్ల డాలర్లతో విస్తరించిందంటే నియంతపోకడలున్న దేశాల్లో వారసులు ఇంకెంత విస్తరణ కాంక్షతో ఉన్నారో అన్న సందేహాలు మరింతగా వ్యక్తం అవుతున్నాయి. వేలకోట్లు ఆర్జించినా చివరకు ఎక్కడో అనామకంగా చరిత్ర పుటల్లో వీరు కలుస్తారనడానికి గుల్నారా కరిమోవా ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు. ●



గుల్నారా కరిమోవా

# నూతన విద్యావిధానంతో సమ్మిళిత విద్య సాధ్యమేనా?

**మల్లాడి శ్రీనగేష్**

కేంద్రప్రభుత్వం ఆమోదించిన నూతన విద్యావిధానం దేశంలో ప్రాథమిక విద్యాస్థాయి నుండి అనుసరించాల్సిన వివిధ వ్యూహాలు మొదలుకొనిఉన్నతస్థాయి విద్య, సాంకేతికత, వృత్తివిద్య, గ్రామీణ, పట్టణస్థాయి విధివిధానాలను మేళవించి 1986లో రూపొందించిన విద్యావిధానానికి ఒక కొత్తరూపు, ఒక ఒరవడిని దిద్దడానికి రచించబడింది. ఈ విద్యావిధానం నిజమైన స్ఫూర్తితో రూపుదాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమేకాక ఉన్నతవిద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యాలక్ష్యాలను సాధించడానికి తద్వారా దేశం సమ్మిళిత విద్యాచట్రంలో వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అందరికీ నాణ్యమైన, సమాన విద్యాసామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. అంతేకాక ప్రభుత్వం విద్యార్థి తన మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కలిగించడం అంటే విద్యార్థి ప్రాథమిక, ఉన్నత విద్యవరకు తాను మాతృభాషలో చదువుకొనే అవకాశం ఏర్పరచింది. ఆంగ్లం లేదా స్థానికభాషలోనే చదవాలనే నిబంధన లేకుండా ఆయా రాష్ట్రాల భాషా బోధనలో తన నిర్ణయం తీసుకోవచ్చు. ఈ ప్రతిపాదనలన్నీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి, బాలలకు చదువుతోపాటు మనోబలాన్ని అందించడానికి చక్కటి వెసులుబాటు కలిగిస్తుంది. దీనికి తోడు విద్యార్థికి పటిష్టమైన పునాది ఏర్పరచడానికి ప్రాథమిక స్థాయిలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రాథమికపాఠశాలల్లో 2026-27వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరే నాటికి అవగాహనతో చదవడం,రాయడం, గణిత సామర్థ్యాలు సాధించడం తద్వారా ఎలిమెంటరీ స్థాయికి విద్యార్థి చేరేనాటికి ప్రతి విద్యార్థి తమ తరగతి స్థాయి విద్యాసామర్థ్యాలు సాధించడం, తదనుగుణంగా ఉపాధ్యాయులను అన్ని స్థాయిల్లోనూ తగిన నైపుణ్యాలతో సంసిద్ధం చేయడం సమ్మిళిత విద్యాలక్ష్య సాధనలో నూతన విద్యావిధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు. ఈ ప్రక్రియలో పాఠశాలలు,తమపాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి నేపథ్యాన్ని, పరిగణనలోకి తీసుకోవడం, అనువైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, తరగతిని చైల్డ్ ఫ్రెండ్లీ తరహాగా తీర్చిదిద్దడం, భారంలేని విద్యను అందించడం ద్వారా జాతీయ విద్యా చట్రం (నేషనల్ కరికులం ఫ్రేంవర్క్) ప్రధాన సూత్రాన్ని కూడా బోధనా విధానంలో తు.చ తప్పక పాటించడమే ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. ఈ కీలకాంశాలను పాఠశాల యాజమాన్యాలు గ్రహించాలని,అందుకు విద్యావ్యవస్థలో ఉన్నవివిధ విభాగాలు ఉమ్మడిగా అకడమిక్ అభ్యున్నతికి కృషి చేయాలని నూతన విద్యా విధానం సమ్మిళిత విద్యాసాధనకు ఈ విషయాలను ఓ ప్రధాన భూమికగా నిర్వచించింది. ఇక సమ్మిళిత విద్యా లక్ష్యాలను పరిశీలిస్తే పిల్లల సామర్థ్యాల, వారు నేర్చుకొనే నేపథ్యంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిపాఠశాల యాజమాన్యం తప్పక పరిగణనలోకి తీసుకోవాలి.అనగా సమ్మిళిత విద్య అనగానే ఒక దివ్యంగులైన విద్యార్థులే కాకుండా పాఠశాలకు వచ్చే వివిధ ఆర్థిక,సాంఘిక, సామాజిక నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను తద్వారా పాఠశాల లేదా ఉపాధ్యాయుడు అనుసరించాల్సిన వ్యూహాలను తప్పక పరిగణనలోనికి తీసుకోవాలి. తద్వారానే సమ్మిళిత విద్యాలక్ష్యాలను సాధించడం సాధ్యమవుతుంది. సమ్మిళిత విద్య అంటే సమాజంలో ఉండే పిల్లలందరినీ ఒకే గొడుగు కింద ఉన్న పాఠశాలలో చేర్చినాణ్యమైన, సమాన విద్యను అందించడం. పాఠశాలలో చేరిన విద్యార్థులందరికి సమాన స్థాయిలో అనగా కుల,వర్గ, మత, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద, గ్రామ,పట్టణ, సామాజిక వ్యత్యాసం, దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడమేనని అందరూ గ్రహించాలి. ఈ దిశగా అన్ని పాఠశాలలు, తగిన వ్యూహాలను రచించడం అందుకు ఉపాధ్యాయులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడం పాఠశాల యాజమాన్య ప్రధాన పాత్రగా గ్రహించాలి. ఈ విషయాలను పరిగణనలోనికి తీసుకొని పరిశీలిస్తే ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం సుమారు 120 మిలియన్ల మందిపిల్లలు ప్రాథమిక పాఠశాలల్లో నమోదు కాలేదు. సుమారు 30 మిలియన్ల మంది విద్యార్థులు బడిబయట ఉన్నట్లు గణాంకాలు తెలియపరుస్తున్నాయి. వీరిలో ఎక్కువ శాతంమంది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారు బాలికలు, దివ్యాంగ పిల్లలున్నారు. అనగా గ్రామీణ ప్రాంతాలలో వలస అధికంగా ఉన్న పట్టణీకరణలో పనికోసం తమ పిల్లలను చిన్న పిల్లలకు సంరక్షకులుగా వ్యవహరిస్తున్న పిల్లలు ఎక్కువ శాతం బడిబయట ఉన్నట్లు తెలుస్తున్నది. మరొకవైపు భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారిని వయసు,తరగతి వారీ విద్యాసామర్థ్యాలవైపు నడిపించడం మరొకసవాలు. వాస్తవాలను పరిశీలిస్తే, పిల్లల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించడానికి కావలసిన తరగతి వ్యూహాల రచన కొరవడడం, ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో లేకపోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు మాటకన్నా సిలబస్ ఆధారిత బోధన, మంచి ప్రగతి కనబరిచే విద్యార్థులు నిర్లక్ష్యం చేయబడతారని సామర్థ్యాలల్లో వెనుకబడిన విద్యార్థుల ప్రగతి కోసం ప్రత్యేకదృష్టి సారించకపోవడం,అందుకు తగిన సమయం లేకపోవడం వంటి వివిధ కారణాలు చదువులో వెనుకబడిన విద్యార్థి తన వెనుకబాటుతనంతో పై తరగతులకు చేరే నాటికి ఫలితాలు సాధించలేక ఎంతో న్యూనతా భావాలకు గురికావడం జరుగుతోంది.తద్వారా పాఠశాలపట్ల నిర్లక్ష్యం,బడి మానేయడం వంటి అనేక సందర్భాలు తరచూ కనబడే వాస్తవాలే. వాస్తవానికి అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులు తరగతిలో తక్కువ మంది ఉన్నప్పటికీ వారిని అందరితోనూ సమానంగా అభ్యసనవైపు నడిపించడానికి పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తమ బోధనా ప్రక్రియలో మెరుగైన వ్యూహాలను అలవరచుకోవాలి. ఈ మధ్యకాలంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం సేవ్ ద చిల్డ్రన్, సిప్స్ సంస్థల భాగస్వామ్యంతో కొత్తగా రూపొందించిన లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమంలో కొన్ని ముఖ్యమైన వ్యూహాలను అనగా విద్యార్థుల అభ్యసనను పెంచడానికి, తగిన సామర్థ్యాలను పునఃప్రతిష్టించడానికి కొత్త పంథాలను సూచించారు. పాఠ్య బోధనతోపాటు విద్యార్థులకు ప్రాక్టీస్‌వైపు ఎక్కువ సమయాన్ని కేటాయించడం సబ్జెక్టు బోధన అంటే ప్రతిసబ్జెక్టులోనూ విద్యాసామర్థ్యాలు సాధించడానికి మూలమైన భాషా ప్రతిభను గ్రహించడం, భాషలో పటిష్టత గడించేలా విద్యార్థులను తయారు చేయడం అనగా చదవడం, రాయడం చదివిన పాఠ్యభాగాలను అర్థం చేసుకోవడం వంటి కీలకాంశాలను ప్రధానంగా గ్రహించాల్సిన అవశ్యకతల ఆధారంగా లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమం రూపొందించబడిందని చెప్పవచ్చు. ఈ విషయాలు పూర్తిగా పరిశీలిస్తే సిలబస్ పూర్తి చేయడం కన్నా నిర్ణీత సమయంలో విద్యార్థులందరూ అభ్యసనలో సహ పంక్తిలో ఉండేలా పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలి. ప్రణాళికలు రూపొందించాలి. అంతేకాక ఉపాధ్యాయుల పాఠ్యబోధనా ప్రణాళిక తరగతి గదిలో ఉన్న విద్యార్థుల వ్యక్తిగత ప్రొఫైల్ ఆధారంగా రూపొందించబడాలి.అందుకు తోడ్పడు బోధనా పరికరాలను ఉపాధ్యాయులు ముందుగానే రూపొందించుకోవాలి. దీనికి పాఠశాల యాజమాన్యం ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులుతప్పక అకాడమిక్ నాయకత్వం కలిగిఉండాలనేది వాస్తవం. అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలతోపాటు అకాడమిక్ పరంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కలిసిమెలిసి తమపాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ సమస్యలే ఎప్పటికీ పునరావృతం అయితే పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులు తరగతి వారీ లేదా వయసు వారీ విద్యాసామర్థ్యాలు సాధించలేకపోవడం అనేది ఒకసవాలు అయితే సమ్మిళిత విద్యా ఎజెండాలో బడుల్లో చేరిన, చేరుతున్న వివిధ నేపథ్యాలతో ఉన్న విద్యార్థుల ప్రగతి, వారిఅభ్యసన వంటివిషయాలు మరీ కీలకం. ఇటువంటి క్లిష్టతరమైన అంశాలపై ప్రభుత్వం,పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టిపెట్టాలి. అంతేకాక, సమ్మిళిత విద్యలో అందరూ మరిన్ని కోణాలవైపు దృష్టిసారించాలన్నది ప్రధానాంశం.ప్రత్యేకించి ప్రభుత్వపాఠశాలలకు వచ్చేపిల్లలు సాధారణంగా వివిధ నేపథ్యాల నుండి హాజరవుతారు.భాష,సంస్కృతి, వివిధస్థాయి కుటుంబాలు అనగా నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన, ఆర్థికంగా వెనుకబడి పిల్లల చదువుపట్ల అంతగా శ్రద్ధ కనపరచని తల్లిదండ్రుల బిడ్డలు ప్రభుత్వపాఠశాలలకు హాజరవుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఈవిధంగా పిల్లల చదువు బాధ్యత పాఠశాలపైనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని నూతన విద్యావిధానం 2020సమ్మిళిత విద్యావ్యూహాల్లో అందరికీ నాణ్యమైన విద్యనందించడానికి ప్రత్యేకఎడ్యుకేషనల్ జోన్లను ఏర్పాటుతోపాటు బాలికావిద్యను బలోపేతం చేసుకోవడానికి ఒక ప్రత్యేక నిధి ఏర్పాటుకు కూడా ప్రతిపాదించింది. ఈ అదనపు సౌకర్యం వలన ఎక్కువ మంది పిల్లలు లాభపడే సువర్ణావకాశం నూతన విద్యావిధానం ద్వారా లభించబోతుందని చెప్పవచ్చు. ●



## డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబనలో భాగం "వైయస్సార్ ఆసరా" పథకం

• ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం, మార్చి 25 (ప్రభాతవార్త) : డ్వాక్రా మహిళలు స్వావలంబన సాధించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని తీసుకువచ్చారని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్

6 లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## రాహుల్ గాంధీపై అనర్హత వేటు పార్లమెంట్ చరిత్రలో అప్రతిష్ఠ సంఘటన

- దేశ సంపదను అదాని అంబానీలకు దోచిపెడుతున్న ప్రధానమంత్రి మోడీ
- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధానాల వల్లే పట్ట భద్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ ఓటమి
- మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్

6 లో..

## బీసీలకు న్యాయం చేసి జగన్

# చరిత్ర సృష్టించారు

రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



రాజమహేంద్రవరం, మార్చి 25, ప్రభాతవార్త బ్యూరో :

**దేశంలో 36 రాజకీయ పార్టీలుండగా ఒక్క పార్టీ కూడా పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టలేదని, ఒకే ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ బిల్లు పెట్టి చరిత్ర సృష్టించిందన్నారు. దీనికి మద్దతుగా కూడగట్టితే 14 పార్టీలు మద్దతునిచ్చాయని కృష్ణయ్య అన్నారు. దేశంలో ఏపార్టీ నాయకుడు, ఏపార్టీ బీసీల పట్లా సానుకూలంగా మాట్లాడకపోవడం అన్యాయం అన్నారాయన. రాజమండ్రిలో శనివారం జరిగిన బీసీ మహాసభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.**

పంచాయతీరాజ్ రిజర్వేషన్లు కోసం రాజ్యాంగాన్ని సవరించి జనాభాప్రాతిపదికన ఇవ్వాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టి రూ. 2లక్షల కోట్లు బడ్జెట్టు కేటాయించి ప్రతీ బీసీ కుటుంబానికి రూ.పది లక్షల సబ్సిడీ రూపంలో రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి పథకాలను, కుల వృత్తుల పథకాలను అధునికీకరించడానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ హితోదికంగా సాయం చేయాలని తీర్మానం చేసినట్లు రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, స్థానిక సంస్థల్లో సుప్రీంకోర్టు బీసీ రిజర్వేషన్లు పంచాయితీరాజ్‌శాఖలో 34 ఉంటే 22కు తగ్గించారన్నారాయన. ఇది దేశంలో ఎవ్వరూ పట్టించుకోవడంలేదని, ప్రధాన రాజకీయ పార్టీలు దీనిపై దృష్టిసారించి బీసీల పక్షాన నిలబడాలన్నారు.

6 లో..



## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

- భాష్యం జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ ఘనంగా భాష్యం వార్షికోత్సవం

6 లో..





## జగనన్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ఎంపి వంగా గీత

శంఖవరం మార్చి 25 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న నవరత్నాల్లో భాగమైన జగనన్న ఇళ్ళ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేసుకోవాలని కాకినాడ ఎంపి వంగా గీత అన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని శ్రీ సత్యదేవ కళ్యాణమండపంలో ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న కాలనీ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి వంగా గీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న ఇళ్ళ పట్టాలను లబ్ధిదారులకు ఎంపి గీత, ఎమ్మెల్యే పర్వత చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పర్వత రాజబాబు, జెడ్పీటీసి తరుం మల్లీశ్వరి, ఎంపిడిఓ రాంబాబు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ అధికారులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

⏭ తరువాయి 6లో..

## రోడ్ కం రైల్ బ్రిడ్జి పై

# రాక పోకలు నిలిపి వేత

- నేటి ఉదయం 6 నుంచి సాయంత్రం 6వరకు

రోడ్ కం రైల్ బ్రిడ్జి పై వాహనాల రాక పోకలు బంద్..

రాజమహేంద్రవరం రూరల్, మార్చి 25, ప్రభాతవార్త :

రోడ్డు కమ్ రైల్ బ్రిడ్జి పై హ్యాండ్ రైల్, ఫుట్ పాత్ ల మరమత్తులు నిమిత్తం రేపు అనగా 26 మార్చి 23 ఆదివారం ఒక్కరోజు బ్రిడ్జి పై రాకపోకలు నిలుపుదల చేస్తున్నట్లు ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్ బి వి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్ కం రైల్ వంతెన హ్యాండ్ రైలింగ్, ఫుట్ పాత్ పనులను చేపట్టేందుకు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయత్రం 6 గంటల వరకు రోడ్ ట్రాఫిక్ ను నివారించేందుకు ఆర్ అండ్ బి , రైల్వే అధికారుల అభ్యర్ధన మేరకు తూర్పు గోదావరీ జిల్లా కలెక్టర్ వారు ఆదేశములు జారీ చేసినట్లు ఎస్ 4బి వి రెడ్డి తెలియ చేశారు. కావున మార్చి 26 ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోడ్డు కమ్ రైల్ బ్రిడ్జి పై ఏ విధమైన వాహనములు అనుమతించ బడవని ప్రజలకు తెలియ చెయ్యడం జరుగుతోంది. ఈ విషయంపై పోలీసులకు, ట్రాఫిక్ పోలీసులకి ప్రజలు సహకరించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

- మిగతా 6 లో..



## కమాండ్, కంట్రోల్ సెంటర్ కార్యకలాపాల పునరుద్ధరణకు

# చర్యలు తీసుకోవాలి

- స్మార్ట్‌సిటీ అధికారులతో కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



కాకినాడ సిటీ, మార్చి 25,(ప్రభాతవార్త) : ఇంటిగ్రేటెడ్ కమాండ్, కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) కార్యకలాపాల పునరుద్ధరణ, నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో

⏭ తరువాయి 6లో..

## లాభాల బాటలో కాకినాడ

# టౌన్ బ్యాంక్

చైర్మన్ చిట్టూరి రవీంద్ర



కాకినాడ సిటీ, మార్చి 25,(ప్రభాతవార్త) : ది.కాకినాడ కోపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ 2022- 2023వ రెండో అర్థ సంవత్సరం సంబంధించి మహాజన సభ నగరంలో యూనివర్సల్ కమ్యూనిటీ హాలులో శనివారం నిర్వహించారు. ఈ బ్యాంకు గత ఏడాది డిసెంబర్ 31 నాటికి

⏭ తరువాయి 6లో..

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు

# అర్హత సాధించిన దేవకి



**కాకినాడ సిటీ, మార్చి 25,(ప్రభాతవార్త) :** రాజస్థాన్లో జరిగే జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు సబ్ జూనియర్స్ కేటగిరిలో టైక్వాండ పోటీలలో పాల్గొనడానికి శ్రీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న పడగాడి దేవకి అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కె.అప్పారావు తెలిపారు.శ్రీరామ కృష్ణ స్కూల్ విద్యార్థిని దేవకి ఇటీవల ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుండి టైక్వాండో జూనియర్స్ అండ్ క్యాడేట్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతాకం సాధించి ఈ నెలలో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొనడానికి రాజస్థాన్ వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవకిని శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు వి ఎల్ గాంధీ, సమితి కార్యదర్శి కె. మహా లక్ష్మి, స్కూల్ కరస్పాండెంట్ కె ఎస్ ఎన్ వర్మ, ఉపాధ్యక్షులు బాబ్జి,శ్రీశైలం, కె.సతీష్, ఉపాధ్యాయులు అభినందించి జాతియ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అమలాపురం, మార్చి26,ప్రభాతవార్త :** ఈనెల 26వతేది ఆదివారం అమలాపురం పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కి అంతరాయం కలుగుతుందని అమలాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం రవికుమార్ తెలిపారు ఉదయం 7గం నుండి మధ్యాహ్నం 2 గంల వరకు 33/11కెవి ఎస్ ఎస్ మెంటినెన్స్ నిమిత్తం పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామన్నారు.పట్టణ పరిధిలోని సినిమా రోడ్డు,మమ్మిడివరం గేట్, నుంచి ఎస్ కె బి ఆర్ కాలేజ్, ఈదరపల్లి శివాలయం ఏరియా, రెడ్డల కాలనీ,సుబ్బరాయుడు చెర్వు,వడ్డిగూడెం, వడ్లమాని స్ట్రెట్,శ్రీరామ్ నగర్,భూపయ్య అగ్రహారం, గోపాలకృష్ణ వీధి,బీకన్న హెూటల్ రోడ్,తారకరామ నగర్, రూరల్ ఏరియా ఇందుపల్లి,బండారులంక లలో విద్యుత్ సరఫరాకి అంతరాయం కలుగుతుందన్నారు. మరియు 33/11 కేవీ బాలయోగి ఘాట్ సబ్ స్టేషన్ లో మరామత్తులు జరుగుతాయన్నారు.11కెవి బాల యోగి ఘాట్ పీడర్ సావరం,విద్యుత్ నగర్, వనచర్లవారి వీధి,11కెవి గాంధీ బజార్ పీడర్ ఎఎంజి కాలనీ,చేపల మార్కెట్,గోల్డ్ మార్కెట్, మహాలక్ష్మి నగర్, గాంధీబజార్,11కెవి గవర్నమెంటు హాస్పిటల్ పీడర్ దుడ్డి వారి అగ్రరాహారం ,కెఎన్ఎఫ్ రోడ్, గవర్నమెంటు హాస్పిటల్ మరి యు వెనుక,వానపల్లివారి వీధి, కనకదుర్గ వేపచెట్టు,నల్లవంతెన ,ఆర్డీవో ఆఫీసు రోడ్, మొబర్లిపేట,సూర్యనారాయణ పేట ,11కెవి రా వాటర్ పీడర్, నల్లవంతెన,జనుపల్లి చెరువులు,నామాలవారి పాలెం,మాగం అక్వా చెరువులు పరిదిలో కూడా విద్యుత్ అంతరాయం కలుగుత ుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుచున్నామన్నారు.

## బొల్లెద్దుపాలెం గ్రామంలో పెందుర్తి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం



**కోరుకొండ మార్చి 25 (ప్రభాతవార్త) :** కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామంలో మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామమంతా వీధి వీధి తిరిగి ప్రజా సమస్యలను ఇంటింటికి ఏ సమస్య ఉందో తెలుసుకొని కరపత్రాలను అందించారు. సందర్భంగా పెందుర్తి మాట్లాడుతూ..ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను పారద్రోలే సమయం ఆసన్నమైందని, ప్రజలు వారికి వారుగా ముందుకొస్తున్నారని, దానికి తార్కాణం ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే అని మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి శ్రీను, అడపా వీరబాబు, రొంగలి శ్రీను, కొయ్యా సామ్యూల్, మల్ల అప్పల నరసారావు, సూరిశెట్టి చిన్నారి, బుద్ధ బ్రహ్మాజీ, తనకాల దొర, కోర్పు బుజ్జి, కొండేటి ధర్మరాజు, ధార రాంబాబు,పుప్పాలచందర్రావు, పుప్పాల వెంకటరత్నం, బూరా రత్నాజీ, గోకేటి సుబ్బారావు,నిడిగట్ల శ్రీను, నక్కా బాబ్జి ,కాళ్ళ ఏసు, సత్యనారాయణ, వడ్లపూడి వజ్రం, సమంగి శ్రీను, చిట్టి బోన్ శేషారావు, పితాని శ్రీను, పితాని గురయ్యా, పుప్పాల దుర్గారావు తదితర మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు సింగంపల్లి ఆశ్రమ ఉన్నత విద్యార్థినులు



**రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త :** రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు పాడేరు జిల్లా కేంద్రంలో 23 తేదీన జరిగిన వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమంలో ప్రదమ స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి అన్నారు. ఈనెల 28 తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రతిభ చాటిన విద్యార్థినులు వందలపు జాహ్నవి, సుమన జీవితలక్ష్మి, మిరియాల మౌనిక వెళుతున్నారన్నారు. పనికిరాని చెక్క వస్తువుల నుండి వినియోగపడే వస్తువులను తయారు చేసి ప్రాజెక్ట్ చూపించడంతో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది ప్రతిభా పురస్కార పత్రాలను పొందారని ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి తెలిపారు. విద్యార్థులకు చక్కటి తర్ఫీదును ఇచ్చిన ఉపాధ్యాయురాలు శాంతిపాపను అభినందించారు.. పనికిరాని చెక్క వస్తువులను సేకరించి వాటి నుండి గ్యాస్ బండ ట్రాలీ, బుక్ స్టాండు, డస్ట్ బిన్, కుండీలు, గ్లాస్ స్టాండ్, నేమ్ బోర్డులు ఇలా 14 రకాలను విద్యార్థినులు తయారు చేసి ప్రదర్శించారని సుబ్రమణ్యేశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీబాయి, గౌతమి, స్రవంతి, సత్యవతి, ఫ్లొరెన్స్ మణి, నలిని, జాస్మిన్, రాజ్యలక్ష్మి, లక్ష్మీ, వార్డెన్ వరలక్ష్మి, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేసి జగన్ చరిత్ర సృష్టించారు

కేంద్ర ప్రభుత్వం గతంలో వరుసగా పాలించిన కాంగ్రెస్, ఎన్డీఏ, బీజేపీ ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేస్తూ వచ్చారన్నారు. ఏపార్టీ, ఏ నాయకుడు కూడా ఈ దేశంలో 56శాతం ఉన్న బీసీలకు న్యాయం చేయాలని ఆలోచించకపోవడం ఆదేశానికి పట్టిన దుర్గతి అన్నారు. బీసీలు ఈ దేశంలో పుట్టడమే నేరమైందని, ఇట్లాంటి పరిస్థితుల్లో బీసీలు తమ అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం న్యాయ పోరాటం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిస్తున్నట్లు కృష్ణయ్య అన్నారు. ప్రయివేటు రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు కేవలం అయిదుశాతం కూడా లేరని, సుప్రీం, హైకోర్టు నియామకాల్లో రెండుశాతం కూడా లేరని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా ప్రకారం కోట ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు రంగంలో కూడా రిజర్వేషన్లు అమలుచేయాలన్నారు. బీసీల ఉద్యోగులకు ప్రమోషన్లులో రిజర్వేషన్లు పెట్టాలి, 75 ఏళ్లతరువాత ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో ఐఏఎస్, ఎపీఎస్, బ్యాంకు ఛైర్మన్లు లేరని, 56 శాతం జనాభా కలిగిన బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగాలలో 9 శాతం, ప్రయివేటు ఉద్యోగాలలో 5 శాతం, ఉన్నత న్యాయవ్యవస్థలో 2 శాతం, కాంట్రాక్టు, వ్యాపార రంగాల్లో ఒక శాతం, పరిశ్రమ రంగంలో ఒక శాతం ఉంటే ఇదెట్లా ప్రజాస్వామ్యం అవుతుందని ప్రశ్నించారు. అన్ని రంగాల్లో జనాభా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వారి వారి జనాభా ప్రకారం వాటా లభిస్తేనే సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం అనేమాట పేరుకే అన్నారు. పేదకులాలకు న్యాయం జరగడం లేదన్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెట్టేవరకు పోరాటం కొనసాగుతుందని కృష్ణయ్య తెలిపారు. పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా కలిసి రావాలన్నారు.. ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి 18 మంది ఎమ్మెల్సీలను ప్రకటిస్తే వాటిలో 11 మంది బీసీలకు కేటాయించడం దేశానికే ఆదర్శమన్నారు. గతంలో 40 శాతంకు మించి ఇచ్చింది లేదని, కానీ జనాభా 50 శాతం ఉంటే 60 శాతం సీట్లు ఇచ్చి దేశంలోనే చరిత్ర సృష్టించారన్నారు. విభజన జరిగిన రాష్ట్రంలో కూడా 11 మంది బీసీలకు మంత్రి పదవులిచ్చి చరిత్ర సృష్టించారన్నారు. బీసీల పక్షాన నిలబడిన జగన్ను చూసి మిగిలిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు కూడా చేయాలని అంటున్నారన్నారు. ఏపీలో ప్రభుత్వం రూ.38 వేలకోట్లు బడ్జెట్టు కేటాయించిందని, కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు సిగ్గుతెచ్చుకోవాలని కృష్ణయ్య ఎద్దేవా చేశారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు పార్లమెంట్ చరిత్రలో అప్రతిష్ట సంఘటన

**రాజమహేంద్రవరం, మార్చి 25, ప్రభాతవార్త బ్యూరో:** రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు వేయడం పార్లమెంట్ చరిత్రలో దురదృష్ట సంఘటన అని మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ పరిస్థితులు అగమ్య గోచరంగా ఉన్నాయని అన్నారు. రూ 12 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ అదానీకి చేశారని, దానిని ప్రజలలోకి వెళ్లకుండా పక్కదారి పట్టించేందుకే రాహుల్ గాంధీ పై అత్యవసరంగా కేసులు వేసి, ఆగమేఘాల మీద కోర్టులో తీర్పు వచ్చేది విధంగా చేసి పార్లమెంట్ నుంచి గెంటి వేశారని అన్నారు. రాహుల్ గాంధీ పై ఫ్రీ ప్లాండ్ గా కేసులు పెట్టి అనర్హత వేటు వేశారని విమర్శించారు. ఆదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నప్పటికీ విమర్శించకూడదని ప్రతిపక్షాలకు స్పష్టమైన సందేశం ఇచ్చారని అన్నారు. ప్రతిపక్షాలు గొంతు నొక్కిందుకే ఎమ్మెల్యేలు, ఎంపీలు పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. జయలలిత మృతి చెందిన సందర్భంగా ఆమె స్నేహితురాలు శశికళ ముఖ్యమంత్రి గా అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు బిజెపి ప్రభుత్వం ఆమెపై కేసులు పెట్టి జైల్లో పెట్టిందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం 2014 ఎన్నికలలో రుణాలు తీసుకొని ఎగవేసి విదేశాలకు పారిపోతున్న వారిని తీసుకువచ్చి రుణాలు వసూలు చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత రుణాలు ఎగవేసిన వారిని రహస్యంగా విదేశాలకు పంపిస్తున్నారని అన్నారు. ఓఎన్జిసి అండర్ గ్రౌండ్ బావులు నుంచి అంబానీ చమురు దొంగతనం చేశారని తెలిపారు.

**దళిత క్రిస్టియన్ లను ఎస్సీల్లో చేర్చిన ఒరిగేదేమీ లేదన్నారు. ఎన్నికల డ్రామా గా హర్ష అభివర్ణించారు :** కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే రంగనాథ్ మిశ్రా కమిషన్ వేసి దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేస్తూ సోనియాగాంధీ పార్లమెంట్లో తీర్మానం చేశారని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం దానిని అడ్డుకోవడంతో బిల్లు ఆమోదించలేదని అన్నారు. కేంద్రం పరిధిలో ఉన్న ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వం మరోసారి తీర్మానం చేసినంత మాత్రాన ఒరిగేది ఏమీ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యను ఎత్తివేసిందని, అమ్మ ఒడి పేరుతో విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సహాయం గత ప్రభుత్వాలు ఇచ్చిన దానికంటే తక్కువేనని అన్నారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలు కావడం వైయస్ జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలే కారణమని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై రాష్ట్ర ఎమ్మెల్యేలు ఎంపీలు అసంతృప్తితో ఉన్నారని, దీనికి కారణం జగన్ ఒంటెత్తిపోకడలే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని విమర్శించారు. దళితులపై దాడులు చేసిన వారిని కేసులు పెట్టి అరెస్టు చేయకుండా వారిని రక్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో దళితులపై దాడులు జరిగాయని గెడ్డం శ్రీను, డాక్టర్ సుధాకర్ తదితరులు పై దాడులు జరిగిన నిందితులను అరెస్టు చేయలేదని అన్నారు. పూజారులకు పాస్టర్లకు ఇమామ్ లకు గౌరవ వేతనం ఇస్తానని ఒక నెల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

**స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేస్తున్నా..** పేద ప్రజల ను ఆదుకునేందుకు పే బ్యాక్ టు సొసైటీ విధానంతో నేషనల్ అప్పర్ క్లాసెస్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కరోనా సమయంలో కొందరు పనులు లేక పస్తులు ఉన్నారని, కొందరికి వైద్య సహాయం అందలేదని ఇలాంటి వారి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి వారిని ఆదుకుంటామని తెలిపారు. ఈ స్వచ్ఛంద సేవా సంస్థలో తనతోపాటు యర్రా రామకృష్ణ తదితరులు ఉంటారని అన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో

# విద్యను అభ్యసించాలి

**భాష్యం జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ ఘనంగా భాష్యం వార్షికోత్సవం**


**కొత్తపేట టౌన్, మార్చి 25, ప్రభాత వార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తద్వారా ఉన్నత శిఖరాలధిరోహించాలని అమలాపురం భాష్యం స్కూల్స్ జోనల్ ఇంచార్జ్ జె.శ్రీనివాసరావు అన్నారు. కొత్తపేట భాష్యం స్కూల్ పదవ వార్షికోత్సవ వేడుక భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. లోకేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు కు చెందిన భాష్యం రామకృష్ణ అనే ఆయన క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తన ఇంటి పేరున భాష్యం స్కూల్స్ స్థాపించారని, నేడు ఇంతింతై వటుడింతై అన్నట్లుగా భాష్యం గొప్ప విద్యాసంస్థలు గా ఖ్యాతి పొందాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సుమారుగా 153 బ్రాంచ్ లు స్థాపించి భాష్యం స్కూలు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారన్నారు. వార్షికోత్సవ వేడుక సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులచే బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శిల్పి రాజకుమార్ వుడయార్, చాంప్స్ ప్రిన్సిపాల్ దేవీ, ఎంఈఓ ఎస్ హరిప్రసాద్ నల్లా గోపీ, బొరుసు శ్రీనివాస్, పద్మిని, పార్వతి, సురేఖ, సతీష్, ఉమాశ్రీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ సర్వే 2023లో

# కోనసీమకు సిల్వర్ మెడల్

### అదనపు జిల్లా వైద్యాధికారి భరత్ లక్ష్మీ

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 25, ప్రభాతవార్త :** క్షయ వ్యాధి నివారణ సర్వే 2022 డిసెంబర్ వరకు నిర్వహించిగ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బ్రాంజ్ మెడల్, అలాగే 2023 లో జరిగిన సర్వేలో సిల్వర్ మెడల్ దక్కాయని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, క్షయ వ్యాధి నియంత్రణ అధికారిని సిహెచ్ భరత్ లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశంలో క్షయ వ్యాధిని 2025 నాటికి సమూలంగా నిర్మూ లించాలని 2018లో ఒక ప్రకటన చేశారని ఆ దిశగా ప్రతి గ్రామంలో క్షయ వ్యాధి సర్వే కొనసాగుతోందని తెలిపారు. 2023లో 10 గ్రామాలలో 10,049 గృహాలను సందర్శించి 26, 709 మందిలో 233 మందికి కళ్లె నమూనాలు సేకరించి వాటికి అత్యాధునిక నాట్ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి క్షయ వ్యాధి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగిందన్నారు. ప్రభుత్వపరంగా తీసుకున్న నివారణ చర్యలు మూలంగా అతి స్వల్పంగా కేసులు



నమోదవుతున్న నేపథ్యంలో ప్రభు త్వం సిల్వర్ మెడల్ ను బహు కరించిందన్నారు ఈ బహుమతిని శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా స్వీకరించడం జరిగిందని భరత్ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. బి. సూప ర్వైజర్ రాఘవేంద్రరావు, ల్యాబ్ టెక్నీషియన్ వినాయకరావు, టీబీ హెల్త్ విజిటర్ సిబ్బంది రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబనలో భాగం "వైయస్సార్ ఆసరా" పథకం

ఆసరా పథకం కింద మూడో విడత నిధులను దెందులూరులో సిఎం జగన్ చేతులమీదుగా విడుదల చేస్తున్న సందర్భంగా రావులపాలెం, పంచాయితీ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పాల్గొని నియోజకవర్గంలో వై.యస్.ఆర్ ఆసరా పథకం నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజక వర్గంలో గల నాలుగు మండలాల్లో ఉన్న 6297 డ్వాక్రా సహాయక సంఘాలకు గాను 54,77,35,379 రూపాయలను తమ ఖాతాలకు జమ అవ్వనున్నట్లు తెలిపారు. 2019 ఎన్నికల నాటికి పొదుపు సంఘాల మహిళల పేరిట ఉండే రుణాల మొత్తాన్ని నాలుగు దఫాల్లో నేరుగా వారి చేతికే అందిస్తానని ఇచ్చిన మాటను అమలు చేస్తున్నామని ఇది అక్క చెల్లెమ్మలకు జగనన్న ఆసరానని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, డిసిఎమ్మెస్ చైర్మన్ సాక మణికుమారి, జడ్పీటీసీ కుడిపూడి శ్రీనివాస్, సాకా ప్రసన్నకుమార్, ఎంపీడీఓ జి రాజేంద్రప్రసాద్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలి

**ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం :** మండల కేంద్రం శంఖవరంలోని పిహెచ్ సి ఆవరణలోనే నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని ఎంపి వంగా గీత, ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం నూతన ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన స్థల దాతలైన పర్వత సుబ్బయ్యమ్మ, సత్యనారాయణమూర్తి విగ్రహాలను ఎంపి గీత ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ, ఎంపిపి పర్వత రాజబాబు, పర్వత జానకి కాంట్రాక్టర్ సుబ్బరాజు డాక్టర్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు

## కమాండ్, కంట్రోల్ సెంటర్ కార్యకలాపాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఎస్సీసీఎల్) 37వ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విస్తృత ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సీసీటీవీల ద్వారా నిఘా, పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ వంటి ముఖ్యమైన కార్యకలాపాలు కమాండ్, కంట్రోల్ సెంటర్ ద్వారా కొనసాగించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించి అయిదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. స్మార్ట్సిటీ మిషన్ కింద చేపట్టిన సైన్స్ సెంటర్, కళాక్షేత్రం, స్కేటింగ్ రింక్ పనులపైనా సమావేశంలో చర్చించారు. వీలైనంత త్వరగా వీటిని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో కాకినాడ కార్పొరేషన్ కమిషనర్, కేఎస్సీసీఎల్ సీఈవో, ఎండీ కె.రమేష్, స్వతంత్ర డైరెక్టర్లు టీవీఎస్ కృష్ణకుమార్, డా. జేవీఆర్ మూర్తి,డైరెక్టర్ సందీప్ కుల్వారియా తదితరులు హాజరయ్యారు.

## లాభాల బాటలో

# కాకినాడ టౌన్ బ్యాంక్

35.19కోట్లు గ్రాస్ ప్రాఫిట్ అర్జించగా ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి దాదాపు 42 కోట్ల రూపాయల లాభం ఉంటుందని అంచనా వేస్తున్నట్లు కాకినాడ టౌన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన సభ్యులకు బ్యాంకు ఆర్థిక వివరాలను సీఈవో చెల్లుబోయిన సుగుణరావు వివరించారు. ఈ ఏడాది మార్చి 20వ తేదీ నాటికి 1010 కోట్లు డిపాజిట్లు ఉండగా, 657 కోట్ల రుణాలను ఇచ్చామని మొత్తం 1667. 16కోట్ల రూపాయల వ్యాపారం చేసినట్లు చెప్పారు. అలాగే బ్యాంకు పనితీరు, ఇతర అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు చైర్మన్ రవీంద్ర సమాధానాలు ఇచ్చారు. ఆర్బిఐ నిబంధనలు పాటిస్తూ బ్యాంకును అభివృద్ధిలో నడిపిస్తున్నామనీ, దీనికి సభ్యులు సహకరించడం ఆనందంగా ఉందన్నారు. బ్యాంక్ డిపాజిట్ దారులకు ఇతర జాతీయ బ్యాంకుల వలె ఇన్సూరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశామని, అలాగే బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ కోసం ఆరుగురు సభ్యులతో బ్యాంకులో ఏర్పాటు చేసి ఆమోదం కోసం రిజర్వ్ బ్యాంకుకు పంపినట్లు చెప్పారు. షేర్ హెూల్డర్స్ కు 15 శాతం డివిడెంట్ను ప్రకటించామని తీసుకోనివారు బ్యాంకుకు వెళ్లి తీసుకోవాలని రవీంద్ర కోరారు. మహాజనసభలో టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు తోట మెహర్ సీతారామ సుధీర్. డైరెక్టర్లు నున్న నరసింహారావు, మదాని హుస్సేన్ మోహిద్దీన్ ఖాన్, గొల్లపూడి కృష్ణమూర్తి, గారపాటి అచ్యుత కళ్యాణ్ ప్రసాద్, కంటిపూడి వివి సత్యనారాయణ, వల్లూరి శ్రీ నారాయణ ప్రసాద్ చౌదరి, డాక్టర్ పానుగంటి శ్రీనివాస్ ఠాగూర్, సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, బొల్లిన కృష్ణ స్వరూప్, ఎండి సుధీర్ కుమార్, అయ్యగారి వెంకటేష్, ఆయా శాఖల బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యే పర్వత

**శంఖవరం మార్చి 25 ప్రభాతవార్త :** మండలంలో గల సుమారు 20గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ప్రతిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు మండల కేంద్రమైన శంఖవరంలో గల విద్యుత్ సబ్స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ బ్రేకర్ ను శనివారం ప్రారంభించారు%ఱ% ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు ఎన్నో ఏళ్లుగా నెలకొన్న విద్యుత్ సమస్యను నేడుతో పరిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు సుమారు పది లక్షల వ్యయంతో ఈ బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా గిరిజన గ్రామాలతో పాటు సబ్ స్టేషన్ పరిధిలో గల సుమారు 20 గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తు అందించవచ్చని, ఒక బ్రేకర్లో సమస్య ఏర్పడితే మరో బ్రేకర్ ద్వారా విద్యుత్ అందించి ప్రజలకు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడవచ్చని జగ్గంపేట డి ఈ రత్నాలరావు పేర్కొన్నారు మండలంలో విద్యుత్ విద్యుత్ సమస్యలు పరిష్కరించి ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు ఏఇ కుమార్ రాజా ను ఎమ్మెల్యే పర్వత సాలువ ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు పర్వత స్వామి, గరంపేట్ సర్పంచ్, విద్యుత్ లైన్మెన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ ను కలిసిన అడా చైర్మన్ : డేవిడ్ రాజు

**అల్లవరం, మార్చి 25, ప్రభాత వార్త :** అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన గొల్లపల్లి డేవిడ్ రాజు శనివారం అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మొగల్లమూరు లోని ఎంపీ నివాసం వద్ద అనురాధ ను కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు ను ఎంపీ అనురాధ దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పీజి నీట్ లో శ్రీ గురు సాయి కిరణ్ ప్రతిభ



**రావులపాలెం, మార్చి 25 (ప్రభాతవార్త) :** ఆల్ ఇండియా నీట్ పీజి ఫలితాల్లో రావులపాలెం మండలం వెదిరేశ్వరంకు చెందిన మడక శ్రీ గురు సాయికిరణ్ ప్రతిభ కనబర్చి 1562 ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు. రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామ పంచాయతీలో జే.ఎ.బీ.సిగా పనిచేస్తున్న గోకవరం మండలం కృష్ణునిపాలెంకు చెందిన ఎం.వి.వి.ఎస్. శ్రీనివాసరావు సునీత అంజలి దంపతుల కుమారుడు మడక శ్రీ గురు సాయి కిరణ్ 2016 ఎంసెట్ లో 631 వ ర్యాంకు సాధించి ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసాడు. ఇటీవల పిజి నీట్ పరీక్షలు రాసిన సాయికిరణ్ 1562 వ ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు శ్రీనివాసరావు, సునీత అంజలి, తమ్ముడు శ్రీ సూర్య హేమంత్, కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శ్రీ గురు సాయి కిరణ్ ను గ్రామస్తులు, బంధుమిత్రులు, తదితరులు, అభినందించారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదకు సహాయం



**మామిడికుదురు.మార్చి25 ప్రభాతవార్త :** నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన నిరుపేదకు శనివారం సహాయం అందించారు.బుంగ నాగమ్మ కుటుంబానికి రెండు వేల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర వస్తువులు,దుస్తులు ట్రస్ట్ చైర్మన్ నల్లా పవన్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా పేదలకు సహాయం అందిస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడేపల్లి చిన్న,కంకిపాటి వెంకటేశ్వరరావు, తులా గోపాలకృష్ణ,గెడ్డం వెంకటేశ్వరరావు,తులా బ్రహ్మాజీ,కామిశెట్టి సూరిబాబు, బొలిశెట్టి శివ,వి.రాజు తదితరులు పాల్గొన్నారు.



## కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీఎం.వి.రామచంద్రారెడ్డి

**కోరుకొండ మార్చి 25 (ప్రభాతవార్త) :** స్వయంభూకోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన వైసిపి ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకొండ అపుస్మ నాయకులు ఆధ్వర్యంలో ఆయనకు దుస్సాలు వాళ్ళ కప్పి పూలదండలతోఘనంగా సత్కారంచి, శ్రీ కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈయన వెంట జనరల్ సెక్రటరీ తులసి విష్ణు ప్రసాద్, పి రమణారెడ్డి, ఎం. శివశంకర్ రెడ్డి, బి గంగయ్య, వంశీ, తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్ ఎం భాస్కర రామయ్య, కోనసీమ జిల్లా ప్రెసిడెంట్ సత్తిబాబు, కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్, స్టేట్ మెంబర్లు విష్ణుమూర్తి, రవిచంద్ర, జిల్లా జనరల్ సెక్రెటరీ పెనకటి.శివాజీ, పెనకటి గంగాధర్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, బొండాడ చందు, నేతుల చిన్ని, పసుపులేటి.బుల్లియ్య నాయుడు, కేతినీడిఅశోక్ కుమార్, చిక్కిరెడ్డి భాస్కర్, మండలనాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు
# స్టీల్ గ్లాసులు వితరణ

**అమలాపురం రూరల్ ,మార్చి 25, (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకానికి తమ వంతు సహకారం అందించేందుకు రోహిణి తల్లీ పిల్లల ఆసుపత్రి యాజమాన్యం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చింది. విద్యార్థులు రాగి జావ త్రాగేందుకు స్టీలు గ్లాసులు వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. అమలాపురం పట్టణంలో గల పుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ స్కూల్, పొట్టి శ్రీరాములు మున్సిపల్స్ స్కూల్స్ ను రోహిణి తల్లీ పిల్లల ఆసుపత్రి యాజమాన్యం దత్తత తీసుకుంది. అప్పటి నుండి ఆసుపత్రి అధినేత డాక్టర్ వివిఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఆ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తువస్తున్నారు. అందులో భాగంగానే విద్యార్థులు రాగి జావ తీసుకునేందుకు 100 స్టీలు గ్లాసులు బహుకరించారు. ఆయన సమక్షంలో శనివారం మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, కౌన్సిలర్ బండారు గోవిందు చేతుల మీదుగా విద్యార్థులకు స్టీలు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నాయుడు మాట్లాడుతూ వైద్య వృత్తితో పాటు



విద్యాభివృద్ధికి కూడా సహాయ సహకారాలు అందజేస్తున్న రోహిణి తల్లీ పిల్లల ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి ఎమ్ డి డాక్టర్ మూర్తిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ రంపవలస శ్రీను, ఆసుపత్రి సిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పల్లి టోల్ ప్లాజా వద్ద
# సిపిఎం ధర్నా, ఆందోళన

**ముమ్మిడివరం మార్చి 25 ప్రభాతవార్త :** 216 జాతీయ రహదారి ముమ్మిడివరం మండలం అన్నం పల్లి వద్ద ఏర్పాటుచేసిన టోల్ ప్లాజా లో పన్నులు వసూలు తక్షణం నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టోల్ ప్లాజా వద్ద వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు జాతీయ రహదారి పనులు భట్నవిల్లి నుండి ఏలూరు వరకు ఇంకా పనులు పూర్తి కాలేదని హెూల్ ప్లాజా ఏర్పాటు చేసి పన్నులు వసూలు చేయడం దారుణం అన్నారు ఈ టోల్ ప్లాజా ద్వారా పన్నులు వసూలు చేయడం వల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు ఆర్టీసీ చార్జీలు పెంచడం వల్ల ఆ భారం పేద వర్గాల పై పడుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాస్తుందన్నారు టోల్ ప్లాజా నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్కు వింత పత్రం అందించిన ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం వల్లే ఈ నిరసన కార్యక్రమం చేస్తున్నామన్నారు టోల్ ప్లాజా లో తక్షణం పన్నులు వసూలు నిలుపుదల చేయకపోతే ప్రజలతో కలిసి టోల్ ప్లాజా ను సిపిఎం పార్టీ అధీనంలోకి తీసుకుంటామని హెచ్చరించారు ముమ్మిడివరం ఆధ్వర్యంలో పోలీసులు అక్కడ చేరుకుని ఆందోళన



విరమించాలని నాయకులకు హెచ్చరించారు వారు ఆందోళన విరమించకపోవడంతో వారిని చెదరగొట్టే ప్రయత్నంలో వారి మధ్య తోపులాట జరిగింది దీంతో పోలీసు వైఖరి నశించాలని నినాదాలు చేస్తూ వారి ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో జి దుర్గాప్రసాద్ పి వసంత కుమార్ సకలే సూర్యనారాయణ కుడిపూడి రాఘవమ్మ పాము బాలయ్య దొమ్మేటి వీరరాఘవులు జగడం నాగేశ్వరరావు లతోపాటు పలువురు పాల్గొన్నారు

## ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్షిప్కు
# ముగ్గురు విద్యార్థులు ఎంపిక

**అయినవిల్లి, మార్చి 25 ( ప్రభాత వార్త ) :** ఆర్థికంగా వెనుకబడి, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉప కార వేతనాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వంలోని మానవ వనరుల శాఖ 2008లో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్(ఎన్ఎంఎంఎస్) పథకాన్ని ప్రారంభించిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం చింతనలంక జడ్పీ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పివి రవి ప్రసాద్ తెలిపారు.ఆ పాఠశాలకు చెందిన చోడే శృతి , చోడే సత్యసరూప, షేక్ అసినాబేగం విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ మెరిట్ స్కాలర్షిప్ కు అర్హత సాధించారని తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్షిప్కు ఎంపికైన విద్యార్థులకు ఉపకార వేతనం అందించడంతో పాటు డ్రా పౌట్స్ ను నివారించి వారు ఉన్నత విద్యను కొనసాగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. మెరిట్ స్కాలర్షిప్కు



ఎంపికైన విద్యార్థులకు కేంద్రం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.12 వేల చొప్పున రూ.48 వేలు ఉపకార వేతనంగా అందజేస్తుందని తెలిపారు. ప్రభుత్వ లేదా ఏయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రతి ఏటా నవంబర్, డిసెంబర్ నెలల్లో అర్హత పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. చదువులో చురుకుగా ఉన్న నిరుపేద విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు.గత మూడు సంవత్సరాల లో తమ పాఠశాలలో 16 మంది విద్యార్థులు అర్హత పొందారని వివరించారు.సర్పంచ్ చింతలపూడి నాని,పోతుల బాంబులు, పిసి చైర్మన్ శ్రీరాం, గ్రామస్తులు ఈసందర్భంగా విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

# ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**సీతానగరం మార్చి 25 ప్రభాతవార్త :** రాహుల్ గాంధీ పై అనర్హత వేటు జైలు శిక్ష లు ప్రధాని మోడీ నిరంకుశ విధానాలకు నిదర్శనమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యుల శేషగిరి అన్నారు. సీతానగరం స్థానిక మూడు బొమ్మల సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొబ్బ దగ్ధం చేసి మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం శేషగిరి మాట్లాడుతూ జైలు శిక్ష నెపంతో అనర్హత వేటు వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాహుల్ గాంధీని ఈ విధంగా అవమానించడం భారతీయ జనతా పార్టీ కుట్రలో భాగమని అన్నారు మోదీ వల్ల దేశానికి నష్టం జరుగుతుందని భారత్ జోడు రోడ్డు షో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మరింత చేరువైందని రాబోయే ఎన్నికల్లో అధికారం చేదించుకుం టుందని భయంతో కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఆదాని వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పట్టు పట్టడం కూడా ఈ



పరిణామాలకు కారణమన్నారు దేశంలో సుస్థిరమైన పాలన కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యమవుతుందని ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని సంక్షేమ ని అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని మోదీ భయపడుతున్నారన్నారు. మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూలం అరుణ్ తేజ, రాష్ట్ర కార్యదర్శి వంశీ కిరణ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కిషోర్ యువజన కాంగ్రెస్ నాయకులు పిర్ల సురేష్, సుంకర వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.



## జిసిసి అభివృద్ధికి మరింత కృషి

### డైరెక్టర్ తెల్లం చిన్నారావు

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త :** గిరిజన కో ఆపరేటివ్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని డైరెక్టర్ తెల్లం. చిన్నారావు అన్నారు. శనివారం రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయం, సూపర్ బజార్ ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిసిసి ఉద్యోగులు ఖాళీల భర్తీ, ప్రమోషన్లు, హెల్త్ కార్డులు వంటి సమస్యలను బోర్డు మీటింగ్ లో చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. రాజవొమ్మంగి బ్రాంచ్ లో సమస్యలను తెలుసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ గౌరమ్మ, కలింకోట బుచ్చిరాజు, దలే మాతయ్యమ్మ, లోసుల లక్ష్మి పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో
# ముగ్గురు డిబార్

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త :** రాజవొమ్మంగి ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షా కేంద్రంలో శనివారం జరిగిన ఇంటర్ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థుల వద్ద స్లిప్పులను ఫ్లైయింగ్ స్కా డ్ పట్టుకొని డిబార్ చేసినట్లు చీఫ్ సూపరిండెంట్ ఆర్.విజయ్ మోహనరావు తెలిపారు. స్పెషల్ , ఫ్లైయింగ్ స్కాడ్ లు ముగ్గురు విద్యార్థులను పట్టుకున్నారన్నారు. జనరల్ 329 మందికి 11 మంది గైర్హాజరయ్యారని, ఒకేషనల్ 21 మందికి ఇద్దరు పరీక్షకు హాజరు కాలేదని అన్నారు.



## పౌష్టికాహారంతో
# ఆరోగ్యం

**యు.కొత్తపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త) :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టిక ఆహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని సెక్టార్ సూపర్ వైజర్ సారమ్మా అన్నారు. మండలంలో కొమరగిరి సెక్టార్ పరిధిలోని శనివారం కొండెవరం, గోర్సలో పోషణ పక్వాడ కార్య క్రమం నిర్వహించారు. ముందుగా గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఆమె మాట్లా డుతూ ప్రభుత్వం ఐసీ డీయస్ ద్వారా వారికి కావాల్సిన పోషహారాన్ని అందివ్వ డం జరుగుతుంది. దీంతో పాటు ఆరోగ్యపరంగా సమయానుకూలంగా తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుంది. అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలి. కార్యక్రమంలో కొండవరం ఉప సర్పంచ్ శ్రీరాములు, ఎంపీటీసీ దుళ్ల సత్తిబాబు, నాయకులు వేమగిరి రాంబాబు, శ్రీనివాస్ అంగనవాడి కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## యాదవ్ జాతి అభివృద్ధికి కృషి చేస్తా

**రౌతులపూడి, మార్చి 25( ప్రభాతవార్త ):** ఉభయగోదావరి జిల్లాలో ఉన్న యాదవ జాతి అభివృద్ధికి, ఐక్యతకు కృషి చేస్తానని జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంప శివకుమార్ యాదవ్ అన్నారు. జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ సూచన మేరకు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఇస్సరపు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుకొండ వీరేంద్ర యాదవ్ అధ్యక్షతన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా కార్యవర్గ కమిటీని నియమించారని ఆయన అన్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారని శివ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడారు. విదేశాల్లో యాదవ్ విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వంతో మాట్లాడి ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానన్నారు.



## చదరపు గజాలలో నష్టపరిహారం ఇప్పించండి : ఎం.పి.కి బాధితుల వినతి

**మామిడికుదురు.మార్చి25 ప్రభాతవార్త** : మామిడికుదురు మండలం లోని పాసర్లపూడి గ్రామంలో జాతీయ రహదారి 216 నిర్మాణంలో భాగంగా ఇళ్ళు, భూములు కోల్పోతున్న బాధితులు శనివారం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనూరాధ ను కలసి వినతిపత్రం అందజేశారు.భూములు కోల్పోయిన వారికి సదరు డిపార్ట్మెంట్ వారు పక్షపాత ధోరణి అవలంభించారని కొంత మందికి చదరపు గజాలలోనూ,మరికొందరికి ఎకరాల లోనూ లెఖకట్టి నష్ట పరిహారం చెల్లిస్తున్నారని అలా చేయడం వల్ల నష్టపోతున్నామని అన్ని భూములకు సమానంగా చదరపు గజాలలో నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రంలో కోరారు.దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కె.వి.వి.సత్యనారాయణ,జి.లక్ష్మణరావు, గెడ్డం గంగాధర్,ఎస్.వెంకటేశ్వరరావు,జి.శ్రీనివాసరావు,వాకపల్లి శ్రీనివాస్, ఎం.అప్పన్న తదితరులు ఉన్నారు.

## శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**మామిడికుదురు.మార్చి25 ప్రభాతవార్త** : అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,29,450లు,నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.62,634లు. వెరశి మొత్తం రూ.1,92,084 లు ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.కె.టి.నాగవరప్రసాద్ తెలిపారు. శ్రీ స్వామి వారిని 2,857మంది దర్శించుకోగా వీరిలో 2,309 అన్నప్రసాదం స్వీకరించారన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఆత్మరక్షణ కోసం యుద్ధ క్రీడల్లో శిక్షణ పొందాలి


### జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సురేష్ కుమార్



**అంబాజీపేట, మార్చి 25, ప్రభాతవార్త** : సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు, మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యంకు క్రీడలు ఎంతో అవసరమని, ముఖ్యంగా మహిళలలు ఆత్మ రక్షణ కోసం యుద్ధ క్రీడల్లో శిక్షణ పొందాలని డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.సురేష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మహిళలు,బాలికలకు వివిధ రంగాలలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో ఇన్చార్జి హెచ్ఎం వి.సత్యనారాయణ అధ్యక్షతన విద్యార్థులకు తైక్వాండో సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ తైక్వాండో కోచ్ పితాని త్రిమూర్తులు తైక్వాండో బాలిక క్రీడాకారులకు ఆత్మ రక్షణ పై అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, ఉపాధ్యాయులు ఎం.ఎన్.శ్రీనివాస్,బి.వెంకటేశ్వరరావు, బాసెకెట్ శిక్షకులు శిక్షకులు భీమేష్, సిబ్బంది కామేష్, టైక్వాండో శిక్షకురాలు పి.లక్ష్మీబార్గవి పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా8.98కోట్లు

**కాట్రేనికోన మార్చి 25ప్రభాతవార్త:** మూడవ విడత వైఎస్సార్ ఆసరా క్రింద మండలానికి రూ.8.98కోట్లు విడుదలైన ట్లు ఎం.పి.డి.ఓ కె.కామేశ్వర రావు తెలిపారు.1351స్వయం సహాయక సంఘాల కు మొదటి విడత,రెండవ విడత కలిపి రూ.17.98కోట్లు ఇప్పటికే ఆయా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయటం జరిగిందని ,మూడవవిడత సొమ్ములు ఏప్రిల్ 4న ఏర్పాటు చేసే సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అందజేస్తారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఏ.పి.ఎమ్ ఎమ్.వెంకటేశ్వరరావు డ్వాక్రా మహిళలు ,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



## సరస్వతీ దేవి కటాక్షం విద్యార్థులందరికీ కలగాలి

### ఎంపీపీ దొమ్మేటి

**అంబాజీపేట,మార్చి 25, ప్రభాతవార్త** : చదువుల తల్లి సరస్వతి దేవి కటాక్షం విద్యార్థిలందరికి కలగాలని, పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి వేదపండితులు మర్ల వెంకట శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ వెంకటేశ్వరరావు తో పాటు జెడ్పీటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, సరస్వతి దేవి విగ్రహ దాత, మాజీ సర్పంచి, కొర్లపాటి సుబ్రహ్మణ్య వరప్రసాదరావు కుమార్డు, అంబాజీపేట సొసైటీ త్రీ సభ్య కమిటీ చైర్ పర్సన్ కొర్లపాటి కోటబాబు, పిఎంసి చైర్పర్సన్ అరిగెల రామలక్ష్మిలు మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సమాయత్తం కావాలని, ఏ విధమైన మానసిక వత్తిడులకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. డీసీఈబీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు మాట్లాడుతూ స్థానిక జడ్పీ హైస్కూల్లో 130 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారని, వీరిలో 82 మంది విద్యార్థులను



తొండవరం జడ్పీ హైస్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్సి ఎగ్జామ్ సెంటర్ కి ఎలాట్ చేయబడ్డారని తెలిపారు. పరీక్షలు ఎక్కడ రాసినా మంచి ఉత్తీర్ణత సాధించి అంబాజీపేట జడ్పీ హైస్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సరస్వతి దేవి పూజకు తెలుగు దనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయం నుండి తీసుకువచ్చిన పెన్నులను, హాల్ టికెట్ కవర్లను ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల పూర్వపు విద్యార్థి కుంపట్ల మాణిక్యాలరావు సమకూర్చిన మిఠాయిలను విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, సూదాబత్తుల రాము, ఉపాధ్యాయులు ఎం.ఎన్. శ్రీనివాస్,బి.వెంకటేశ్వరరావు, వి.సత్యనారాయణ,ఎం.ఎల్. గాయత్రి, ఎస్.వి.ఆర్.ఎస్.శర్మ, కె.ఎన్.ఎస్. రామ%శీ%, బి.వి.సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సి.ఆర్.సి ఉగాది జాతీయ తెలుగు నాటిక పోటీలు

● ఉత్తమ ప్రదర్శనగా 'అంధస్వరం' ● ద్వితీయ, తృతీయ ఉత్తమ ప్రదర్శనలుగా నిశబ్ధమా నీ ఖరీదెంత, రైతే రాజు

**రావులపాలెం, మార్చి 25, ( ప్రభాతవార్త )** : ఉగాది పండుగను పురస్కరించుకుని రావులపాలెం సి.ఆర్.సి కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న జాతీయ తెలుగు నాటిక పోటీలు శుక్రవారం రాత్రి ముగిసాయి. మూడు రోజుల పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వివిధ నాటక కళా పరిషత్ కళాకారులు ఏడు నాటికలు ప్రదర్శించారు. శుక్రవారం రాత్రి రెండు నాటికల ప్రదర్శనల అనంతరం న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన సినీ నటులు మిశ్రో, సుబ్బరాయశర్మ, ఎం.సి.దాసు ఫలితాలను విడుదల చేసారు. సి.ఆర్.సి కాటన్ పరిషత్ గౌరవ అధ్యక్షుడు, సినీ నటుడు తనికెళ్ల భరణి విజేతలను ప్రకటించారు. ఉత్తమ ప్రదర్శనగా తెనాలికి చెందిన కళలకాణాచి వారి అంధస్వరం నాటిక ఎంపికై రూ.3 లక్షల నగదు బహుమతి గెలుచుకుంది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా విశాఖపట్నంకు చెందిన తెలుగు కళాసమితి వారి నిశబ్ధమా నీ ఖరీదెంత, తృతీయ ఉత్తమ ప్రదర్శనగా హైదరాబాద్ కు చెందిన కళాంజలి వారి రైతే రాజు నాటికలు రూ.2 లక్షలు, రూ. లక్ష నగదు బహుమతులు సాధించాయి. అలాగే వ్యక్తిగత విభాగాల్లో ఉత్తమ ఆహార్యం శ్రీధర్ పైడి (ఫ్రీడం ఫైటర్), ఉత్తమ సంగీతం లీలా మోహన్, ప్రశాంత్, విద్యాసాగర్ ( అతడు అడవిని జయించాడు), ఉత్తమ



రంగాలంకరణ ఎన్. పవన్ కళ్యాణ్ (అతడు అడవిని జయించాడు), ఉత్తమ నటనకు కె. జాహ్నవి, ఆర్. వాసుదేవరావు (అతడు అడవిని జయించాడు), డి. రాధాకృష్ణ (ఎడారిలో వాన చినుకు), వనారస హారిక కార్తీక్ ( ఫ్రీడం ఫైటర్), జి. నాగదుర్గ కుసుమ సాయి ( కాపలా) బహుమతులు సాధించారు. విక్టరీ బజార్స్ ఎండి కర్రి నాగ సత్యనారాయణరెడ్డి మొదటి బహుమతి రూ.3 లక్షలు, కాకినాడకు చెందిన పారిశ్రామికవేత్త వినోద్ కుమార్ అగర్వాల్ ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, మండపేట మెహర్ ఆయిల్స్ అధినేత చింతా రామకృష్ణారెడ్డి తృతీయ బహుమతి రూ. లక్ష అందజేసారు. అలాగే ప్రదర్శించిన ప్రతి నాటికకు ప్రదర్శనా పారితోషికంగా దాతల సహకారంతో రూ. 25 వేలు చొప్పున అందజేసారు.

## దళితులపై దాడులు అరికట్టాలంటూ ముక్తేశ్వరంలో నిరసన

**అయినవిల్లి, మార్చి 25 ( ప్రభాత వార్త )** : దళితులపై అరాచక శక్తులు, ఆగడాలు , దాడులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్ లో పలు దళితుల సంఘాలు, ఉద్యోగులు శనివారం నిరసనలు వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితు యువకుల వరుస హత్యలపై దళిత సంఘాల నిరసన ప్రదర్శన. కాకినాడ జిల్లా ఉత్తరాంధ్ర జిల్లలలో గత మూడు నెలల కాలంలో ఆధిపత్యకుల దురహంకారుల చేతిలో ఆరుగురు దళిత యువకులు పాశవికంగా హత్యచేయబడం చాలా ఆందోళన కలిగిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ సామాజిక సమూహాలపై దాడులు జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందస్తుగా గుర్తించటం, ముందస్తు శాంతి భద్రతల రక్షణ చర్యలు సంబంధిత ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ (జిల్లా ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్) వారి నాయకత్వంలో పోలీసు వ్యవస్థ చేపట్టవలసి ఉందని అది జరిగనందుకే హత్యలు జరుగుతున్నాయని మాలమహానాడు అద్యక్షుడు గిడ్ల వెంకటేశ్వరరావు అన్నారు.ఈ దుర్ఘటనకు బాధ్యులైన సంబంధిత



అధికారులపై చర్యలు చేపట్టాలని,పాశవికంగా హత్య చేయబడ్డ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి యాభై లక్షల వంతున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం వచ్చే నష్టపరిహారంతో పాటు అదనంగా కుటుంబానికి అయిదు ఎకరాల సాగుభూమి ఇవ్వాలని తదితర ప్రధాన డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అయినవిల్లి తహశీల్దార్ కు అందచేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కాకర బాబ్జి, కాశి వీరవెంకట సత్యనారాయణ,,ఎంపిటిసి యడ్ల కిరణ్ బాబు, సరెళ్ళ సత్యనారాయణ, జనసేన జిల్లా నాయకుడు మద్దా చంటిబాబు, వైఎస్సార్ సిపి జిల్లా నాయకుడు బొంతు రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపిటిసిలు మోర్త వెంకటేశ్వరరావు, మెల్లం సత్యనారాయణ, న్యాయవాది బడుగు జోగేష్, వస్కాశ్యామ్ సుందర్, వార లక్ష్మీ నరశింహరామ్, బిఎస్పీ నాయకుడు గిడ్ల సురేష్, బీర అన్నవరం, మాగాపు ఈశ్వర రావు, మధుర రమేష్, గంటా చంటిబాబు, కె.నాగేశ్వర రావు, సరెళ్ళ శ్రీను, దాసి రాంబాబు, కె.శ్రీధర్, జి నాగరాజు, వై వరప్రసాద రావు, ఎం.సత్యనారాయణ, ఎన్ వాసుదేవరావు, కుంచే చంద్రకాంతుడు, కుసుమ బహుగుణ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో ఎన్డీఆర్ఎఫ్ మాక్ డ్రిల్ ప్రదర్శన


**యానం మార్చి 25, ప్రభాత వార్త:** యానం నియోజకవర్గం యానంలో ప్రకృతి వైపరీత్యాలు, తుపానులు, వరదలు వచ్చినప్పుడు రక్షణ దళాలు ప్రజలను ఎలా కాపాడతారు అనే దానిపై స్థానిక గౌతమీ గోదావరి నదిలో భారత్ మాత విగ్రహం వద్ద ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఆపద మిత్ర వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని కాపాడి పునరావాసం కల్పించటంపై మాక్ డ్రిల్ నిర్వహించారు.నీటిలో చిక్కుకున్నవారిని కాపాడే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఇళ్లు కూలి శిథిలాల కింద చిక్కుకున్నవారిని రెస్క్యూ చేసి ఆస్పత్రికి తరలించే విధానాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు.కార్యక్రమంలో ముందుగా గోదావరి తీర ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ తుపాన్ హెచ్చరికలు జారీ చేశారు.మత్స్యకారుని రక్షించి ఆసుపత్రికి



తరలించారు.వరద ప్రభావానికి నివాసాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించి ఆహారం అందించారు.పెనుగాలులకు ఇల్లు కూలి ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తిని రక్షించి ఆసుపత్రికి తరలించారు. ఇలా వివిధ కార్యక్రమాలతో అవగాహన కల్పించారు.పుదుచ్చేరి డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో సుమారు 3 గంటల పాటు మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యానం ఎస్పీ రఘునాయుగం, ఎన్టీఆర్ఎఫ్ కమాండర్ రేష్ ప్రకాష్, కొలతలు తూనికలు శాఖ డిప్యూటీ తాసిల్దార్ గణేష్, రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ కే రామకృష్ణ, మేడిశెట్టి రామలింగేశ్వరరావు, ఎస్సై శేరు నూకరాజు, ఎన్డీఆర్ఎఫ్,రెవెన్యూ, పోలీస్, ఫైర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మృతి

**ముమ్మిడివరం మార్చి 25 ప్రభాతవార్త** : అయినవిల్లి మండలం క్రాప పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గంజి సత్యనారాయణమూర్తి 96 శనివారం మృతి చెందారు సత్యనారాయణ మూర్తి గత కొంతకాలంగా అనారోగ్యం గురై స్వగృహంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు ఆయనకు భార్య రామలక్ష్మి ముగ్గురు కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు సత్యనారాయణమూర్తి మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు



## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు..

### విద్యార్థులకు పాఠ్యాంశ పుస్తకాలు, పెన్నలు, బిస్కెట్లు పంపిణీ చేసిన అభిమానులు.

**అంబాజీపేట, మార్చి 25, ప్రభాతవార్త** : గ్లోబల్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శనివారం రామ్ చరణ్ అభిమానులు పలు కార్యక్రమాలు చేపట్టారు. మాచవరం మండల ప్రజాపరిషత్ పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశ పుస్తకాలు, పెన్నలు, బిస్కెట్లను పంపిణీ చేశారు.రామ్ చరణ్ యువశక్తి కోనసీమ ఇంఛార్జి మంచాల నోకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, పత్తి దత్తుడు, అప్పన శ్రీను, కామిశెట్టి సాయిబాబు, అంబాజీపేట మండల రామ్ చరణ్ ఫాన్స్ అసోసియేషన్ బోనగిరి భూషణ్ నాయుడు,తోట బాబీ, రవణం విజయ్, మంచాల వెఱ్రబ్బాయి,కొప్పినీడి సాయి సూర్య, బండారు కొండ, గంధ్రోతు వినయ్, గంధ్రోతు దుర్గారావు, ఆకుల ఆదిత్య, భావన సురేంద్ర, కామిశెట్టి పండు, నారిన శ్రీను,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జగన్ రెడ్డి పని అయిపోయింది

### బండారు సత్యానందరావు టిడిపి రాష్ట ఉపాధ్యక్షులు



**కొత్తపేట మార్చి 25 (ప్రభాత వార్త)** : ఓ వైపు ప్రజా వ్యతిరేకత మరో వైపు సొంత పార్టీ ఎమ్మెల్యేలు సైతం వ్యతిరేకతతో జగన్ పని అయిపోయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట నియోజకవర్గం అవిడి గ్రామంలో గౌడ కులానికి 20 మంది బీసీ సోదరులు వైసిపి పార్టీని వీడి గ్రామ తెలుగుదేశం ఆద్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పరమట ప్రకాశ్,పరమట గంగరాజు,పరమట నాగేశ్వరరావు,వంకా వెంకన్నబాబు,సూరిబాబు, అర్జునరావు, దుర్గాప్రసాద్,పరమట వెంకన్నబాబు,కోమలి హరికృష్ణ,అంగర రాంబాబు తదితరులకు టిడిపి కండువా కప్పి వారిని సత్యానందరావు పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితితుల దృశ్యా రాష్ట్రాన్ని కాపాడాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.జగన్ పార్టీ ఎమ్మెల్యేలు సైతం జగన్ ని వ్యతిరేకిస్తున్నారని వైసీపి మునిగిపోయే పడవ అని అన్నారు.రాష్ట్ర బాగుకోసం,ప్రజా సంక్షేమం కోసం పాటుపడే ఎవరినైనా పార్టీలోకి ఆహ్వానిస్తామని సత్యానందరావు అన్నారు.

## జాతీయ ఒలింపియాడ్ లో బెస్ట్ వాగ్దేవి స్కూల్

**అమలాపురం,మార్చి25,ప్రభాతవార్త** : యునిఫైడ్ కౌన్సిల్,హైదరాబాదు వారు నిర్వహించిన జాతీయస్థాయి జాతీయ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్(ఎన్ఎస్టిఎస్ఈ)లో స్థానిక శ్రీవాగ్దేవి పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభతో తమ సత్తాను చాటారు. శ్రీవాగ్దేవి పాఠశాలకు చెందిన వివిధ తరగతుల విద్యార్థులు మొత్తం 29బంగారు పతకాలను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాలలో పతకాలను సాధించిన విద్యార్థులను అభినందించి బంగారు పతకాలను అందజేసారు.ఇందులో పరసా భరత్ మాట్లాడుతూ విద్యార్థి అన్ని అంశాల్లోనూ ప్రతిభ కనబరిచే విధంగా కంప్లీట్ కరికులమ్ని అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా శ్రీవాగ్దేవి ముందుకు సాగుతుంది అన్నారు.హెచ్ఎం పి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పలు జాతీయ పరీక్షల్లో పాల్గొని మంచి ఫలితాలు సాధించడం ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెరిగి మరిన్ని మంచి ఫలితాలు అందుకుంటారనడంలో సందేహంలేదని అన్నారు.ప్రిన్సిపాల్ శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ పరీక్షలో శ్రీవాగ్దేవి పాఠశాల విద్యార్థులు కనబర్చిన ఉత్తమ ప్రదర్శనకు గాను యునిఫైడ్ కౌన్సిల్ హైదరాబాద్ వారు శ్రీవాగ్దేవి స్కూల్ కు బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డు ప్రకటించారన్నారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# చిరాకూ పరాకూ హుష్

ఒక్కోసారి ఏ కారణం లేకుండానే అంతరంగంలో అలజడిగా ఉంటుంది. ఏ పనీ చేయాలని పించదు. సోమరితనం ఆవరించడమే కాదు. ఏదో తెలియని విసుగు, అసహనం పట్టి పీడిస్తాయి. ఇలాంటి స్థితి ఎక్కువ రోజులు కొనసాగితే అది డిప్రెషన్‌కు దారితీసే ప్రమాదముంది. మరి దాన్నుంచి ఎలా బయట పడాలంటారా? అదేం పెద్ద కష్టమైన విషయం కాదు. అనుభవజ్ఞులు సూచిస్తున్న ఈ సూత్రాలను పాటిస్తే చాలు.

- చిరాకు వల్ల చిన్న చిన్న కారణాలకే ఇంట్లో అందరి మీదా అరిచేస్తున్నారా? అర్జెంటుగా మొక్కల్లోకి వెళ్లిపోయి పూలూ కాయలను గమనించండి. వాటి మీద కొన్ని నీళ్లు మెల్లగా చిలకరించండి. ఆకుల మీద దుమ్మూధూళీ పోయి పచ్చగా మెరుస్తూ మీకు కృతజ్ఞత చెబుతున్నట్లే ఉంటాయి. మీ విసుగు ఎలా మాయమయ్యిందో కూడా తెలియకుండా ఆనందం ఆవరిస్తుంది.
- ఇష్టమైన పరిమళభరిత సబ్బుతో నచ్చినంతసేపు స్నానంచేసి సాంబ్రాణి ధూపం వెలిగించండి. మనసూ, మీ విసుగు ఎలా మాయమయ్యిందో తెలియకుండా ఆనందం ఆవరిస్తుంది.
- ఇష్టమైన పరిమళభరిత సబ్బుతో నచ్చి నంతసేపు స్నానంచేసి సాంబ్రాణి ధూపం వెలిగించండి. మనసూ, శరీరం కూడా సేదతీర తాయి.
- హాస్యప్రవృత్తి ఉన్న బంధు మిత్రులతో కాసేపు కులాసాగా మాట్లాడండి. చిరాకూ పరాకూ హుష్ కాకీ అయిపోతయాలి.
- చీర లేదా కర్టెన్ మీద మీకు తోచినట్లు ఫ్యాబ్రిక్ పెయింట్ వేయండి. ప్రొఫెషనల్స్‌తో పోల్చుకుని అద్భుతంగా రాలేదని దిగులు పడొద్దు. అది మీ రంగం కాకపోయినా ఎంత బాగా చేశాను కదా అనుకోండి. అనిర్వచనీయమైన ఆనందం సొంతమవుతుంది
- కాళ్లు, చేతులు, మెడ, నడుము, అన్నిటినీ వంచుతూ కాసేపు వ్యాయామం చేయండా. లేదంటే అరగంట సేపు వేగంగా నడవండి. ఎక్కడ లేని హుషారూ వస్తుంది.
- కొంతసేపు ఫొటో ఆల్బమ్స్ చూడండి. పాత అనుభవాలను నెమరేసుకోవడంతో ప్రస్తుత అలసట, ఆందోళనలు పరారైపోతాయి.
- ఇవేవీ కాదంటే ఎక్కడి పనులు అక్కడ ఆపేసి పడగ్గదిలో అగరొత్తులు వెలిగించి లేదా రూమ్ ఫ్రెష్‌నర్ స్ప్రే చేసుకుని నిద్రకు ఉపక్రమించండి. ఉత్తేజం వచ్చి చేరుతుంది. ❑

# మహిళా వ్యాపారవేత్తగా గర్వపడుతున్నా..


**మీకు పెళ్లైందా? పిల్లల కోసం ఎప్పుడు ప్లాన్ చేసుకుంటున్నారు? మీరొక్కరేనా? లేదంటే పురుష కో-ఫౌండర్ ఎవరైనా ఉన్నారా? . వ్యాపారం ప్రారంభిద్దామనుకున్నప్పుడు రోమితా మజుందార్‌కు ఎదురైన ప్రశ్నలివి! ఇంట్లో తమ్ముడున్నా సమానత్వంతో పెరిగిన ఆమెకు.. సమాజంలో ఉన్న లింగ వివక్ష గురించి అప్పుడే అర్థమైంది. అయినా ఇలాంటి మాటల్ని తాను పట్టించుకొని ఉంటే.. చేస్తోన్న ఉద్యోగం వదిలి తనకిష్టమైన వ్యాపారం వైపు అడుగు వేసేది కాదు.. విజయవంతమైన వ్యాపారవేత ఆ పేరు తెచ్చుకునేది కాదు. స్వీయ నైపుణ్యాలపై నమ్మకముంచి.. సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే ఏ శక్తీ మన విజయాన్ని అడ్డుకోలేదంటోన్న రోమిత బిజినెస్ జర్నీ ఇది.**

రాంచీలో పుట్టి పెరిగిన రోమితా మజుందర్.. క్యాలిఫోర్నియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆమె కుటుంబంలో అందరూ లాయర్లే.. కానీ ఆమెకేమో వ్యాపారమంటే మక్కువ. ఈ క్రమంలో తన ఇష్టానికి వాళ్లెవరూ అడ్డు చెప్పలేదు. సరికదా.. ఇందులో రాణించేలా ప్రోత్సహించారు. ఇక తనకో తమ్ముడున్నా.. ప్రతి విషయంలోనూ ఇద్దరినీ సమానంగా పెంచారే తప్ప ఎందులోనూ వివక్ష చూపలేదు. ఇలాంటి సానుకూల వాతావరణంలో పెరిగిన ఆమెకు.. క్షేత్రస్థాయిలో తొలిసారి లింగ వివక్ష తాలూకు చేదు అనుభవాలు ఎదురయ్యాయి.

**ఆ అనుభవంతోనే..!** చదువు పూర్తయ్యాక అమెరికాలోని.. ప్రముఖ సంస్థల్లో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా పనిచేసిన రోమిత.. 2019లో ఇండియాకు తిరిగొచ్చింది. 'ఏ91 పార్టనర్స్' సంస్థలో వెంచర్ క్యాపిటలిస్ట్‌గా చేరిన తనకు.. భారత మార్కెట్లో వివిధ సౌందర్య ఉత్పత్తుల ధరలు సామాన్యులకు అందనంత ఎత్తులో ఉన్నాయన్న విషయం అవగతమైందని చెబుతోంది రోమిత. అయితే అదే సమయంలో లింగ వివక్ష కూడా తనకు వెనక్కి నెట్టాలని చూసిందంటోంది. 'వెంచర్ క్యాపిటలిస్ట్‌గా ఉన్న క్రమంలో.. నాణ్యమైన సౌందర్య ఉత్పత్తుల ధరలు మన మార్కెట్లో ఆకాశాలన్నంటుతున్నాయన్న విషయం నాకు అర్థమైంది. డబ్బున్న మహిళలే వాటిని కొనగలరు. అలాంటప్పుడు సామాన్యుల పరిస్థితేంటి? అన్న ఆలోచన వచ్చింది. నాణ్యత లేకుండా తక్కువ ఖర్చుతో తయారైన ఉత్పత్తులు చర్మానికి హాని కలిగిస్తాయి. అందుకే అటు నాణ్యతలో రాజీ లేకుండా, ఇటు తక్కువ ధరలో సామాన్యులూ కొనగలిగేలా చర్మ సౌందర్య ఉత్పత్తులు తయారుచేసే వ్యాపారం ప్రారంభించాలనుకున్నా. నిజానికి వ్యాపారంలో నాకు పూర్వానుభవం లేదు. ఈ విషయంలో మార్గనిర్దేశనం చేసే వారూ లేరు. ప్రారంభంలో కాస్త ఇబ్బంది పడినా నిలదొక్కుకోగలిగా..

**వాళ్ల మాటలు పట్టించుకోలేదు!** అయితే ఇందుకోసం నిధులు సమీకరించుకునే క్రమంలోనే ఈ సమాజంలో లింగ వివక్ష ఏ స్థాయిలో ఉందో నాకు అర్థమైంది. ఇంట్లో నన్ను, తమ్ముడితో పాటు అన్ని విషయాల్లో సమానంగా పెంచారు. వ్యాపారం వైపు వస్తానన్న నా ఇష్టాన్నీ ప్రోత్సహించారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగం చేస్తున్నప్పుడూ నా సహోద్యోగులు నన్ను ఎందులోనూ తక్కువ చేసి చూడలేదు. కానీ.. వ్యాపారం కోసం నిధులు సమకూర్చునే క్రమంలో.. మీకు పెళ్లైందా? పిల్లల కోసం ఎప్పుడు ప్లాన్ చేసుకుటున్నారు?' మీరొక్కరేనా? లేదంటే పురుష కో-ఫౌండర్ ఎవరైనా ఉన్నారా? ఇలా చాలా మంది అడిగినా ప్రశ్నలు నన్ను కాస్త ఇబ్బంది పెట్టాయి. అప్పటిదాకా అమ్మాయినన్న విషయమే మర్చిపోయినా నేను.. వాళ్ల మాటలు విన్నాక మరింత పట్టుదలగా ముందుకు సాగాను. ఎలాగైనా నన్ను నేను నిరూపించుకొని ఈ వివక్షకు అడ్డుకట్ట వేయాలనుకున్నా..' అంటూ చెప్పుకొచ్చింది రోమిత.

**మహిళల మనసు తెలుసుకున్నాకే!** వ్యాపారమంటే తనకు కాసులు కురిపించడం కాదు. మహిళల చర్మతత్వాలకు సరిపోయే నాణ్యమైన సౌందర్య ఉత్పత్తుల్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది రోమిత. ఈ క్రమంలో దేశంలో ఉన్న మహిళల చర్మతత్వాలపై ఓ చిన్నపాటి అధ్యయనమే చేసిందామె. వేలాది మంది మమిళలతో మాట్లాడి. సౌందర్యం విషయంలో వారు ఎదుర్కొనే సమస్యలు-సవాళ్ల గురించి తెలుసుకుంది. మరోవైపు తాను తయారుచేసే సౌందర్యోత్పత్తి





కాలాన్ని బట్టి మారే వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలనుకుంది. ఈ ఆలోచనలన్నీ రంగరించి 'ఫాక్స్‌టేల్' పేరుతో చర్మ సౌందర్య ఉత్పత్తుల వ్యాపారాన్ని ప్రారంభించిందామె. జిడ్డు చర్మతత్వం దగ్గర్నుంచి మొటిమలు-మచ్చలున్న చర్మం దాకా.. ఆయా చర్మతత్వాలను పరిగణనలోకి తీసుకొని విభిన్న సౌందర్యోత్పత్తుల్ని తయారుచేస్తున్నాం. విటమిన్ 'సి' సీరం, సన్‌స్క్రీన్, మాయిశ్చరైజర్, ఫేస్‌వాష్, మొటిమల్ని నివారించే జెల్‌తో పాటు ట్రావెల్ కిట్‌నీ ప్రత్యేకంగా అందిస్తున్నాం. వీటి తయారీ కోసం వాడే ముడి పదార్థాలన్నీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రయోగశాలల్లో పరీక్షించాకే ఉపయోగిస్తున్నాం. ఇక భవిష్యత్తులో ప్రతి మహిళ సౌందర్య అవసరాలు తీర్చే మరిన్ని పదార్థాల్ని, సరికొత్త ఉత్పత్తుల్ని రూపొందించాలన్న దిశగా యోచిస్తున్నాం.' అంటోన్న రోమిత.. మరోవైపు సోషల్ మీడియా వేదికగానూ ఆయా సౌందర్య సమస్యల ద్వారా పరిష్కార మార్గాలు సూచిస్తోంది. 'నా జెండర్‌ని గుర్తించాలని ఎప్పుడూ అనుకోలేదు. కానీ ఇప్పుడు నేను ఒక మహిళా వ్యాపారవేత్తను అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నా.. అంటోన్న రోమిత.. ప్రస్తుతం తన వ్యాపారంలో కోట్లు గడిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతోంది. ❑

# వారానికి మూడు సార్లు ఈ టీ

గ్రీన్ టీ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మనందరికి తెలిసిందే. కాగా వారానికి మూడు సార్లు గ్రీన్ టీ తాగితే మనిషి జీవితకాలం పెరగడంతో పాటు గుండెపోటు, స్ట్రోక్ ముప్పులను నివరించవచ్చని ఎన్నో అధ్యయాలు స్పష్టం చేశాయి. కాగా గ్రీన్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్స్‌తో హృదయం పదిలంగా ఉండటంతోపాటు ఎక్కువకాలం ఆరోగ్యకరంగా జీవించేందుకు దోహదపడుతుం దని పరిశోధకులు తేల్చారు. కానీ గ్రీన్ టీ ఏ సమయంలో తీసుకోవాలో కూడా చాలా ముఖ్యమని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు. కొన్ని సమయాలలో గ్రీన్ టీని తీసుకోవద్దని నిపుణులు పేర్కొంటున్నారు.

**రాత్రి పడుకునే ముందు :** మీరు నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారా, అయితే గ్రీన్‌టీ తీసుకునే సమయంలో జాగ్రత్త వహించాలి. రాత్రి పడుకునే ముందు గ్రీన్ టీని సేవిస్తే నిద్రలేమి సమస్యలు ఎదురు కావచ్చు. గ్రీన్ టీలోకెఇన్ ఉండడంవల్ల నిద్ర ప్రేరిపిత మెలటోనిన్ విడుదలను అడ్డుకుంటుంది.

**ఉదయాన్నే గ్రీన్ టీ విషయంలో జాగ్రత్త :** ఉదయాన్నే లేచిన వెంటనే ఖాళీ కడుపుతో గ్రీన్ టీని సేవించడం అనారోగ్యమని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, పాలీఫినాల్స్ గ్యాస్ట్రిక్ యాసిడ్ లను ప్రేరేపించి, జీర్ణక్రియ సమస్యలు ఎదురయ్యే అవకాశముంది. అందుకే ఉదయాన టిఫిన్ చేశాక గ్రీన్‌టీని సేవించడం ఆరోగ్యకరం.

**గ్రీన్‌టీతో మందులు వేసుకుంటే అంతే :** ఏదయినా వ్యాధితో బాధపడుతున్నట్లయితే కొందరు ఓ కప్పు గ్రీన్‌టీతో మందులు వేసుకుంటారు. కానీ అలా మందులు వేసుకోవడం ఆరోగ్యానికి హానికరం, మందులలో ఉండే కెమికల్స్ గ్రీన్ టీతో కలిసిన క్రమలో అసిడిటీ సమస్యలు తలెత్తె అవకాశముంది.

**భోజన సమయంలో జాగ్రత్త :** సాధారణంగా గ్రీన్ టీ సేవిస్తే జీర్ణకక్రియ సమస్యలకు ఎంతో ఉపయోగం. కానీ మధ్యాహ్న భోజం తరువాత గ్రీన్‌టీ సేవిస్తే భోజం నుంచి లభించే పోషక విలువలు తగ్గి, పోషకాహార లోప సమస్యలు తలెత్తె అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ❑

**చెలీ చిట్కా**

చీమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో దాల్చిన చెక్క పెడితే అవి అక్కడి నుంచి వెళ్లిపోతాయి. ❑



# వేసవిలో ఆ సమస్యలు ఇబ్బంది పెట్టకుండా..

జిడ్డు చర్మం, మొటిమలు, వేడి వల్ల చర్మం పొడిబారడం.. ఇలా సమ్మర్ వస్తోందంటే చాలు.. ఇబ్బంది పెట్టే సమస్యలెన్నో! వీటన్నింటి నుంచి విముక్తి పొందడానికి చాలామంది చాలా రకాల ప్రయత్నాలే చేస్తుంటారు. ఈ క్రమంలో సౌందర్య సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టక తప్పదు.





**స్నానానికి ముందు వద్దు...** చర్మ సౌందర్యాన్ని దెబ్బతీసే వాటిలో మృత కణాలు కూడా ఒకటి. వీటివల్ల చర్మం డల్‌గా కనిపిస్తుంది. ఇవి చర్మానికి పోషకాలు అందకుండా చేసి, చెమట గ్రంథుల్ని మూసుకుపోయేలా చేస్తాయి. ఫలితంగా మొటిమలు, మచ్చలు.. వంటివి ఏర్పడతాయి. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా వీటిని తొలగించుకోవడం అవసరం. ఇందుకోసం స్నానం చేయడానికి ముందే ఏదైనా ఎసెన్షియల్ నూనెతో చర్మాన్ని మసాజ్ చేసుకోవాలి. ఆపై స్నానం చేసి.. మీ చర్మతత్వానికి సరిపోయే స్క్రబ్ సహాయంతో మృత కణాలను తొలగించుకోవాలి. ఫలితంగా చర్మానికి ఎలాంటి హానీ కలగకుండా వాటిని సులభంగా వదిలించుకోవచ్చు.

**తేమనందించడం ముఖ్యం....** అవాంచిత రోమాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవడం సహజమే. ఇందుకోసంవివిధ రకాల క్రీములు వాడడం, పదే పదే వ్యాక్సింగ్ ట్రీట్‌మెంట్లు చేయించుకోవడం.. వంటివి చేస్తుంటారు. చాలామంది. అయితే వీటివల్ల చర్మం ఇరిటేట్ అయి ఎరుపెక్కడం, దురద రావడం.. ఇలా పలు సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి అవాంచిత రోమాలను తొలగించుకోవడానికి ముందు, తర్వాత ఆ ప్రదేశంలో చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడం తప్పనిసరి. ఇందుకోసం చర్మతత్వాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ క్రీమ్‌లను ఎంపిక చేసుకోవాలి. వీటిలోని గ్లిజరిన్ చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి ఎలాంటి చర్మ సంబంధిత సమస్యలు ఎదురవకుండా చేస్తుంది. అలాగే వ్యాక్సింగ్ చేయించుకునే వారు పదే పదే కాకుండా.. వ్యాక్సింగ్‌కి, వ్యాక్సింగ్‌కి మధ్య కనీసం పదిహేను రోజులైనా గ్యాప్ తీసుకోవడం పదే పదే కాకుండా. వ్యాక్సింగ్‌కి, వ్యాక్సింగ్‌కి మధ్య కనీసం పదిహేను రోజులైనా గ్యాప్ తీసుకోవడం తప్పనిసరి. ఇలా షేవ్ చేసుకున్న వెంటనే పూల్స్, బీచ్‌లలోని నీటిలో ఈతకొట్టడం సరికాదు. దీనివల్ల ఆ నీటిలోని క్లోరిన్, ఉప్పు, సూర్యరశ్మి.. తదితర అంశాల వల్ల చర్మంపై ట్యాన్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబటివ్వ కనీసం 24 గంటల సమయమైన గ్యాప్ తీసుకోవాలి.

చర్మం మెరుపుకోసం.. మనం తీసుకునే ఆహారం సైతం మేని మెరుపుపై ప్రభావం చూపిస్తుంది. అందుకే వేసవి కాలంలోనూ చర్మాన్ని తాజాగా మార్చుకోవడానికి, మెరిపించుకోవడానికి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. ఫలితంగా మచ్చలేని మెరిసే చర్మం సొంతమవుతుంది.

**ఇరవై నిమిషాల ముందు...** ఏ కాలమైన బయటికి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి. ఎందుకంటే ఇది ఎండ నుంచి మన చర్మాన్ని కాపాడుతుంది. అయితే దీని అవసరం వేసవి కాలంలో మరింత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి బయటికి అడుగుపెట్టే ముందు కచ్చితంగా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. అది కూడా బయటికి వెళ్లడానికి కనీసం 20 నిమిషాలు ముందే రాసుకోవాలంట. అంతేకాదు. ఇంటికి చేరుకున్న తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం తప్పనిసరి. అలాగే చర్మాన్ని తేమగా ఉంచుకోవడానికి మాయిశ్చరైజర్ రాసుకోవడమూ మర్చిపోవద్దు. అది కూడా చర్మతత్వాన్ని బట్టి ఎంచుకోవాలి. ❑

# కీడుకు ప్రతికీడు చేయకూడదు..



'అమజ్యా దైవజనుని చూచి-ఇశ్రాయేలువారి సైన్యమునకు నేనిచ్చిన రెండు వందల మణుగుల వెండికి ఏమి చేసెదమని అడిగినందుకు-దీనికంటె మరి యధికముగా యెహోవా నీకు ఇయ్యగలడని ఆ దైవజనుడు ప్రత్యుత్తరమిచ్చెను' (2 దినవృత్తాంతములు 25:9). మననుంచి ఎవరైనా డబ్బుకాని, ఆస్తిపాస్తులు కాని, లేదా ఇతరమైనవి ఏవైనా తీసుకుంటే విశ్వసించడం అన్నివిధాలా మంచిది. కొన్నిసార్లు మనకు నష్టం కలగవచ్చు. అయినా మౌనంగా దేవుడి సన్నిధిలో ప్రార్థించినప్పుడు దేవుడు మరొక మార్గంలో మనకు రెండింతలు ఇస్తాడు. 'యెహోవా మనకు న్యాయాధిపతి యెహోవా మన శాసనకర్త యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును' (యెషయా 33:22), అంతేకాదు 'మనుష్యులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు. రాజులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు' (కీర్తన 118:8).



మనం పోట్లాడం, గొడవలకు దిగడం సహజం. అయితే దేవుడిని విశ్వసించేవారు ఇలాంటి గొడవలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే దేవుడే మనపక్షాన పోరాడి, మనకు న్యాయం చేస్తాడు. లేదా రెండింతలుగా ఇస్తాడు. యోబు గురించి మనకు తెలిసిందే. అతడు తన ఆస్తిపాస్తులన్నింటిని, పిల్లల్ని పోగొట్టుకున్నాడు. కానీ దేవుడియందు విశ్వాసాన్ని విడిచిపెట్టలేదు. తన భక్తిమార్గాన్ని అనుసరించడం మానలేదు. తన నీతిమార్గంలో పయనించడం ఆగిపోలేదు. తద్వారా దేవుడే యోబు పిల్లల్ని బ్రతికించడంతోపాటు ఆస్తిని మరింత అధికంగా పెంచాడు. చాలామంది విశ్వాసులు తమ ఆస్తిపాస్తుల కోసం, డబ్బు కోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తుంటారు. అయితే కోర్టులు, పోలీసులను నమ్ముకోవడం కంటే దేవుడిని నమ్ముకొంటే, ఆయన మనకు న్యాయం చేస్తాడు. కాబట్టి తమకు అన్యాయం జరిగిందని విశ్వాసులు చింతించాల్సిన అవసరం లేదు. దానికోసం పోరాడాల్సిన పని అంతకన్నా లేదు. దేవుడి సన్నిధిలో ప్రార్థిస్తే చాలు, ఆయనయందు విశ్వాసం ఉంచితే తప్పకుండా న్యాయం జరుగుతుంది. ఇది సత్యం. 'ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి-పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది' (రోమా 12:19). అలాగని మన శత్రువులు నాశనం కావాలని కోరుకోకూడదు. వారు రక్షణ పొందాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాలి. అప్పుడే దేవుడి దీవెనల్ని మనం పొందగం.

-పి.వాణిపుష్ప

# కారప్పొడి రుచులు

## కొబ్బరి పొడి..

**కావసలినవి :** ఎండుకొబ్బరి చిప్పలు: రెండు, ఎండుమిర్చి: పావుకిలో, వెల్లుల్లి రెబ్బలు : సెనగపప్పు: 3 టేబుల్‌స్పూన్లు, మినపప్పు: టీస్పూను, నూనె: అరటీస్పూను, జీలకర్ర: 3, టేబుల్‌స్పూన్లు, ఉప్పు : తగినంత, కరివేపాకు: పది రెబ్బలు

**తయారుచేసే విధానం :** బాణలిలో నూనె వేసి ఎండుమిర్చి, సెనగపప్పు వేసి వేయించి తీయాలి. తరవాత ఎండు కొబ్బరిముక్కలు, వెల్లుల్లి, కరివేపాకు కూడా వేసి వేయించి చల్లారనివ్వాలి. ఇప్పుడు ఇవన్నీ కలిపి మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి.





**తయారుచేసే విధానం :** బాణలిలో నూనె వేసి కాగాక దనియాలు వేసి వేయించి తీసి చల్లారనివ్వాలి. బాణలిలో సెనగపప్పు, మినపప్పు వేసి వేగనివ్వాలి. తరవాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి తీయాలి. తరవాత చింతపండు, వెల్లుల్లి కూడా వేసి ఓ నిమిషం వేయించి తీయాలి. చల్లారిన తరవాత ఇప్పుడు అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేసి తీయాలి.

## పుదీనా కారం పొడి

**కావలసినవి :** పుదీనా : రెండు కట్టలు (పెద్దవి), నూనె : టీస్పూను మినపప్పు : 3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు: పావుకప్పు, ఎండుమిర్చి : నాలుగు, ఇంగువ : చిటికెడు, చింతపండు : కొద్దిగా, మిరియాలు : అరటీస్పూను, జీలకర్ర : టీస్పూను, ఉప్పు : రుచికి సరిపడా.

**తయారుచేసే విధానం :** బాణలిలో నూనె వేసి కాగాక మినపప్పు, సెనగపప్పు, ఎండుమిర్చి ఇంగువ, చింతపండు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేసి వేగనివ్వాలి. ఇప్పుడు చల్లారిన తరవాత అన్నీ కలిపి మిక్సీ లో వేసి పొడి చేయాలి.



## వెల్లుల్లి కారం



**కావలసినవి :** ఎండుమిర్చి : 15, వెల్లుల్లి: ఆరు రెబ్బలు, నూనె: 2, టేబుల్‌స్పూన్లు, మినపప్పు : టేబుల్‌స్పూను, చింతపండు : చిన్న నిమ్మకాయంత, ఉప్పు : సరిపడా.

**తయారుచేసే విధానం :** 1. బాణలిలో నూనె వేసి కాగాక ఎండు మిర్చి మినపప్పు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేసి వేగనివ్వాలి. విడిగా మరో పాన్‌లో వెల్లుల్లి రెబ్బలు వేసి వేయించాలి. అన్నీ చల్లారాక మిక్సీలో వేసి పొడి చేయాలి.

## పల్లీల పొడి



**కావలసినవి :** పల్లీలు: కప్పు, ఎండుమిర్చి : 12, వెల్లుల్లి రెబ్బలు : ఆరు, జీలకర్ర : 2టీస్పూన్లు, ఎండుకొబ్బరి పొడి : 2, టేబుల్‌స్పూన్లు : ఉప్పు : రుచికి సరిపడా, నూనె : టీస్పూను.

**తయారుచేసే విధానం :** పల్లీలే వేయించి పొట్టు తీసి పక్కన ఉంచాలి. అదే పాన్‌లో నూనె వేసి ఎండుమిర్చి ఓ నిమిషం వేగాక జీలకర్ర వేసి ఓ నిమిషం వేయించి దించాలి. చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. తరవాత వెల్లుల్లి, వేయించిన పల్లీలు కూడా వేసికచ్చాపచ్చాగా పొడి చేసి తీయాలి.

## నల్ల కారం

**కావాలసినవి :** ధనియాలు : కప్పు, మినపప్పు: 3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు : 3 టేబుల్‌స్పూన్లు, ఎండుమిర్చి : 20 కరివేపాకు : 2 రెబ్బలు, చింతపండు : నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, నూనె: 2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడాలి.

## పప్పుల పొడి.


**కావలసినవి :** ఎండు మిర్చి : 30, కొబ్బరి తురుము : 4 టీస్పూన్లు, ఉప్పు : తగినంత, చింతపండు: టేబుల్‌స్పూను, సెనగపప్పు: 2 టేబుల్‌స్పూన్లు, పెసరపప్పు : 2 టేబుల్‌స్పూన్లు, మినపప్పు: 2, టేబుల్‌స్పూన్లు, పంచదార : టీస్పూను, నెయ్యి: 2 టీస్పూను, కరివేపాకు : కొద్దిగా .

**తయారుచేసే విధానం :** బాణలిలో ఎండుమిర్చి, కొబ్బరి వేసి ఐదు నిమిషాలు వేయించి పక్కన ఉంచాలి. తరవాత సెనగపప్పు, పెసరపప్పు, మినపప్పువేసి వేయించి చల్లార నివ్వాలి. ఇప్పుడు ఇవన్నీ కలిపి మెత్తగా పొడి చేయాలి. బాణలిలో నెయ్యి వేసికాగాక కరివేపాకు వేసి వేయించి పొడిలో కలిపి నిల్వ చేయాలి. ❑



# నితిన్, రష్మిక చిత్రం ప్రారంభం

సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో సినిమాలంటే ఎపుడూ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది.. పెద్ద బ్యాకింగ్ ఉన్న సినిమాలంటే క్రేజ్ రెట్టింపు అవుతుంది.. వీఎన్ఆర్ ట్రియో -వెంకీ కుడుముల- నితిన్-రష్మిక తమ గత చిత్రం భీష్మ కంటే పెద్దవిజయాన్ని





అందించటానికి రెడీ అయ్యారు. ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ భారీ ఎత్తు నిర్మించనుంది.. అనౌన్స్‌మెంట్ వీడియో ఫన్నీగా ఉండటంతో మేకర్స చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేశారు.. ఈచిత్రం మంచి వినోదాత్మకంగా, మరితం అడ్వెంచర్‌గా ఉంటుందని హామీ నిచ్చారు.. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా ఈ డెడ్లీ కాంబినేషన్‌లోని క్రేజీ ప్రాజెక్ట శనివారం గ్రాండ్‌గా ప్రారంభమైంది... ముహూర్తం షాట్‌కు మెగాస్టార్ చిరంజీవి క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ దర్శకుడు బాబీ కెమెరా స్విచ్చాన్ చేశారు. గోపీచంద్ మలినేని తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. హను రాఘవపూడి, బుచ్చిబాబు సాన స్క్రిప్టును మేకర్స్‌కు అందజేశారు.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మితస్తున్న ఈచిత్రంలో ప్రముఖ తారాగణం, అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. నటకిరీటీ రాజేంద్రప్రసాద్ , వెన్నెల కిశోర్ ఈచిత్రంలో భాగం కానున్నారు.. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.



## సాగసుకే సోకు.. మెలోడీ సాంగ్

సిక్స్ టీన్స్ సీక్వెల్‌గా ఆ చిత్ర మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ ఇతివృత్తాంతంతో తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం రిస్క్... ఈచిత్రానికి సంబంధించిన ఫస్టసింగిల్ లవ్లీ రొమాంటిక్ మెలోడీగా ఘంటాడి కృష్ణ కంపోజ్ చేశారు.. పాపులర్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు.. సొగసుకే సోకు..తెలుగులో ను ఆలపించారు. మార్చి 24న శుక్రవారం సాయంత్రం 6.05 గంటలకు




విడుదల చేయనున్నట్టు తెలిపారు. ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ అధినేత యలమంచిలి రవిశంకర్, హీరో ఆదిత్య ఓం, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం రామకృష్ణారావు, సామాజికవేత్త దుండ్ర కుమారస్వామి, రావి సురేష్‌రెడ్డి, గడ్డం రవి, విజయ్ వర్మ, దర్శకుడు ఆర్‌కే నటీనటులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగు లిరికల్ సాంగ్‌ను నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు విడుదలచేశారు. కార్యక్రమంలో తెలుగు మోషన్ పోస్టర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ యలమంచిలి రవి, హిందీ లిరికల్ సాంగ్‌ను విడుదల చేసిన హీరో ఆదిత్యఓం, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం రామకృష్ణారావు, సామాజికవేత్త దుండ్ర కుమారస్వామి, చిత్ర

## 'సత్యం వధ ధర్మం చెర'

వి.శ్రీనివాస్ ఆర్ట్ క్రియేషన్స్, త్రిదేవ్ క్రియేషన్స్ పతాకంపై నిమ్మగడ్డ దర్శకత్వంలో ఎదుబాటి కొంబయ్య నిర్మిస్తున్న చిత్రం ('సత్యం వధ ధర్మం చెర'.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 31న విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు బాబు నిమ్మగడ్డ మాట్లాడుతూ, కథలు చిన్న పిల్లలకి నిద్ర పుచ్చటానికి



చెబుతూ ఉంటామని, కానీ పెద్ద మనుషులను మేలుకొలపటానికి కూడ కొన్ని కథలు చెప్పాలని అన్నారు. సత్యం వధ ధర్మం చెర. చిత్ర కథ మన జీవితంలో ప్రతిరోజు ంజరిగే సంఘటనలే అన్నారు.. మనం ప్రతిరోజు ఇలాంటి వార్తలు పేపర్‌లో చదువుతూ ఉంటామని అన్నారు. మన రాజ్యాంగం చాలా గొప్పది అని చెబుతూ, మన చట్టం చాలా గట్టిది అన్నారు. కానీ బాధితుడు చిన్నవాడు కారకుడు పెద్దవాడు అయితే ఈ చట్టం రకరకాలుగా పనిచేస్తుందన్నారు. నిజంగా చట్ట ఎలా పనిచేయాలో మా చిత్రంలో చూపించామన్నారు.. సమాజంలో జరిగిన కొన్ని యదార్ధ సంఘటనల ఆధారంగా కథను తయారు చేయటం జరిగిందన్నారు.. సినిమా చాలా బాగా వచ్చిందని, మార్చి 31న విడుదల కానుందని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ పూజ, నటి మధుబాల తదితరులు మాట్లాడారు. ఈచిత్రంలో స్వాతి విఘ్నేశ్వరి, అల్లు రమేష్, రోహిణి, కీర్తి రాజా, రాజా, బద్రీనాద్, సాగర్, సతీ, సుధానిసా,రాధికా చౌదరి, మధుబాల, బాబు బంగారు, తదితరులునటిస్తున్నారని తెలిపారు.



**నాని హీరోగా నటిస్తున్న చిత్రం 'దసరా'.. పాన్ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. టీజర్, పాటలకు అనూహ్య స్పందన వచ్చిందనే సంగతి తెలిసిందే.. ఈచిత్రం నుంచి దసరా స్పెషల్‌గా విడుదలైన ప్రమోషన్స్ జోరందుకున్నాయి. ఈనేపథ్యంలో అయన మాటల్లోనే..**

## ఛాలెంజింగ్‌గా అన్పించింది: కీర్తిసురేష్

దసరా చిత్రంలో సవాల్‌తో కూడుకున్న పాత్ర చేశా..మేకప్ వేయటానికి తీయటానికి కూడ కొన్ని గంటలు పట్టింది.. ధుమ్ము, బొగ్గు ఇలా రస్టిక్ బ్యాక్‌డ్రాప్‌లో షూట్ చేశామన్నారు. ఒకింత మళ్లీ మామూలు స్థితికి రావటానికి చాలా సమయం పట్టేది.. తెలంగాణ యాస మాట్లాడే పాత్ర మొదట కష్టం అన్పించేది.. ఆ తర్వాత అలవాటై పోయింది.. ఇందులో నా పాత్ర పేరు వెన్నెల.. నా కెరీర్‌లో పోషించిన ఓ ఛాలెంజింగ్ రోల్ ఇది.. ఈ పాట కనెక్ట్ అవుతుంది. ఒక సినిమాతో ఒక ఫీల్ ఉంటుంది.. సినిమా పూర్తిచేసిన తర్వాత కూడ దాంతో ఒక ఎమోషనల్ కనెక్షన్ ఫీలవుతాం.. మహానటికి ఉండేది.. ఇపుడు దసరాకు వచ్చింది.. ఈచిత్రం కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈకథను నమ్మి అద్భుతంగా రాసుకున్నారు. ఏ పాత్ర ఎలా ఉండాలో ఆయనకి క్లారిటీ ఉంది.. దర్శకుడు పాత్ర కథనీ ఒక మీటర్‌లో అనుకుంటారు. తర్వాత నేను ఎలా చేయాలని అనుకుంటున్నాను.. దర్శకుడు ఏం కోరుకుంటున్నారు.. దాన్ని అర్థం చేసుకని క్యారక్టర్‌ని ఎలా బిల్డ్ చేయాలనే భావనతో ప్లెక్సీని ఏర్పాటుచేశామన్నారు.

## 'రావణాసుర' ట్రైలర్ రిలీజ్‌డేట్



రవితేజ హీరోగా, సుధీర్‌వర్మ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్ర ం 'రావణాసుర'.. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ఇప్పటికే ఈసినిమా టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్‌కు సమయం ఆసన్నమైంది.. మైండ్ బ్లోయింగ్ పోస్టర్ ద్వారా రావణాసుర ట్రైలర్‌ను మార్చి 30న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. పోస్టర్‌లో రవితేజ ఫెరోషియస్‌గా కన్పిస్తున్నారు. చేతులు పైకెత్తి ఒక చేతిలో తుపాకీతో ఇంటెన్స్‌గా కన్పిం చారు.. బ్యాగ్రౌండ్‌లో న్యాయ దేవత నీడ, కోర్టు గది తగలబడి పోవటం చూడవచ్చు.. ట్రైలర్‌లో ఎలిమెంట్స్‌తో హైలీ ఇంటెన్స్ ఉంటుందని పోస్టర్ తెలియ జేస్తోంది.. ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా రాబోతోంది.

## సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ 'విరూపాక్ష'

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ విరూపాక్ష... సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ చందు దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపూ బాపినీడు బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బిబిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..



పాన్ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, హిందీ భాషల్లో ఈచిత్రం ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ఈచిత్రం ప్రమోషన్లలో భాగంగా ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రానికి అనూహ్య స్పందన లభించింది.. ముఖ్యంగా ఇటీవల విడుదలైన టీజర్ అందరిలో ఆసక్తి నెలకొల్పింది.. తాజాగా ఈచిత్రం నుంచి నచ్చావులే.. నచ్చావులే . అనే లిరికల్ సాంఘ్‌ను విడుదల చేశారు.. కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ స్వరాలు అందించారు.. కృష్ణకాంత్ సాహిత్యం అందించారు.. కార్తీక్ ఆలపించారు.. 1990లో జరిగే కథలో ఓ ప్రాంతంలో ప్రజలు విచిత్రమైన సమస్యతో బాధపడుతుంటారు.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపటానికి కథానాయకుడు సాయిధరమ్‌తేజ్ ఏం చేశారనేది అసలు కథఅని టీజర్‌ను చూస్తే తెలుస్తోంది.. అయితే ఈచిత్రంలో ప్రతిసన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా థ్రిల్లింగ్‌గా ఉంటుందని మేకర్స్ తెలిపారు.. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం నేపథ్య సంగీతం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయని అంటున్నారు. ఈచిత్రానికి జివియస్

## యాక్షన్ కామెడీగా ప్రేక్షకుల ముందుకు



ప్రపంచ వ్యాప్తంగా ఫాంటసీ యాక్షన్ కామెడీ చిత్రాలు ఇష్టపడే వారిని మార్చి 31న డూం జియన్స్ అండ్ డ్రాగన్స్ హానర్ అమాంగ్ థీవ్స్ చిత్రం అలరించబోతోంది... జాన్ ఫ్రాన్సిస్ డాలీ, జోనాథన్ గోల్డ్‌స్టిన్ దర్శకత్వం వహించారు. 2023 అమెరికన్ ఫాంటసీ హీస్ట్ యాక్షన్ కామెడీ చిత్రమిది.. వీరు క్రిస్ మెక్‌కే, గిలియో కథ నుంచి మైఖేల్ గిలియోతో కలిసి స్క్రిప్టును రచించారు.. ఈ ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌ను పారమౌంట్ (ఇండియా), వయాకామ్ 18 స్టూడియోస్ ద్వారా విడుదల అవుతుంది.. సోనీ పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. క్రిస్ సైన్, సోఫియా లిల్లిస్, మిషెల్లీ రోడ్రిగ్వెజ్, జస్టిస్ స్మిత్, డైసీ హెడ్ తదితరులు నటించారు.. ఈసినిమా ఓ ప్రత్యేకతను సంతరించుకుంది.. ఈ కథ ఇండోర్‌లో ఆడే డ్రాగన్‌న రోల్ ప్లేయింగ్ గేమ్. సాహసమైన ఆట.. ఆటగాళ్లు టేబుల్ టాస్ చుట్టూ కూర్చుంటారు.. వారిలో ఒకరు చెరసాల పాత్రను పోషిస్తారు. వారి పాత్ర చర్యలు, ఇతర పాత్రలతో పరస్పర చర్యలు ..ఈ గేమింగ్ అడ్వెంచర్ యొక్క ముఖ్య సారాంశం.. ఈచిత్రం టేబుల్ టాస్ రోల్‌ప్లే ఆధారంగా రూపొందించారు. ఇందులో ఒక తెలివైన దొంగ బ్యాండ్‌తో చేతులు కలుపుతాడు.. ఆ తర్వాత ఏమైంది. అనేది మిగిలిన సినిమా ..

## ఇంత స్పందన వస్తుందని ఊహించలేదు: కృష్ణవంశీ

ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ ఈసారి చాలా గ్యాప్ తీసుకున్నారు.. ఆయన తాజా చిత్రంగా రూపొందిన 'రంగమార్తాండ' ఉగాది పండుగ ందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మధ్య మరాఠీలో వచ్చిన నటసామ్రాట్ సినిమాకు ఇది రీమేక్.. రంగమార్తాండగా బిరుదు అందుకున్న ఓ రంగస్థల నటుడు , నిజజీవితంలో తన ముందు నటించేవారి కారణంగా ఇబ్బం దులు పడటమే ఈ కథ..



ఈసినిమాలో బ్రహ్మానందం హాస్పి టల్‌లో ఉన్నపుడు ప్రకాష్‌రాజ్ చూడటానికి వస్తారు. గతంలో తాము అమెరికాలో ప్రదర్శించిన 'కురుక్షేత్రం' నాటకంలోని దుర్యోధనుడు. కర్ణుడికి సంబంధించిన డైలాగులను గుర్తుచేసుకుంటారు.. హాస్పిటల్ బెడ్‌పై ఉన్న బ్రహ్మానందం కర్ణుడిగా చెప్పే డైలాగులకు ప్రేక్షకులు కన్నీరు పెట్టుకుంటారు.. తాజా ఇంటర్వ్యూలో ఈసీన్ గురంచి కృష్ణవంశీ ప్రస్తావించారు. నటసామ్రాట్ సినిమాలో 'కురుక్షేత్రం'లో భీష్ముడు అంపశయ్యపై ఉండగా, శ్రీకృష్ణుడు వస్తాడు.. అపుడు వారిద్దరి మధ్య జరిగిన సంభాషణను ఈ సందర్భంలో పెట్టారు.. ఎందుకో నాకు అది కరెక్టుగా అన్పించలేదన్నారు. అందుకే ఆ సందర్భంలో దుర్యోధనుడు-కర్ణుడు పాత్రల మధ్య సంభాషణ పెట్టానని అన్నారు.. ఆ సీన్ అలా మార్చటం వలన ప్రేక్షకులను కదిలించి వేస్తోందన్నారు. అనూహ్యమైన స్పందన వస్తోందని కృష్ణవంశీ తెలిపారు.

## 'గేమ్ ఆన్' మూవీ విశేషాలు

గీతానంద్, నేహా సోలంకి హీరోహీరోయిన్లుగా నటిస్తున చిత్రం 'గేమ్ ఆన్'. కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్స్, గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రూపొందుతోంది.. రవి కస్తూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తుమ్ముడి దర్శకత్వంలో అన్న హీరోగా నటించటం విశేషం. మధుబాల, ఆదిత్యమీనన్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి 'పడిపోతున్న ' అనే సెకండ్ సింగిల్‌ను యూనిట్ విడుదల చేసింది..నిర్మాత కస్తూర రవి మాట్లాడుతూ, గతంలో విడుదల చేసిన టైటిల్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. దర్శకుడు దయానంద్ మాట్లా డుతూ, రొటీన్ చిత్రాలకు భిన్నంగా ఈచిత్రం ఉంటుందన్నారు. అన్ని రకాల ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే నమ్మకం ఉందన్నారు.



# చంద్రయాన్-3 జూన్‌లోనే

## ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), మార్చి 25 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగం జూన్ నెలలోనే ఉంటుందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శ్రీహరికోట నుంచి ఆదివారం జరగనున్న ఎల్‌విఎం3 ఎం3 రాకెట్ ప్రయోగ విజయాన్ని కోరుతూ శనివారం ఆయన సూళ్లూరుపేటలోని పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీచెంగాళమ్మ ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎల్‌విఎం4 రాకెట్ ద్వారా ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగం జూన్ నెలలో శ్రీహరికోట నుంచి జరుపుతామన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు మొదలైనట్లు ఆయన చెప్పారు. అయితే దీనికి ముందు పిఎస్‌ఎల్‌వి సి-55, మరో జిఎస్‌ఎల్‌వి మార్క్2 రాకెట్ ప్రయోగాలు ఉంటాయని చెప్పారు. పిఎస్‌ఎల్‌వి ద్వారా సింగపూర్‌కు చెందిన కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగిస్తామన్నారు. ఈ ప్రయోగం ఏప్రిల్ మూడో వారంలోనే జరుపుతామని సోమనాథ్ చెప్పారు. జిఎస్‌ఎల్‌వి మార్క్2 ఆ తర్వాత ఉంటుందని, అనంతరం చంద్రయాన్-3, ఆ వెంటనే ఆదిత్య ఎల్1 ప్రయోగాలు కూడా శ్రీహరికోట నుంచి చేపడతామన్నారు. బహుశా పిఎస్‌ఎల్‌వి రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1 ప్రయోగం ఈ ఏడాది జూన్‌లోనే జరపవచ్చని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఆదివారం శ్రీహరికోట నుంచి జరపనున్న ఎల్‌విఎం3, ఎం3 రాకెట్ ప్రయోగానికి సంబంధించి అన్ని పనులు సక్రమంగా జరుగుతున్నట్లు చెప్పారు. భూమికి 450 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో 36 కమర్షియల్ ఉపగ్రహాలను చేరవేస్తున్నామని, అనంతరం మరిన్ని కమర్షియల్ ఉపగ్రహాలకు కూడా ఇస్రోతో ఒప్పందానికి వన్‌వెబ్ వంటి సంస్థలు ముందుకు రావచ్చని తెలిపారు. ప్రైవేటు రాకెట్ల ప్రయోగాల గురించి ఆయన మాట్లాడుతూ ఇప్పటికే స్కైరూట్ వారి రాకెట్‌ను మన షార్ నుంచి విజయవంతంగా ప్రయోగించామని, త్వరలోనే అగ్నికుల్ వారి ప్రయోగం ఇక్కడే జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి లాంచ్ ప్యాడ్ల వంటివి సిద్ధం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గత రెండు మూడురోజులుగా బిజీబిజీగా ఉన్నారు. ఒకవైపు అంతరిక్ష పరిశోధనలు, మరోవైపు అంతరిక్ష ప్రయోగాలలో ఆయన క్షణం తీరిక లేకుండా గడుపుతున్నప్పటికీ ఆనవాయితీని మరచిపోకుండా సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయానికి వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. రెండురోజుల క్రితం క్రూమాడ్యూల్ పరిశోధన ప్రయోగాన్ని దగ్గరుండి నిర్వహించిన ఛైర్మన్, శనివారం మొత్తం శ్రీహరికోటలోని ప్రయోగవేదికల సందర్శనతో పాటు భవిష్యత్ ప్రయోగాల గురించి ఇస్రో సీనియర్ అధికారులు, షార్ శాస్త్రవేత్తలతో చర్చించారు.


శనివారం సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తదితరులు


శనివారం కర్ణాటక చిక్‌బల్లాపూర్‌లోని విశ్వేశ్వర్య మూజియంను సందర్శించిన ప్రధాన మోడీ

## ఉజ్వల సబ్సిడీ కొనసాగింపు గృహిణులకు ఎంతోమేలు

### ప్రధాని మోడీ ట్వీట్

**న్యూఢిల్లీ, మార్చి 25:** గృహిణులకు అందచేస్తున్న వంటగ్యాస్‌పై సబ్సిడీలను పొడిగించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని, నిరుపేద మహిళలకు పొగలేని పొయ్యిల వాడకంతో ఇందన వినియోగం పెరుగుతుందన్నారు. ఉజ్వల స్కీంపై సబ్సిడీని సిలిండర్‌కు 200రూపాయలు అందచేస్తోంది. ఇప్పటివరకూ కొనసాగిన ఈ సబ్సిడీని మరో ఏడాది పాటు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్రోలియం ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో ఎక్కువ ధరలున్నందున దేశీయంగా కూడా ధరలు పెరుగుతాయి. అయితే సామాన్య మధ్యతరగతి గృహిణుల మేలుకోసం ఉజ్వల సబ్సిడీని ఏడాదిపాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మోడీ పేర్కొన్నారు. ఈ స్కీం వల్ల సుమారు 9.6 కోట్ల కుటుంబాలకు లబ్దిచేకూరుతుందని సబ్సిడీ నేరుగా వారి జన్‌ధన్ ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. స్వచ్ఛఇందన వినియోగంలో మహిళలకు ఆరోగ్య పరంగా ఎంతోమేలుజరుగుతుందని అలాగే జనపనారకు కనీస మద్దతుధరను పెంచడాన్నికూడా మోడీ స్వాగతించారు. దీనివల్ల రైతులకు స్వయంసమృద్ధి, సాధికారత మరింతపెరుగుతుందన్నారు. ప్రభుత్వం ముడి జనుము మద్దతు ధరను క్వింటాలుకు 300రూపాయలుపెంచి మొత్తం ధరను 5050లుగా ప్రకటించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1590, మృతి ఆరుగురు

### దేశంలో మొత్తం బాధితులు 4,47,02,257

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1590 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,02,257కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,62,832 మంది కోలుకోగా 8601మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,824కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,41,020కి చేరగా,79,90,824 మంది వరకు కోలుకున్నారు.1,48,433మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 68,33,284కి చేరింది. అందులో 67,59,501మంది కోలుకున్నారు.71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,75,984కి చేరింది.అందులో 40,35,028 మంది కోలుకున్నారు.40,321మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,013కి చేరింది.అందులో 35,57,414 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు 124 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ తొలి జాబితా



**బెంగుళూరు, మార్చి 25:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు సమరానికి సిద్ధమవుతున్నాయి. తాజాగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్య ర్థుల తొలి జాబితాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలకు 124 మంది అభ్యరులతో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు కమిటీ ఖరారు చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల మొదటి జాబితా ఇదే అంటూ పార్టీ అభ్యర్థుల జాబి తాను ట్విటర్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ప్రకటించన తొలి జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత సిద్ధరామయ్య, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు డికె శివకుమార్ పేర్లు ఉన్నాయి. కాగా డికె శివకుమార్ కనకపుర స్థానం నుంచి పోటీ చేస్తుండగా సిద్ధరామయ్య ఈసారి కోలార్ స్థానం నుంచి కాకుండా వరుణ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇందుకోసం ఆయన కుమారుడు యతీంద్ర తన సీటును త్యాగం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే చీతాపూర్ నుంచి మాజీ ఉపముఖ్యమంత్రి జి.పరమేశ్వర కొరటగెరె స్థానం నుంచి బరిలోకి దిగుతున్నట్లు పార్టీ ప్రకటిం చింది. అయితే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించలేదు. ఈ ఎన్నికలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన తొలి పార్టీ కాంగ్రెస్సే. ఈ ఏడాది మే నెలతో ప్రస్తుత శాసనసభ గడువు ముగియనుంది. ఈ క్రమంలో ఏప్రిల్ మొదటి వారంలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండగా మేలో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. వయసుల వారీగా కాంగ్రెస్ జాబితా 30 ఏళ్ల లోపు 1. 40 లేదా అంతకంటే తక్కువ 12, 50 లేదా అంతకంటే తక్కువ 22, 55 లేదా అంతకంటే తక్కువ 26, 60 లేదా అంతకంటే తక్కువ 19, 60 44 కంటే తక్కువ. తొలి జాబితాలో 20 శాతం లింగాయత్‌లకు కేటాయించారు. పంచమశాలి లింగాయత్ 7, రెడ్డి లింగాయత్ 5, సదర్ లింగాయత్ 3, వీరశైవ లింగాయత్ 3, లిం గాయత్ 4, బంజిగ లింగాయత్ 3, గణిగ లింగాయత్ 2, నోనాబా లింగాయత్ 1గా ఉన్నారు.

## పాస్‌పోర్టు దరఖాస్తుల్లో దక్షిణాది రాష్ట్రాలనుంచే ఎక్కువ!

**న్యూఢిల్లీ, మార్చి 25:** కరోనా ప్రభావం విదేశీ ప్రయాణాలపై పడుతుందని వేసిన అంచనా ఘోరంగా తప్పింది. ట్రావెల్ బ్యాన్‌లు ఎత్తేయడం, పలు దేశాలు నిబంధనల సరలీకరణ గేట్లు తెరవడంతో మళ్లీ విదేశీయానాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో భారత్‌లోపాస్‌పోర్టు దరఖాస్తు సంఖ్య గణనీయంగా పెరగగా అందులో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు అత్యధికంగా పాస్‌పోర్టుల కోసం దరఖాస్తు చేసుకోవడం, మంజూరుకావడం గమనార్హం. దేశంలో లాక్‌డౌన్ శకం ముగిశాక అంటే జూన్ 1,2021 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 28దాకా భారతదేశంలో మంజూరు అయిన పాస్‌పోర్టుల సంఖ్య వివిధ రాష్ట్రాల లిస్ట్‌ను పరిశీలిస్తే అత్యధిక పాస్‌పోర్టుల మంజూరుతో మొదటి స్థానంతో పాటు మొత్తం దక్షిణ భారతదేశ రాష్ట్రాలు టాప్‌టెన్ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో కేరళకు అత్యధికంఆ పాస్‌పోర్టులు మంజూరు అయ్యాయి. 23,69,727 పాస్‌పోర్టులు జారీ అయ్యాయి. ఆ రాష్ట్రం నుంచి వలసలు కొత్త కాదన్న సంగతి తెలిసిందే. ఇక అత్యల్పంగా లక్షద్వీప్‌కు 3,086 పాస్‌పోర్టులు జారీ అయ్యాయి. ఇక అత్యధిక పాస్‌పోర్టులు జారీ అయిన రాష్ట్రాల్లో కేరళ తర్వాతి స్థానంలో మహారాష్ట్ర నిలిచింది. ఆపై వరుసగా ఉత్తర ప్రదేశ్, తమిళనాడు ఉన్నాయి. లిస్ట్‌లో నెక్ట్స్ పంజాబ్, గుజరాత్ అత్యధికంగా పాస్‌పోర్టులు మంజూరు అయ్యాయి. ఇక ఈ లిస్ట్‌లో తర్వాతి ప్లేస్‌లో ఉన్న కర్ణాటకకు 11,29,758 పాస్‌పోర్టులు జారీ అయ్యాయి. ఆ తర్వాతి ప్లేస్‌లో తెలుగు రా ష్ట్రాలు నిలిచాయి. తెలంగాణకు 10,22,887 పాస్‌పోర్టులు, ఏపిలో 7,99,713 పాస్‌పోర్టులు మంజూరు అయ్యాయి. తెలుగు రాష్ట్రాలు మధ్యలో వెస్ట్ బెంగాల్ 8,75,915 పాస్‌పోర్టులతో జాబితాలో నిలిచింది. మొత్తంగా పాస్‌పోర్టులకు దక్షిణ భారతదేశంలో ఎంత డిమాండ్ ఉందన్నది ఈ గణాంకాలు మరోసారి తేటతెల్లం చేశాయి.

## ఆరోగ్యరంగంలో 'మోడల్‌స్టేట్ ' రాజస్థాన్

**జైపూర్, మార్చి 25:** ఆరోగ్యరంగంలో రాజస్థాన్ మోడల్ రాష్ట్రంగా నిలిచిందని రాష్ట్ర ఆరోగ్యమంత్రి పర్సాదిలాల్ మీనా అసెంబ్లీలో వెల్లడించారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో ఏడుశాతం నిధులను ఆరోగ్యరంగంలోనే ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు ఆరోగ్యంగా జీవించే హక్కును కల్పిస్తోందన్నారు. ఆరోగ్యహక్కు బిల్లుపై అసెంబ్లీలో జరిగిన చర్చలో మంత్రి ప్రసంగించారు. సెలక్ట్‌కమిటీ ఈ బిల్లును అసెంబ్లీలోప్రవేశపెట్టింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. ఈసందర్భంగా మీనా మాట్లాడుతూ ప్రజల అభీష్టంమేరకే ఆరోగ్య హక్కు బిల్లు 2022ను అమలుకు తెస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఈబిల్లును సెలక్ట్‌కమిటీకి పంపించిందని అన్నివర్గాల పరిశీలనలు సలహాలు సూచనలు తర్వాతనే ఈ బిల్లు ఆమోదం కోసం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.సభ్యులనుంచి వైద్యులను కూడా ఈ బిల్లుపరిధిలోకి తీసుకురావాలని సూచించారని అన్నారు. ఈబిల్లు అమలు ద్వారా రోగులకు ఆసుపత్రుల్లో వైద్యం నిరాకరించే వీలులేదని, అత్యవసర చికిత్సకు అయ్యే వ్యయం భారంగాపరిణమించి రోగిభరించలేనిపక్షంలో రాష్ట్రప్రభుత్వం ఆ ఖర్చులను తిరిగి చెల్లిస్తుందని తెలిపారు. రాష్ట్ర హెల్త్ అథారిటీ ఇందుకోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందని మంత్రి మీనా స్పష్టం చేసారు. అలాగే ఇందుకు సంబంధించిన ఫిర్యాదులు, పరిశీలన పరిష్కారవ్యవస్థను కూడారాష్ట్ర జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. చికిత్సకోసం వెళ్లినవెంటనే ముందు వైద్యులు రోగికి చికిత్స అందించాలని విధిగా ఈనిబంధన పాటించాల్సి ఉంటుందన్నారు. పెద్ద ఆసుపత్రులకు రాయితీ ధరలపై రాష్ట్రప్రభుత్వం భూములు కూడా కేటాయించిందని గుర్తుచేసారు. అయితే ఈ అసుపత్రులను రైట్‌టు హెల్త్ బిల్లు పరిధిలోనికి తీసుకువచ్చే ప్రత్యేక ప్రొవిజన్లు లేవని స్పష్టంచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి ప్రమాణాలతోకూడిన వైద్య ఆరోగ్యసేవలు అందించేందుకే ఈ ఆరోగ్యహక్కు బిల్లును అమలుకు తెస్తున్నదన్నారు. అంతకుముందు అసెంబ్లీలో ఈ బిల్లుప్రతులను అందరు ఎమ్మెల్యేలకు పంపిణీచేసారు. ముందు ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలన్న విపక్ష సభ్యుల డిమాండ్‌ను కూడా మూజువాణి ఓటుతో తిరస్కరించారు. ఆ తర్వాత ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఎలాంటి ముందస్తు చెల్లింపు లేకుండా రాజస్థాన్‌లోని ప్రతి పౌరుడు అత్యవసర చికిత్స పొందే వతీలుంటుంది. దేశంలో రాజస్థాన్ ఈ బిల్లుతో ఆరోగ్యసేవల్లో మోడల్‌స్టేట్‌గా నిలిచిన మొట్టమొదటిరాష్ట్రంగా నిలిచిందని మంత్రి వివరించారు. ప్రతి పౌరునికి ఒపిడి, ఐపిడి సేవలు, కన్సల్టేషన్, పరీక్షలు, అత్యవసర రవాణా సదుపాయాలు, ఇతర సేవలు అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ వైద్యసంస్థల్లో నిరంతరం వైద్య సేవలు అన్నిస్థాయిల్లోను ఉచితంగానేఅ ందుబాటులో ఉంటుంది. రోడ్డుప్రమాదబాధితులు నిర్దేశిత నిబంధనలు అనుసరించి ఉచిత రవాణా, చికిత్స, బీమాలకు అర్హులవుతారు. అత్యసవరసేవల్లో పాముకాటు, జంతువుల దాడి వంటి వాటినికూడా చేర్చారు. అలాగే రోగులకు పరీక్షల రికార్డులు, చికిత్సరికార్డులు సమగ్ర వివరాలతో ఉన్న బిల్లులను కూడా ఎప్పటికప్పుడు అందచేయాల్సి ఉంటుందని మంత్రి వివరించారు.


రాజస్థాన్ ఆరోగ్యమంత్రి పర్సాదిలాల్ మీనా


## హత్య కేసులో చిలుక సాక్ష్యం.. దోషులకు జీవిత ఖైదు విధించిన కోర్టు



**లక్నో, మార్చి 25:** 2014లో జరిగిన ఒక హత్య కేసులో చిలుక చెప్పిన సాక్ష్యం కేసులో కీలకంగా మారింది. చిలుక హత్య కేసు నిందితులను పోలీసులకు పట్టించడంతో, పోలీసులు మర్డర్ కేసును ఛేదించారు. చిలుక చేసిన పని, ఇచ్చిన ఎవిడెన్స్ వల్ల ఏకంగా దోషులకు శిక్ష కూడా పడింది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఈ మర్డర్ కేసు వివరాల్లోకి వెళితే ప్రముఖ ఆగ్ర వార్తాపత్రిక ఎడిటర్‌గా పనిచేసే విజయ్ శర్మ యొక్క భార్య నీలం శర్మ ఫిబ్రవరి 20, 2014వ సంవత్సరంలో హత్య గావించబడ్డారు. ఆ తర్వాత ఆమె ఇంట్లో చోరీ జరిగింది. దుండగులు ఇంట్లోని నగదు, నగలను ఎత్తుకెళ్లారు. అయితే సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులకు నిందితులు ఎవరు అన్న దానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు దొరకలేదు. తన భార్యను ఎవరు హతమార్చారు? అన్నది విజయ్ శర్మకు కూడా మిస్టరీగానే మారింది. ఇక ఇదే సమయంలో నీలం శర్మ మృతి తర్వాత చిలుక తినడం మానేసి భయపడుతూ గడిపింది. అది గమనించిన విజయ్ శర్మ చిలుక హత్యకు ప్రత్యక్ష సాక్షి అయి ఉంటుందని అనుమానించి చిలుక వద్ద ఒక్కొక్కరి పేరును చెబుతూ దాని రియాక్షన్‌ను గమనించాడు. అశుతోష్ గోస్వామి పేరు చెప్పగానే చిలుక వణికిపోతూ "అశు ఆయా థా" అంటూ అరవడం మొదలు పెట్టింది. ఇంట్లో పెంచుకుంటున్న పెంపుడు చిలుక నీలం శర్మ మేనల్లుడు పేరు చెప్పడంతో విజయ్ శర్మ తన భార్య మేనల్లుడిని ఒకసారి విచారించాలని పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు అశుతోష్ గోస్వామిని ఈ కేసులో విచారిస్తే అసలు విషయం బయటపడింది. దీంతో మేనల్లుడు అశుతోష్ గోస్వామిని విచారించిన పోలీసులు అశుతోష్ గోస్వామి అతని స్నేహితుడు రోనీ మాస్సే సహాయంతో నీలం శర్మను హత్య చేసినట్లుగా ఒప్పుకున్నాడు. నగదు,నగలు దోపిడీ చేయడం కోసమే ఇంట్లో నీలం శర్మ మాత్రమే ఉన్న సమయంలో వచ్చి, పెంపుడు కుక్కను నీలం శర్మను హతమార్చి దోపిడీకి పాల్పడినట్లుగా అశుతోష్ ఒప్పుకున్నాడు. పెంపుడు కుక్కను తొమ్మిది సార్లు, నీలం శర్మ 14 సార్లు కత్తితో పొడిచి, దోపిడీ చేసినట్లుగా అశుతోష్ ఒప్పుకోవడంతో, చిలుక చెప్పిన సాక్ష్యం నిజమైంది. ఈ ఘటన జరిగిన ఆరు నెలల తర్వాత చిలుక చనిపోయింది. ఆ తర్వాత కరోనా మహమ్మారి సమయంలో 2020లో విజయ్ శర్మ మరణించారు. అయినప్పటికీ విజయ్ శర్మ కుటుంబసభ్యులు ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడాలని పోరాటం చేశారు. దీంతో తొమ్మిదేళ్ల తర్వాత కోర్టు దోషులకు జీవిత ఖైదు విధించడంతో పాటు 72వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. అయితే చిలుక సాక్ష్యం విషయంలో చట్టంలో నిబంధన లేని కారణంగా సాక్ష్యంగా సమర్పించబడలేదు. కానీ కేసు అంతా చిలుక ఆధారంగానే సాగం కీలక పరిణామం.

## చెన్నైలో 9 కోట్ల విలువైన భారీ డ్రగ్స్ సీజ్: ఇద్దరు అరెస్ట్

**చెన్నై, మార్చి 25:** భారతదేశంలో డ్రగ్స్ దందా చాప కింద నీరులా పారుతోంది. దేశంలోని ప్రధాన నగరాలలో డ్రగ్స్ దందా యధేచ్ఛగా కొనసాగుతోంది. ఇటీవల ముంబైలో వరుసగా భారీగా డ్రగ్స్‌ను సీజ్ చేసిన ఘటనలు మరచిపోక ముందే, తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. చెన్నైలోని రెడ్ హిల్స్ ప్రాంతంలో భారీగా డ్రగ్స్ దొరికాయి. సుమారు 9 కోట్ల రూపాయల విలువ చేసే పది కేజీల మెథాంఫెటమైన్‌ను చెన్నై నగర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రెడ్‌హిల్స్ సమీపంలోని పడియానల్లూర్‌కు చెందిన 35 సంవత్సరాల రాజ్ కుమార్, 42 సంవత్సరాలు చంద్రశేఖర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఇక ఈ భారీ డ్రగ్స్ స్వాధీనంపై చెన్నై నార్త్ అదనపు పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు మాట్లాడుతూ, సుమారు 317 గ్రాముల మెథాంఫెటమైన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, దీనికి సంబంధించి పక్కా సమాచారంతో ఇద్దరిని అరెస్టు చేసామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇదే ఇటీవల కాలంలో అతిపెద్ద డ్రగ్స్ సీజ్ అని ఆయన తెలిపారు. డ్రగ్ పెడలర్లు పార్టీకు వెళ్లే వారికి, కళాశాలలు విద్యార్థులకు వీటిని విక్రయిస్తూ, వారిని డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యవహారంలో వ్యాపారుల ఆర్థిక లావాదేవీల పైన కూడా విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. ఇక ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న పోలీసులు భారత్, మయన్మార్ సరిహద్దులో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు పట్టణమైనే మోరే నుంచి అర్జున్ అనే వ్యక్తి దీనిని అక్రమంగా రవాణా చేసినట్లు వెల్లడించారు. ఈ సరుకు ఎక్కడి నుంచి వచ్చింది అన్న దానిపైన విచారణ కొనసాగుతుందని, ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారందరినీ త్వరలోనే పట్టుకుంటామని చెన్నై నార్త్ అదనపు పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు వెల్లడించారు. డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడివ చేస్తూనే, మరోవైపు కళాశాలలో, పాఠశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు తెలిపారు.



## ప్రపంచదేశాలను కలవరపెడుతున్న ఎక్స్‌బిబి వేరియంట్లు

### 68.32కోట్లకు పెరిగిన వైరస్ కేసులు 68.26 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, మార్చి 25:** ప్రపంచదేశాల్లోఎక్స్‌బిబి 1.16 వేరియంట్ కలవరం పుట్టిస్తోంది. చిన్నచిన్నదేశాలయితే ఈ కొత్తవేరియంట్లకు బెంబేలెత్తిపోతున్నాయి. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా తోడవుతుండటంతో ఆరోగ్యరంగంలో ప్రపంచ దేశాలు కేటాయింపులు సైతం పెంచుకుంటున్నాయి. వ్యాక్సిన్ కొనుగోళ్లను ముమ్మరంచేస్తున్నాయి. రికవరీలు మూడింట రెండొంతులకుపైగా నమోదవుతున్నా కొత్తకేసులతోనే చిక్కు సమస్యలని ఆదేశ ప్రతినిదులు పేర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 68.32కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.26 లక్షలమంది చనిపోయారు. మరో 40,111 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.76 కోట్లమందిక కరోనా సోకి వారిలో 20.28 లక్షలమందిచనిపోయారు. మరో 6454 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.32 కోట్లకుపైగా నమోదు కాగా మరో 23.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.55 కోట్లకుపైగా బాదితులుంటే వారిలో 16.20 లక్షలమంది చనిపోయారు. మరో 7314మంది బాధితులపరిస్థితి విషమంగా ఉంది. రిక వరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.83 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లమందికి వైరస్‌సోకి 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,561 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో ఇప్పటివరకూ 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,171 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 7.34 కోట్లకపైగా నమోదుకాగా మరో 5,24,898 మందిపరిస్థితి ఇప్పటికీ విష మంగానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వాఇలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,69,464 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసా గుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,570 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,044 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఆదేశాలు నివేదికలు పంపించాయి.



## నన్ను అరెస్ట్ చేస్తే అమెరికాలో పెను విధ్వంసమే: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ప్రెసిడెంట్ పదవికి పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రచారం మొదలుపెట్టారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ రిపబ్లికన్ల మద్దతు కూడగట్టేందుకు పావులు కదుపుతున్నారు. అయితే ట్రంప్‌ను పోలీసులు అరెస్టు చేస్తారంటూ అమెరికాలో ప్రచారం జరుగు తోంది. తనను అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్వయంగా ట్రంప్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఒకవేళ అదే జరిగితే ఆందోళనలు చేయాలంటూ మద్దతుదారులకు పిలుపునిచ్చారు. గతంలో ట్రంప్ ఓ మహిళతో సంబంధం పెట్టుకున్నారని, ఆ విషయం బయటపెట్టకుండా ఆమెకు డబ్బులు ముట్టజెప్పాలని అమెరికా అధికారులు చెబుతున్నారు. పోర్న్ స్టార్ స్టోమీ డేనియల్స్‌తో ట్రంప్ ఈ వ్యవహారం నడిపారని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. అరెస్టు వ్యవహారంపై మన్ హట్టన్ డిస్ట్రిక్ అటార్నీ అల్విన్ బ్రాగ్ స్పందించారు. ట్రంప్‌ను అరెస్టు చేసేందుకు తాము ఎలాంటి ప్రయత్నం చేయలేదని, ఆయనే తప్పుగా ఊహించుకుంటున్నారని చెప్పారు. ఈ మేరకు రిపబ్లికన్ పార్టీ కమిటీ ఛైర్మన్‌కు మన్ హట్టన్ డిస్ట్రిక్ అటార్నీ కార్యాలయం నుంచి ఓ లేఖ కూడా రాసింది. అరెస్టుకు సంబంధించిన ప్రచార మంతా ట్రంప్ ఊహేనని స్పష్టం చేశారు. బ్రాగ్ ఆఫీస్ వివరణపై శనివారం ట్రంప్ స్పందించారు. తనను అరెస్టు చేస్తే అమెరికాలో పెను విధ్వంసం జరిగి ఉండేదని హెచ్చరించారు. ఓ మాజీ అధ్యక్షుడిని, అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే అత్యధిక ఓట్లు సాధించిన నేతను, ఎలాంటి తప్పుచేయని వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారని ట్రంప్ ప్రశ్నించారు. తప్పుడు ఆరోపణలతో అదుపులోకి తీసుకుంటే దేశంలో కనీవినీ ఎరుగని విధ్వంసం జరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు.

## ఆర్థికపరిపుష్టికి బ్యాంకులే బాటలు వేసుకోవాలి

### ప్రభుత్వ బ్యాంకులపై ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమీక్ష



**న్యూఢిల్లీ, మార్చి 25:** ప్రభుత్వరంగ బ్యాంకులు ఆర్థికపరిపుష్టిని పెంచుకోవాలని, అంతర్జాతీయంగా వెలుగులోకి వస్తున్న బ్యాంకింగ్ సంక్షోభాన్ని పరిగణనలోనికి తీసుకుని బ్యాంకులు ఆర్థిక సమతుల్యత పాటించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శనివారం మంత్రి ప్రభుత్వరంగ బ్యాంకుల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ముందు రిస్క్‌లపై ఫోకస్ పెట్టాలని, ప్రతికూలతలను పరిగణనలోనికి తీసుకుని అధిక కేటాయింపులపై దృష్టిసారించాలని కోరారు. అలాగే ఈ బ్యాంకుల బాండ్ల పోర్టుఫోలియోలు కూడా నివేదిక ఇవ్వాలని ఆమె కోరారు. బ్యాంకులు తమంత తామే ఆర్థికపరిపుష్టిని పెంచు కోవాల్సి ఉంటుందని, ఆర్థికరంగంలో ఎదురయ్యే షాక్‌లను అధిగమించే ప్రణా ళికలు వేసుకోవాలని ఆర్థిక మంత్రిసూచించారు. ఇప్పటివరకూ భారత్‌లోని ప్రభుత్వరంగ బ్యాంకులకు వచ్చిననష్టం ఏమీలేదని ఆర్థికవనరులతోనే ఉన్నట్లు ఆమె కితాబునిచ్చారు. అమెరికా బ్యాంకింగ్ సంక్షోభం కారణంగా భారత బ్యాంకింగ్‌రంగానికి వచ్చిన నష్టం ఏమీలేదని ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ సంస్థ ప్రకటించింది. పటిష్టమైన నిధుల వనరులు, అత్యధిక పొదుపురేటింగ్ ఉందని, దీనికితోడు ప్రభుత్వ మద్దతు కూడా ఉండటంతో భారత్ బ్యాంకింగ్ రంగంపై అమెరికా సంక్షోభం ఎంతమాత్రం ఉండదని రేటింగ్ ఏజెన్సీ స్పష్టంచేసిన అంశాన్ని బ్యాంకర్లు సమావేశంలో మంత్రికి వివరించారు.

## సిబిఐ విచారణకు తేజస్వి యాదవ్



**న్యూఢిల్లీ, మార్చి 25:** బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ జాబ్ ఫర్ ల్యాండ్ స్కాం కేసులో శనివారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ముందు హాజరయ్యారు. ఢిల్లీ హైకోర్టులో తేజస్వీ యాదవ్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, ఆయనను ఈ నెలలో అరెస్టు చేయబోమని సిబిఐ తెలిపింది. ఆ తర్వాత తేజస్వి సిబిఐ ఎదురు హాజరయ్యేందుకు అంగీకరించారు. ఢిల్లీలోని తన ఇంటి నుంచి బయలుదేరి సిబిఐ కార్యాలయానికి చేరుకున్నారు తేజస్వి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోని ప్రస్తుత పరిస్థి తులు తనని పోరాటం వైపు నడిపిస్తున్నాయని, ఆ సవాలును స్వీకరించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పోరాటంలో విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. దర్యాప్తు సంస్థలకు తాను ఎప్పుడూ సహకరిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) ఎంపీ, తేజస్వి సోదరి మిసా భారతి కూడా ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు.



# తొలి టి20లోనే పాక్‌కు అఫ్ఘాన్ షాక్

## పాక్ జట్టుపై అవలీలగా గెలిచిన పసికూన

**షార్జా:** పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ జట్లమధ్య జరిగిన తొలి టి20 మ్యాచ్‌లోనే పసికూన ఆఫ్ఘన్ పాకిస్తాన్‌కు మక్కులుమాయం చింది. షార్జా వేదికగాజరిగిన ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్తాన్‌టీమ్ ఆఫ్ఘనిస్తాన్ బౌలర్ల దెబ్బకు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 92 పరుగులే చేసింది. లక్ష్యఛేదనలో ఆఫ్ఘాన్ టీమ్ 17.5 ఓవర్లలోనే నాలుగు వికెట్లనష్టంతో 98 పరుగులుచేసి పాక్‌కు మక్కులు చూపించింది. టి20 క్రికెట్‌చరిత్రలో పాకిస్తాన్‌పై ఆఫ్ఘన్‌జట్టు గెలవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన పాక్ కెప్టెన్ షదాబ్‌ఖాన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కొన్నేళ్లుగా ఫార్మ్‌లో పాక్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఆఫ్ఘన్ బౌలర్లధాటికి టీమ్ బ్యాటర్లు చేతులెత్తేశారు. ఓపెనర్ మహ్మద్ హారిస్ ఆరుపరుగులతో తొలివికెట్‌గా క్రీజువీడాడు. తర్వాత తాహిర్ 16 పరుగులు,ఇమాద్ వసీమ్ 18, షదాబ్‌ఖాన్ 12, ఆశ్రఫ్ రెండు,నసీమ్‌షా రెండు పరుగులతోపాటు సాఫిక్, ఆజామ్‌ఖాన్‌లు పరుగులులేకుండానే పెవిలియన్‌కు చేరారు. టీమ్‌లో ఇమామ్ వసీమ్‌చేసిన 18 పరుగులే టాప్‌స్కోరుగా నిలిచింది. ఆఫ్ఘన్ బౌలర్లలో ఫరూఖీ, ముజీబ్, నబీ తలోరెండు ఆజ్మతుల్లా నవీన్ ఉల్‌హాఖ్, రషీద్‌ఖాన్ ఒక్కో వికెటతీసారు. లక్ష్యఛేదనలో ఆఫ్ఘన్‌టీమ్ కూడా మొదట తడబడింది.ఓపెనర్లు రహ్మతుల్లా216, ఇబ్రహీం తొమ్మిదితోపాటు గుల్బుద్దీన్‌నబీ పరుగులు లేకుండా తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. మహ్మద్‌నబీ మాత్రం 38 బంతుల్లో మూడు ఫోర్లు ఒక సిక్స్‌తో 38 పరుగులు సాధించాడు. చివరివరకూ క్రీజులో నిలిచాడు. ఆతడికి కరీమ్ (7), నజీబుల్లా జర్డాన్(17) అండగా నిలిచాడు. దాంతో 17.5 ఓవర్లలో ఆఫ్ఘనిస్తాన్ నాలుగు వికెట్లనష్టానికి 98 పరుగులతో విజయం సాధించింది. పాక్ బౌలర్లలో ఇస్రానుల్లా రెండు, నసీమ్‌షా, ఇమాద్‌వసీమ్ చెరో వికెట్ తీసారు.

## శ్రీలంకపై తొలి వన్డేలో

# కివీస్ సూపర్ విక్టరీ

## 198 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి



**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌గడ్డపై శ్రీలంకతో జరుగుతున్న వన్డేసిరీస్‌లో కివీస్‌జట్టు తొలి వన్డేలో విజయం సాధించింది. ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో కివీస్ బౌలర్ల దెబ్బకు శ్రీలంక టీమ్ 198 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. మూడు వన్డేల సిరీస్‌లో 1:0తో కివీస్ ప్రస్తుతం ఆధిక్యంలో ఉంది. రెండో వన్డే మంగళవారం జరుగుతుంది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన కివీస్‌జట్టు 49.3 ఓవర్లలో 274 పరుగులుచేసింది. జట్టులో ఓపెనర్ ఫిన్ అలెన్ 51పరుగులు చేసాడు. దారలనతమిచెల్ 47, గ్లెన్ ఫిలిప్స్39, రచిన్‌రవీంద్ర 49 పరుగులతోప్పెస్కోరుచేసారు. మరో మూడు బంతులు మిగిలి ఉండగానే కివీస్ ఆలౌట్ అయింది. శ్రీలంక బౌలర్లలో కరుణరత్నే నాలుగు, రజిత లాహిరుకుమార రెండేసి వికెట్లు, మధుశంక, శనక చెరోవికెట్‌తీసారు. 275 పరుగుల లక్ష్యఛేదనలో శ్రీలంక టీమ్ మొదటినుంచి వికెట్లు నష్టపోయింది. ఓపెనర్లు నిశాంక తొమ్మిది, ఫెర్నాండో నాలుగు పరుగులుచేసి సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. తర్వాత వచ్చిన కుశాల్‌మెండిస్ 16 బంతులు ఆడినా పరుగులు రాలేదు. అసలంక తొమ్మిది, కెప్టెన్ శనక వంటివారు సైతం క్రీజును వీడారు. పదినిదు హసరంగ రెండు, రజిత ఐదు, తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. ఏంజెలో మాథ్యూస్ 18 పరుగులుచేసేప్పే చమిక కరుణరత్నే 11, లాహిరుకుమార పదిపరుగులు మాత్రమే డబుల్ డిజిట్‌స్కోరును చేసారు. కివీస్ బౌలర్లలో హెన్రీ షిప్లీ ఐదు వికెట్లు తీస్తే డార్లీ మిచెల్,టిక్నర్ చెరో రెండు వికెట్లుతీసారు. ఓవరాల్‌గా 19.5 ఓవర్లలోనే శ్రీలంక 76 పరుగులకే ఆలౌట్ అయింది.



# బాక్సింగ్‌లో తొలిస్వర్ణం

## 48 కిలోల విభాగంలో నీతూఘంగాన్ విజయం

**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలోజరుగుతున్న మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొలి స్వర్ణం సాధించింది. 48 కిలోల విభాగం ఫైనల్ బౌట్‌లో నీతూ ఘంగాస్ మంగోలియాకు చెందిన లుట్సాయ్‌ఖాన్ అల్టాంట్ సెట్సెగ్‌పై 5:0 తేడాతో విజయంసాధించి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తొలి స్వర్ణం కైవసంచేసుకుంది. హర్యానాకు చెందిన 22 ఏళ్ల నీతూ 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ క్రీడల్లోనూ స్వర్ణం గెలిచి వెలుగులోకి వచ్చింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో తొలి బౌట్‌నుంచి ఆధిపత్యంతో ఉన్న నీతూ తొలిమూడు బౌట్లను రిఫరీస్టాప్‌ కాంటెస్ట్ నిలిపివేయడంతో (ఆర్‌ఎస్‌సి) విజయం సాధించింది. సెమీస్‌లో కజకిస్తాన్‌కు చెందిన అలువా బాల్కిబెకోవాపై 5:2 తేడాతో విజయం సాధించిన ఘంగాస్‌ఫైనల్‌లో మంగోలియా బాక్సర్‌ను మట్టికరిపించి పసిడిపతకం పట్టింది. ఈరోజే జరిగిన మరో పసిడిపోరులో సావిటీ బూరా 81 కిలోల విభాగంలో తన అదృష్టం పరీక్షించుకోనుంది. ఆదివారం జరిగే మరో రెండు పసిడిపోరాటాల్లో లవ్లీనా బోర్గోహైన్ 75 కిలోలు, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో వేరువేరు ప్రత్యర్థులతో తలపడనున్నారు.

# ఉప్పల్ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ ప్రాక్టీస్ షురూ



**హైదరాబాద్:** క్రికెట్ అభిమానులను ఎంతో అలరించే క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 మరికొన్నిరోజుల్లోప్రారంభం అవుతుండగా జట్లు అన్నీ కూడా ప్రాక్టీస్‌సెషన్‌లో మునిగి తేలుతున్నాయి. ఆహ్మదాబాద్ వేదికగా తొలిమ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్, సీఎస్కే జట్లమధ్య జరుగుతుంది. ఇప్పటికే మెగా లీగ్‌కోసం జట్లు అన్నీ కూడా నెట్‌ప్రాక్టీస్‌చేస్తున్నాయి. అదేదారిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుసైతం ఉప్పల్ మైదానంలో నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్‌చేస్తోంది. జట్టు బ్యాటర్ హ్యారీబ్రూక్ నెట్‌ప్రాక్టీస్ విడియోను ఎస్సార్‌హెచ్ ట్వీట్‌చేసింది. నెట్స్‌లో ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్న బ్రూక్ భారీసిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఐపిఎల్ 2023 మినీ వేలంలో ఇంగ్లండ్ విధ్వంసకర ఆటగాడు హ్యారీబ్రూక్‌ను 13.25 కోట్లభారీ ధర వెచ్చించి ఎస్సార్‌హెచ్ కొనుగోలుచేసింది. బ్రూక్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. తన సూపర్‌ఫామ్‌ను ఐపిఎల్‌లో కూడా కొనసాగించాలని ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఎస్ఆర్‌హెచ్‌తన తొలిమ్యాచ్ ఏప్రిల్ రెండున ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది.

# మ్యాక్స్‌వెల్‌కు ఫిట్‌నెస్ సమస్య!

**బెంగళూరు:** పంజాబ్‌కింగ్స్ తరహాలోనే ఆర్జీబీ ఫ్రాంఛైజీకి షాక్ తగులుతోంది. ఆర్సీబీ పవర్‌హిట్టర్ గ్లెన్ మాక్స్‌వెల్ తాను పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తోలేనని స్వయంగాప్రకటించాడు. ఎడమకాలిగాయానికి గత ఏడాది సర్జరీచేయించుకున్న ఈ ఆసీస్‌క్రికెటర్ కొన్ని నెలలపాటు ఆటకి దూరంగా ఉన్నాడు. ఇటీవలే భారత్ ఆస్ట్రేలియా మధ్య ముగిసిన మూడు వన్డేల సిరీస్‌తో టీమ్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చినా ఒక్క మ్యాచ్‌లోమాత్రమే ఆడాడు. అదికూడా తొలి వన్డేలోకావడంతో మళ్లీ గాయపడినట్లు అనుమానాలు వచ్చాయి.

ఈనెల 31నుంచి ఐపిఎల్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో ఇప్పటికే బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ టీమ్‌ప్రాక్టీస్ ప్రారంభించింది. మాజీ కెప్టెన్ కోహ్లీతోపాటు సీనియర్లు శనివారమే బెంగళూరుకు చేరుకున్నారు.

ఆర్సీబీ టీమ్‌కి సుదీర్ఘకాలం ఆడిన ఎబి డివిలియర్స్, గ్రిస్‌గేల్‌లేని హాఫ్‌ఆఫ్‌ఫేమ్‌లో ఆజట్టు ఫ్రాంఛైజీ చేర్చబోతోంది. వారి జెర్సీనెంబర్లు 17, మరోటి 333కి కూడా రిటైర్మెంట్ ఇస్తోంది. ఈ ఇద్దరితోపాటు ఈరోజు విరాట్‌కోహ్లీకూడా బెంగళూరుకి చేరాడు.

ప్రాక్టీస్‌లో ఉన్న గ్లెన్ మాక్స్‌వెల్ తన ఫిట్‌నెస్‌పై స్పందించాడు. తన కాలు బాగుపడినా పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌కు మరికొన్ని నెలలు పడుతుందని, టోర్నీ మొత్తం ఆడాలనే ప్రయత్నిస్తున్నట్లు తెలిపాడు. ఫిట్‌నెస్‌లేకపోవడంతోనే అన్ని మ్యాచ్‌ల్లో ఆడలేకపోయాడు.



# క్రెడిట్ స్యూయిస్‌పై యుబిఎస్ విలీనం ఎఫెక్ట్

**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికా బ్యాంకింగ్ రంగంలోకి వచ్చిన సంక్షోభం సెగలు అటుతిరిగి ఇటు తిరిగి ఇప్పుడు భారతదేశాన్ని కూడా తాకుతున్నాయి. అయితే ఈ క్రమంలో నష్ట పోతున్నది మాత్రం వేల సంఖ్యలో ఉద్యోగులే. మరోపక్క ఈ గందరగోళం ఇన్వెస్టర్లకు భారీగా ఆర్థిక నష్టాలను కలిగిస్తోంది. తాజాగా యూరప్‌లోని అతిపెద్ద బ్యాంకు క్రెడిట్ స్యూయిస్ కుప్పకూలడంతో దానిని కాపాడేందుకు రెగ్యులేటరీలు చర్యలు చేపట్టాయి. దీంతో క్రెడిట్ స్యూయిస్-యుబిఎస్ విలీనమై ఒకే సంస్థగా మారిపోనున్నాయి. వివరాల ప్రకారం ఈ మెర్జర్ డీల్ 3.25 బిలియన్ డాలర్లకు జరిగిందని తెలుస్తోంది. స్విస్ అధికారులు దీనిని దగ్గరుండి పూర్తి చేసినట్లు సమాచారం. అయితే రెండు బ్యాంకులను విలీనం చేయాలనే నిర్ణయం భారతదేశంలోని ఉద్యోగాలపై పెద్ద ప్రభావాన్ని చూపుతోంది. దేశంలోని మూడు నగరాల్లో ఈ కంపెనీలకు చెందిన దాదాపు 14వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశంలో యుఎస్‌బి, క్రెడిట్ స్యూయిస్ రెండింటి సాంకేతిక కేంద్రాలు స్విస్ ప్రభుత్వ మద్దతుతో స్వాధీనం చేసుకున్న తర్వాత భారీ దెబ్బకు గురవుతాయి. ఈ టెక్నాలజీ సెంటర్లలో దాదాపు 7వేల మంది భారతీయులు పనిచేస్తున్నారు. తాజా విలీనం తర్వాత ఖర్చులను తగ్గించేందుకు యుబిఎస్ దృష్టిసారించవచ్చని తెలుస్తోంది. ఉద్యోగుల కోతల గురించి కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయనప్పటికీ, 2027నాటికి కంబైన్డ్ కంపెనీ వార్షిక వ్యయాన్ని 8 బిలియన్ డాలర్లకుపైగా తగ్గించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మొత్తం గత సంవత్సరం క్రెడిట్ స్యూయిస్ చేసిన ఖర్చుల్లో సగం. చర్చలు ముగిసి డీల్ పూర్తియ్యేంత వరకు క్రెడిట్ స్యూయిస్ ఉద్యోగులను ప్రత్యర్థులుగానే చూడాలని, వారిని వ్యాపారానికి సంబంధించిన ఎలాంటి రహస్యాలను వెల్లడించొద్దని యుబిఎస్ సిఇఒ రాల్ఫ్ హామర్స్ ఉద్యోగులకు మెమో ద్వారా వెల్లడించారు. ఇదే సమయంలో బ్యాంకుపై ఎలాంటి ఆందోళనలు వద్దని క్రెడిట్ స్యూయిస్ చైర్మన్ ఆక్సెల్ లెమాన్, సిఇఒ ఉల్రిచ్ కోర్నర్ ఉద్యోగులను కోరారు. అయితే ఎలాంటి ఉద్యోగాలను తొలగించడానికి అవకాశం ఉందో గుర్తించే పనిలో కంపెనీ ఉన్నట్లు తెలుస్తోంది.





# వాణిజ్యం

**న్యూఢిల్లీ, మార్చి 25:** అదానీ గ్రూప్ వ్యవహారంలో ఎల్ఐసిపై విమర్శలు వచ్చిన వేళ ఆ సంస్థ అప్రమత్తమైంది. రుణ, ఈక్విటీ పెట్టుబడులపై పరిమితి విధించాలని యోచిస్తోంది. దీనిపై తర్వాత బోర్డులో నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఎల్ఐసి పెట్టుబడులపై పరిమితి!

అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ వెలువరించిన నివేదికతో అదానీ షేర్లు భారీగా పతనం అయిన సంగతి విదితమే. దీంతో ఈ గ్రూప్ స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసి కూడా భారీగా తన పెట్టుబడుల విలువ కోల్పోయింది. దీంతో ఎల్ఐసిపై విపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సంస్థలు, గ్రూప్ కంపెనీలు, ఒకే ప్రమోటర్ కలిగిన కంపెనీలకు ఇచ్చే రుణ, ఈక్విటీ పెట్టుబడులపై పరిమితి విధించాలని ఎల్ఐసి యోచిస్తోందని తెలిసింది. ఆ కంపెనీ మొత్తం ఈక్విటీల్లో 10 శాతం, రుణాలో 10 శాతం వరకు మాత్రమే పెట్టుబడి పెట్టేందుకు ప్రస్తుతం వీలుంది. అయితే ఈ పెట్టుబడులపైనా ఓ పరిమితి విధించుకోవాలని ఎల్ఐసి భావిస్తోంది. ఎంత శామనేది బోర్డులో నిర్ణయించే అవకాశం ఉంది. అదానీ గ్రూప్ కంపెనీలో ఎల్ఐసి 30వేల కోట్లు పెట్టుబడి పెట్టింది. దాదాపు రూ.6వేల కోట్లు మేర రుణాలు ఇచ్చింది. పరిమితి విధించే అంశంపై అటు ఎల్ఐసి గానీ, ఆర్థిక శాఖ గానీ స్పందించలేదు.

# ఇంటెల్ సహా వ్యవస్థాపకుడు మృతి



**శాన్‌ఫ్రాన్సిస్కో, మార్చి 25:** ఇంటెల్ కార్పొరేషన్ సహ-వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ అయిన గోర్డాన్ మూర్ 94 సంవత్సరాల వయస్సులో మరణించినట్లు కంపెనీ ప్రకటించింది. శుక్రవారం హవాయిలోని తన ఇంట్లో కుటుంబసభ్యుల సమక్షంలో తుదిశ్వాస విడిచినట్లు గోర్డాన్, బెట్టీ మూర్ ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్ చిప్‌ల రూపకల్పన, తయారీలో ముఖ్యమైన పాత్ర పోషించిన మూర్, సిలికాన్ వ్యాలీ మార్గదర్శకుడిగా, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులలో కొత్త ఆవిష్కరణలకు నాంది పలికారు. మూర్, అతని సహచరుల రాబర్ట్ నోయిస్, ఆండ్రూ గ్రోవ్‌తో కలిసి జులై 1968లో ఇంటెల్‌ను స్థాపించారు. తర్వాత కాలంలో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సెమీకండక్టర్ల తయారీ సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం ప్రపంచంలోనే 80శాతం కంప్యూటర్లకు ఈ సంస్థే మైక్రోప్రాసెసర్‌లను సరఫరా చేస్తుంది. మూర్ 1975 వరకు ఇంటెల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా, 1979లో బోర్డ్ చైర్మన్‌గా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, 1997 వరకు చైర్మన్‌గా ఉన్నాడు. 2023లో ఫోర్బ్స్ మ్యాగజైన్ మూర్ నికర సంపదను 7.2బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. 2000 సంవత్సరంలో తన భార్యతో కలిసి, గోర్డాన్, బెట్టీ మూర్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. మూర్ 2002లో అప్పటి అమెరికా ప్రెసిడెంట్ జార్జ్ డబ్ల్యూడాట్ బుష్ నుంచి ఆ దేశ అత్యున్నత పురస్కారం మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను అందుకున్నాడు. మూర్ 1965లో రాసిన ఒక వ్యాసం ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందింది. ముఖ్యంగా రానున్న కాలంలో టెక్నాలజీ పెరుగుదలలో భాగంగా మైక్రోచిప్‌లపై ట్రాన్సిస్టర్ల సంఖ్య ప్రతియేడాది పెరుగుతుందని, కంప్యూటర్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రెట్టింపవుతుందంటూ ఆయన చెప్పిన సిద్ధాంతం 'మూర్స్ లా' గా పేరుగాంచింది. అలాగే చిప్‌ల కారణంగా ఆటోమొబైల్, కంప్యూటర్లు, కమ్యూనికేషన్‌తో సహా వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని అప్పుడే మూర్ తన వ్యాసంలో పేర్కొన్నాడు.

# బ్యాంకులకు 15 రోజులు సెలవులు





**ముంబై, మార్చి 25:** వచ్చే నెలలో ఏకంగా 15 రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. సెలవులు, పండుగలు కలిసి ఏప్రిల్‌లో మొత్తం 15 రోజుల పాటుబ్యాంకులు తెరుచుకోవు. ఏయే రోజుల్లో సెలవు ఉందో తెలిస్తే, మనం బ్యాంకు పనులకు ఎటువంటి ఆటంకాలూ లేకుండా జరుపుకోవచ్చు. ఏప్రిల్ 1 కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజు బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 2, 9, 16, 23, 30 ఆదివారం కాబట్టి దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. మహావీర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 4నవివిధ నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఏప్రిల్ 5 బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 7న గుడ్‌ఫ్రైడే కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 8 రెండో శనివారం, 22 నాలుగో శనివారం కావడంతో ఆ రోజుల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 15న వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పండుగలు జరుపుకుంటారు. కాబట్టి ఆయా ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవులు ప్రకటించారు. షాబ్ ఇ బకర్ కారణంగా ఏప్రిల్ 18న జమ్మూ అండ్ శ్రీనగర్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఈద్ ఉల్ ఫీతర్‌తో ఏప్రిల్ 21న అగర్తల, జమ్ము, కొచ్చి, శ్రీనగర్, తిరువనంతపురం ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవు.

# నామినేషన్ లేకుంటే డీమ్యాట్ ఖాతా క్లోజ్

**ముంబై, మార్చి 25:** డీమ్యాట్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఈ విషయంపై దృష్టిపెట్టాల్సిందే. మార్చి 31 నాటికి ప్రతి ఒక్కరూ తమ ఖాతాకు సంబంధించిన నామినేషన్ ఇవ్వాలి. లేదంటే నామినేషన్ ఆప్ట్ అవుట్ ఆప్షన్ను అయినా ఎంపిక చేసుకోవాలి. లేదంటే అటువంటి డీమ్యాట్ ఖాతాలను ఫ్రీజ్ చేస్తారు. దాంతో డీమ్యాట్ ఖాతలోఉన్న షేర్లను విక్రయించడానికి వీలుండదు. నామినేషన్ సమర్పించిన తర్వాతే ఫ్రీజ్ చేసిన ఖాతాలను తిరిగి యాక్టివేట్ చేస్తారు. మార్చి 31 నాటికి మీ డీమ్యాట్ ఖాతాకు సంబంధించి నామినేషన్ ఆప్ట్ ఇన్ లేదా ఆప్ట్ అవుట్ ఎంపిక చేసుకోవాలని ఎన్ఎస్ డీఎల్ తన కస్టమర్లకు సూచించింది. నిజానికి 2022 మార్చితో తొలి గడువు ముగిసింది. సెబి మరో యేడాది దీనికి గడువు ఇచ్చింది. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సింది ఏమిటంటే, ఇప్పటికే తమ డీమ్యాట్ ఖాతాకు సంబంధించి నామినేషన్‌ను రిజిస్టర్ చేసిన వారు, తాజాగా ఏమీ చేయనక్కర్లేదు. మార్చి 31 తర్వాత కూడా వారి ఖాతాలు పనిచేస్తాయి. ఇప్పటి వరకు నామినేషన్ ఇవ్వని వారికే తాజా నిబంధనలు వర్తిసాయి. నామినేషన్‌కు ఉన్న ప్రాధాన్యం ఏ పాటిదో అందరికీ తెలిసే ఉంటుంది. ఖాతా తెరిచే సమయంలో దీని గురించి చాలా మంది పట్టించుకోరు. దీంతో ఖాతాదారు మరణించిన సందర్భాల్లో దాన్ని క్లెయిమ్ చేసుకోవడానికి కుటుంబసభ్యులు లేదా వారసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకునే సెబి ఈ నిబంధన తీసుకొచ్చింది. ప్రతి ఒక్కరూ తమ డీమ్యాట్ ఖాతాలో మై అకౌంట్ లేదా ప్రొఫైల్‌కు వెళితే నామినేషన్ ఆప్షన్ కనిపిస్తుంది. ఆన్‌లైన్‌లో అంతా డిజిటల్‌గానే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. గట్టిగా 5 నిమిషాలు పట్టదు.

# ఈవీలకు సబ్సిడీలు పొడిగింపునకు సిఫారసులు



**న్యూఢిల్లీ, మార్చి 25:** ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలను పెంచడానికి, ప్రజలకు వీటి పట్ల అవగాహన కల్పించడానికి ఫేమ్ ఇండియా పథకం కింద ప్రయోజనాలను మరో రెండేళ్లు పొడిగించాలని పార్లమెంటరీ కమిటీ ప్రభుత్వానికి సూచించింది. పార్లమెంటరీ ప్యానెల్ లోక్‌సభలో ఈవీల గురించి సమర్పించిన నివేదికలో ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. ఫేమ్ ఇండియా పథకం ద్వారా ఈవీలను ప్రోత్సహించడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని తొలగించడం వల్ల మార్కెట్లో ఈ రంగంలో భారీ మార్పులు వస్తాయి. ఈవీల ధరలు భారీగా పెరుగుతాయి. ఇప్పటికే పెద్ద సంఖ్యలో స్టార్టప్‌లు కూడా దీనిలో పాలుపంచుకున్నాయి. ఈ పథకాన్ని ఆపివేయడం వల్ల స్టార్టప్‌లు, వివిధ ఈవీ పరిశ్రమలు భారీ ఎత్తున నష్టపోతాయి. కాబట్టి ఫేమ్-2 పథకాన్ని మార్చి 31, 2024 తర్వాత అదనంగా రెండేళ్లపాటు పొడిగించాలని కమిటీ తన నివేదికలో తెలిపింది. కమిటీ నివేదిక ప్రకారం, ఫేమ్-3ని ప్రవేశపెట్టి బ్యాటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్, గ్రీన్ మొబిలిటీ లక్ష్యాలను ప్రజలకు చేరవేయాలని సూచించింది. తక్కువ వడ్డీ, తక్కువ జిఎస్‌టి వంటి ప్రోత్సాహకాల ద్వారా హైబ్రిడ్, హైడ్రోజన్ ఇంధన సెల్ వాహనాలు వంటి ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ప్రచారం చేయాలని తెలిపింది. సోలార్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు గురించి కూడా ప్రభుత్వం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని పేర్కొంది.

# మూడేళ్లలో ఇ-కామర్స్ మార్కెట్ విలువ రూ.15 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారతీయ ఇ-కామర్స్ మార్కెట్ విలువ రాబోయే మూడేళ్లలో సుమారు రూ.15.20 లక్షల కోట్లకు పెరుగుతుందని ఓ నివేదిక అంచనా వేసింది. గతేడాది నాటికి ఇది రూ.6.82 లక్షల కోట్లు ఉండగా, యుపిఐ లావాదేవీల ద్వారా ఈ వృద్ధి సాధ్యమవుతుందని గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ సొల్యూషన్స్ సంస్థ ఎఫ్ఐఎస్ తన నివేదికలో వెల్లడించింది. రియల్ టైమ్ పేమెంట్స్‌కు సంబంధించి మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయడం ద్వారా భారత్ యుపిఐచెల్లింపుల విభాగంలో గ్లోబల్‌లీడర్‌గా ఎదిగిందని ఎఫ్ఐఎస్ అభిప్రాయపడింది. దేశంలో నగదు వినియోగం క్రమంగా తగ్గుతోంది. 2019లో పాయింట్ ఆఫ్ సేల్ వాటా మొత్తంలావాదేవీల్లో 71శాతం ఉండగా, 2022నాటికి ఇది 27శాతానికిదిగివచ్చింది. 2023 జనవరిలో యుపిఐ లావాదేవీల సంఖ్య 74శాతం వృద్ధి చెందింది. దీనికి ఇ-కామర్స్ చెల్లింపుల్లో 53 శాతం పెరుగుదల ఎంతో దోహదపడిందని 2026 నాటికి 195 శాతం వృద్ధిని సాధించగలదని నివేదిక తెలిపింది. 2020 మార్చి నుంచి 2022 ఆగస్టు మధ్య యుపిఐ లావాదేవీల సంఖ్య 427శాతంతో భారీ వృద్ధిని సాధించింది. డిజిటల్ వ్యాలెట్ల లావాదేవీలు 2026 నాటికి విలువపరంగా 88శాతం పెరుగుతాయని అంచనా వేస్తున్నట్లు నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.